ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, జూన్ 18, 2013

పంతొమ్మిదవ సమావేశము, సంపుటము I, నెంబరు. 2

విజయనామ సం. జ్యేష్ట శు. 10

**TUESDAY, THE 18 TH JUNE, 2013**

**NINETEENTH SESSION, VOLUME I, NO.2**
**28TH JYESHTHA , 1935 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**ప్రధాన అధికారులు**

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి టి. సత్యవేదకుమారి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |

| | | |
|---|---|---|
| | | శ్రీమతి పి. శివదీక్ష |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | – – – |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**మంగళవారం, జూన్ 18, 2013**

**అధికార నివేదిక**

**విషయ సూచిక**


సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు.

3. ప్రత్యేక ప్రస్థావన.

4. అత్యంత ప్రజాప్రాముఖ్యం గల విషయాన్ని కాలింగ్ అటెన్షన్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చుట.

( టి.టి.డి. వారి వార్షిక నివేదికలను, లెక్కల ప్రతులను సభా సమక్షంలో పెట్టుట)

5. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు.

6 . ( 2013-14) శాఖా సంబంధిత స్థాయీ సంఘాల నివేదికలను సభా సమక్షంలో ఉంచుట.

1. మౌలిక సదుపాయాల అభివృద్ధి – I పై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.
2. పట్టణాభివృద్ధిపై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.
3. ఉపాధికల్పనపై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.

4. వ్యవసాయంపై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.

5. ఆరోగ్యంపై శాఖా సంబంధిత స్థాయీ సంఘం.

7. లఘు చర్చ.

ఎస్.సి.,ఎస్.టి. ఉపప్రణాళిక అమలు కోసం తీసుకున్న చర్యలు.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2013, జూన్ 18వ తేది, మంగళ వారం,**

**పంతొమ్మిదవ సమావేశపు రెండవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

**1. వాయిదా తీర్మానాల తిరస్కరణ**

MR. DEPUTY CHAIRMAN (Nalgonda Local Authorities) : Today, I have received four adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Vullolla Gangadhar Goud and others regarding the need to discuss about the establishment of Steel Plant at Bayyaram, Khammam District to protect rights of the tribals and also to provide employment to the unemployed youth, is disallowed.

The second adjournment motion notice given by Sri P.J. Chandra Shekara Rao Garu regarding the need to discuss about the diversion of funds of State Welfare Board and problems of building construction workers, is disallowed.

The third adjournment motion notice given by Sri K. Swamy Goud Garu regarding the need to adopt a resolution in the Legislative Council on separate Telangana State, is disallowed.

The fourth adjournment motion notice given by Sri Vitapu Balasubrahmanyam Garu and others regarding the need to discuss about the problems of physically handicapped in the State, is disallowed.

శ్రీ గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ల ( కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, బయ్యారం గనుల లీజుకు సంబంధించి అటు కేంద్రంలో గాని ఇటు రాష్ట్రంలో గాని గతంలో ఇచ్చినటువంటి జీ.ఓ.లు ఆందోళన కార్యక్రమాలు చేయడం వల్ల బయ్యారం గనుల లీజు రద్దు చేయించడం జరిగింది. కాని బయ్యారం గనుల యొక్క ముడి సరుకును విశాఖ ఉక్కు కర్మాగారానికి తరలించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఖమ్మం జిల్లాలోని మరియు వరంగల్ జిల్లాలోని గిరిజనుల యొక్క హక్కులను కాపాడాలి. బయ్యారంలో కర్మాగారం ఏర్పాటు చేస్తే తెలంగాణాలోని ఎన్నో నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు వస్తాయి. దీనిమీద చర్చ పెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ( అసెంబ్లీ) : అధ్యక్షా, ఈరోజు నిర్మాణ రంగానికి ప్రాతినిద్యం వహిస్తున్న సంఘాల ప్రతినిధులు, కార్మికులు వేలాది సంఖ్యలో ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. నిర్మాణ రంగ బోర్డు ఏదైతే పెట్టారో అది అప్రజాస్వామికంగా కార్మికుల భాగస్వామ్యం లేకుండా సెస్సు కలెక్ట్ చేసే దానిలో కాంట్రాక్టర్లతోటి, ప్రాజెక్టులతోటి ప్రభుత్వం కూడా దీనికి సెస్సు సరిగా కట్టకుండా జమ అయినటువంటి దాదాపు రూ.1100కోట్లలో రూ.500కోట్లు ప్రభుత్వం దారి మళ్లించి ఖర్చు పెడుతున్నటువంటి నేపథ్యంలో నిర్మాణ రంగంలో పని చేస్తున్న 20లక్షల మంది కార్మికులకి బోర్డు ద్వారా రావలసిన పింఛను గాని వారియొక్క సంక్షేమ చర్యలు గాని అందకుండా పోతున్నాయి. కార్మిక సంఘాల యొక్క ప్రతినిధుల భాగస్వామ్యం బోర్డులో లేకుండా చేసి, బోర్డుకు ఉన్నటువంటి లక్ష్యాలను అప్రజాస్వామికంగా పూర్తిగా నీరు గార్చేటువంటి పద్ధతిలో జరుగుతున్నటువంటి నేపథ్యంలో కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిపి బోర్డుని Reconstitute చేసి దానిలో ఉన్నటువంటి పింఛను మరియు తదితర సౌకర్యాలని 20లక్షల మందికి పైగా ఉన్నటువంటి నిర్మాణ రంగ కార్మికులకి ప్రయోజనం కలిగేటువంటి, లబ్ధి కలిగేటువంటి పద్ధతిలో రూపొందించాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ విషయాన్ని మీముందు ప్రస్తావిస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరూ ఇంధిరా పార్కు దగ్గర మూడు రోజుల నుండి దీక్ష చేస్తున్నారు. వికలాంగుల కొరకు ఇస్తున్నటువంటి పింఛన్లు గాని వారి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి సంబంధించి గాని ఎంత కాలమైన పరిష్కారం కాలేదనేది వారి డిమాండు. స్థానిక సంస్థల్లో మూడు శాతం రిజర్వేషన్ కావాలని వారు అడుగుతున్నారు. అలాగే వికలాంగుల కొరకు ప్రత్యేక కమీషన్ వేయాలనేది వారి కోరిక. అంతోదయ కార్డులు ఇవ్వాలనేది మరొక డిమాండ్. కనీసం మెట్రో, హైటెక్ బస్సుల్లో వికలాంగులకి పాసులు ఇవ్వాలని అడిగేదానికి కూడా ధర్నా వరకు రావలసిన పరిస్థితి ఉందా? దీనిని దృష్టిలో పెట్టుకొని వికలాంగుల కొరకు ఒక ప్రత్యేక ఉప ప్రణాళిక ఉంటే బాగుంటుందనేది మా అభిప్రాయం. ఈ డిమాండ్‌ని ఒక కమీషన్ వేయడం ద్వారా పరిష్కరించాలని ఈ సభ ద్వారా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ కె. స్వామిగౌడ్ (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ః ఛైర్మన్ గారికి అదే విధంగా అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మిత్రులందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం గత 60 సంవత్సరాలుగా పోరాటం జరుగుతోంది. 60 సంవత్సరాలుగా జరుగుతున్న ఈ పోరాటాన్ని గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గారు జీ.ఓ. నెం.36 విడుదల చేసి ఉద్యోగులకు భద్రత కల్పించే ప్రయత్నం చేశారు. కాని ఆ భద్రత లేకపోయింది. ఆ తరవాత శ్రీ నందమూరి తారక రామారావు గారు కూడా జీ.ఓ.నెం.610 తీసుకువచ్చి ఉద్యోగులకు భద్రత కల్పించడానికి కొంత ప్రయత్నం చేశారు. అది కూడా విఫలం అయింది. ఆ తరవాత 2001 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న రోజుల్లో 42 మంది ఎమ్మెల్యేలతో శ్రీమతి సోనియా గాంధీగారికి తెలంగాణా ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని మెమోరాండం సమర్పించినటువంటి విషయం మీకు తెలుసు. ఆ మెమోరాండం కాఫీలు కూడా మీకు అందజేస్తున్నాను. అదేవిధంగా 2001లో.....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ( అసెంబ్లీ) ః అధ్యక్షా, దయచేసి ఒక్క నిమిషం. ఈ హౌజ్‌లో ఒక ప్రోసీజర్ ఉంది. వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినారు. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిస్అలౌ చేసినారు. డిస్ఎలౌ చేసిన తరవాత వారు ఏద్దైనా ప్రత్యేక ప్రస్తావన గాని ఇంకేదైనా రూపంలో వచ్చినా ఫరవాలేదు. లేదంటే గౌరవ సభ్యులు ఏ రూపంలో వచ్చినా మీరు అలౌ చేసినా ఫరవాలేదు. డిస్అలౌ చేసినటువంటి అడ్జజర్న్‌మెంట్ మోషన్స్‌ని మళ్లీ మెన్షన్ చేయడానికి అవకాశం ఇస్తే, ప్రభుత్వం తరపున మళ్లీ జవాబు ఇచ్చే పరిస్థితి లేదు కదా! వన్ సైడెడ్‌గా రికార్డులోకి వెళ్లిపోతుంది. ప్రభుత్వం తరపున జవాబు చెప్పాలి. ఇంకా క్వశ్చన్ అవర్ ఉంది, బిజినెస్ ఉంది. మళ్లీ బిజినెస్ నడవాలి, క్వశ్చన్ అవర్ నడవాలి. ప్రభుత్వం తరపున ప్రతి దానికి జవాబు చెప్పుకుంటూ పోతే మళ్లీ దానిపైన చర్చ. హౌజ్‌కి ఒక ప్రోసీజర్ ఉంది. ప్రొసీజర్ ప్రకారం హౌజ్ నడిపించుకోవాలి. ఎజెండా ఇచ్చినారు. ఎజెండా ప్రకారం హౌజ్ నడుస్తుంది తప్పా, ఇప్పుడు వారు ఏది పడితే అది మెన్షన్ చేసేస్తే మాకు జవాబు చెప్పడం............

శ్రీ కె. స్వామిగౌడ్ ః అధ్యక్షా, తెలంగాణా అంశాన్ని మంత్రిగారు ఏది పడితే అది అంటే ఎలా సార్?

మిష్టర్ డిప్యూటీ ఛైర్మన్ ః ముందు క్వశ్చన్ అవర్ పూర్తి చేద్దాం పదండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఏది మెన్షన్ చేసినా ప్రాపర్ ఫామ్‌లో రమ్మనమనండి. ఖచ్చితంగా మీరు అలౌ చేస్తే సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం సార్. డిస్అలౌ చేసినటువంటి

అడ్జర్న్మెంట్ మోషన్స్‌ని మళ్లీ మీరు మెన్షన్స్ చేయించి, మేము జవాబు చెప్పేటువంటి అవకాశం లేకుండా చేస్తే ఇది ఎట్లా సార్? ఏ ప్రొసీజర్?

ఉ 10.10

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ ః స్వామిగౌడ్ గారూ, కూర్చోండి. ప్రశ్నోత్తరాల సమయం మొదలైంది. వాయిదాతీర్మానాలను నిన్ననే డిస్‌అలౌ చేశాము.

శ్రీ కె.స్వామిగౌడ్ ః అధ్యక్షా, తెలంగాణా అంశం వచ్చినపుడు సభలో ఈ విధంగా చేయకండి. ఇది పెద్దల సభ. పెద్దల సభ నుంచైనా రెండు మాటలు ప్రజలు తెలుసుకునే అవకాశమివ్వండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః కూర్చోండి.

శ్రీ కె.స్వామిగౌడ్ ః అధ్యక్షా, నా గొంతు ఇలా నొక్కితే ఎలా సార్.

(అంతరాయం)

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు ః ప్రస్తావించడానికైనా అవకాశమివ్వండి.

శ్రీ కె.స్వామిగౌడ్ ః ప్రస్తావించే అవకాశమివ్వకపోతే ఎలా?

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ ః డిస్‌అలౌ చేశాక మాట్లాడతానంటే ఎలా? ప్రశ్నోత్తరాల సమయం అయిన తరువాత మాట్లాడదాము.

(అంతరాయం)

శ్రీ టి.భాను ప్రసాదరావు ( కరీంనగర్) ః గతంలోనే ఈ సభలో రెజల్యూషన్ పాస్ చేశారు.

(అంతరాయం)

శ్రీ కె.స్వామిగౌడ్ ః పాస్ చేసి ఇచ్చిన ఉత్తరాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపలేదు. అది ఎక్కడుందో తెలియదు. దయచేసి దాని కాపీ అయినా ఇప్పించండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః స్వామిగౌడ్ గారూ . . మీరు కూర్చోండి. ప్రశ్నోత్తరాల సమయం అయిన తరువాత చూద్దాము.

(అంతరాయం)

శ్రీ యం.రంగారెడ్డి ః మమ్మల్ని కూడా మాట్లాడడానికి అలౌ చేయండి. బయట జరిగినవి కూడా చెప్తాము.

(అంతరాయం)

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ ః నిన్న అలౌ చేశారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః నిన్న మీరు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాకవుట్ చేసి వెళ్ళిపోయారు సభలో లేరు.

(అంతరాయం)

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ ః నేను ఇచ్చిన వాయిదా తీర్మానాల మీద నాకు అవకాశమివ్వలేదు కదా?

(అంతరాయం)

శ్రీ కె.స్వామిగౌడ్ ః దయచేసి ప్రస్తావించే అవకాశమివ్వండి. తరువాత ఎప్పుడిస్తారు?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః నిన్ననే డిస్ఎలౌ చేశారు కదా? మళ్ళీ తరువాత టేకప్ చేయడానికి వీలులేదు. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ కె.స్వామిగౌడ్ ః విషయం ప్రస్తావించడానికి కూడా అవకాశం లేకపోతే ఎలా?

శ్రీ యం.రంగారెడ్డి ః ఈ రోజు గోదావరి జలాల మీద ప్రశ్న ఉంది. వేరే సబ్జెక్ట్స్ అవసరం లేదా?

(అంతరాయం)

శ్రీ కె.స్వామిగౌడ్ ః వెయ్యిమంది పిల్లలు చనిపోయిన విషయంలో ఒక్క ముక్క కూడా మాట్లాడనివ్వకపోతే ఏం పద్ధతి ఇది?

(అంతరాయం)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః గతంలో ఇదే సభలో తెలంగాణా విషయంలో సత్వర పరిష్కారానికి సభ తీర్మానం చేస్తుందని అందరూ ఏకగ్రీవంగా చెప్పడం జరిగింది. The same House has adopted a Resolution stating that "సత్వర పరిష్కారానికి ఈ సభ ఏకగ్రీవంగా రిక్వెస్ట్ చేస్తుందని" ఛైర్మన్ గారు సభలో కూర్చొని చదివారు. దయచేసి ఆ కాపీ ఇప్పించండి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) ః రెజల్యూషన్ చేస్తామనే మాట గౌరవసభ్యులే చెప్పారు. ఆ గౌరవ సభ్యుల యొక్క మాటను కూడా ఖాతరు చేయకపోతే ఎలా?

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ ః తప్పకుండా కాపీ ఇప్పిస్తాను. మీరు కూర్చోండి.

శ్రీ టి.భానుప్రసాదరావు ః సుధాకర్ రెడ్డిగారిని ఉద్దేశించి... మీరు కూడా ఆ సభలో ఉన్నారు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : నేను ఉన్నాను కాబట్టే అంటున్నాను. ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వం పంపలేదు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : కాపీ తెప్పించి ఇస్తాను. మీరు కూర్చోండి.

## 2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానాలు.

**ప్రశ్న నెం. 6997 (81)**

**రాష్ట్రంలో విద్యుత్ ప్లాంట్లు**

సర్వశ్రీ అరికెల నర్సారెడ్డి, గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ళ
ఎం.ఎల్.సిలు.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :-

అ) ఇతర రకాల ప్లాంట్లతో పాటుగా రాష్ట్రంలో న్యూక్లియర్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించే ప్రతిపాదన ఏదైన ఉన్నదా ;

ఆ) అయితే, ఆ ప్రతిపాదనల వివరాలు, స్థితిని తెలియజేయండి ;

ఇ) యూనిట్ ఒక్కింటికి అంగీకరించిన ధరలతో జెన్‌కో/ట్రాన్స్‌కో/డిస్కాంలకు విక్రయించే విద్యుత్ పరిమాణాన్ని సూచిస్తూ ప్రభుత్వంతో కుదుర్చుకొన్న అవగాహన ఒప్పందాల వివరాలు ఏమిటి ;

ఈ) ఒక్కొక్క ప్రాజెక్టుకు కేటాయించిన భూముల విస్తీర్ణం ఎంత ;

ఉ) ఈ విద్యుత్ ప్లాంట్లను స్థాపించడం కొరకు ప్రజల నుండి ఏవైన అభ్యంతరాలు ఉన్నాయా ?

**గౌరవనీయులు ముఖ్యమంత్రి తరపున సాంకేతిక శాఖమంత్రి**
**(శ్రీ పొన్నాల లక్ష్మయ్య)**

అ) అవునండీ.

ఆ) శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలం, కొవ్వాడ వద్ద న్యూక్లియర్ విద్యుత్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఒక్కొక్కటి 1000 మెగావాట్ల సామర్ధ్యం గల 6 యూనిట్లతో 6000 మెగావాట్ల న్యూక్లియర్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది.

ఇ) జెన్‌కో/ ట్రాన్స్‌కో / డిస్కాంలకు విక్రయించే విద్యుత్ పరిమాణం కొరకు అవగాహన ఒప్పందాన్ని ఇంకా కుదుర్చుకోవలసి ఉన్నది.

ఈ) 2080 ఎకరాల భూమి ప్రాజెక్టుకు అవసరం ఉన్నది. ఇంకా ఎటువంటి భూమిని కేటాయించలేదు.

ఉ) ఈ విషయంలో బహిరంగ విచారణను నిర్వహించవలసి ఉన్నది.

ఇ) అవునండీ. 08.11.1994 తేదీగల విద్యా (ఎ & ఎల్) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.409 ద్వారా చర్య తీసుకోవడమవుతున్నది. కాగా, జిల్లాలలోని పన్ను వసూళ్ళను సమీక్షించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయడమయింది.

శ్రీ అరికెల నర్సారెడ్డి ః అధ్యక్షా, కళంకిత మంత్రులు సమాధానం చెప్పడానికి అవకాశం లేదు. ముఖ్యమంత్రిగారి సబ్జెక్టు ఇది.

(అంతరాయం)

శ్రీ టి.భానుప్రసాదరావు ః అధ్యక్షా, కళంకిత మంత్రులని ఏ ఆధారాలతో వారు మాట్లాడుతున్నారు?

(అంతరాయం)

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కాకుండా వేరే వాళ్ళు సమాధానం చెప్తే ఎలా?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః ముఖ్యమంత్రిగారు అందుబాటులో లేరు కాబట్టి సమాధానం చెప్పడానికి మంత్రిగారికి అధికారాలిచ్చారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఇది మొదటిసారి ముఖ్యమంత్రి తరపున విద్యుత్ మీద మాట్లాడడం కాదు. గత కౌన్సిల్ సమావేశంలో కూడా అనేక పర్యాయాలు విద్యుత్ మీద మాట్లాడడం జరిగింది. ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు మాత్రమే ఈ విషయానికి సంబంధించిన చర్చలు కానీ, ప్రశ్నలు కానీ, సమీక్షలు కానీ చేపడుతున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాజకీయాలు చట్టసభలలో కాదు, రాజకీయాలు బయట చేసుకోవచ్చు. కానీ వాస్తవాలను ప్రకటించడానికి రాజకీయ కోణంలో మాట్లాడడం ఇక్కడ భావ్యం కాదు, తగదు. నిర్ధారణ కాకముందు ఈ రకమైన ఆరోపణలు చేయడం భావ్యం కాదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి ః అధ్యక్షా, కళంకిత మంత్రులు ముఖ్యమంత్రి గారి తరపున సమాధానం ఇవ్వడంపట్ల నిరసనగా సభనుండి వాకౌట్ చేస్తున్నాము.

(అంతరాయం)

( సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డి, ఇతర తెలుగుదేశం సభ్యులు సభనుండి బయటకు వెళ్లారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః రాజకీయం చేయదలచుకున్నపుడు మేమేం చేయగలుగుతాము.  అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాను.  వివరాలు కావాలంటే చెప్తాను.  ఇంకా సమీక్ష కావాలంటే చెప్తాను. అప్పటికీ జవాబు చెప్పాను.  ఆ మాత్రం అర్థం చేసుకోలేరా?

**ప్రశ్న నెం. 6740 (82)**

**సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులు**

సర్వశ్రీ కె.ఆర్. ఆమోస్,
ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :-

అ)  అనేక ప్రభుత్వ శాఖల సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులను సుపరిపాలన కేంద్ర (సిజిజి) ప్రైవేటు కంపెనీలకు ఇస్తున్నారన్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే,  అందుకుగల కారణాలేమిటి ;

ఇ) అన్ని ప్రభుత్వ శాఖలలో సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులన్నింటిని సుపరిపాలన కేంద్రానికి (సిజిజి) అప్పగించేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా ;

ఈ) సుపరిపాలన కేంద్రాన్ని (సిజిజి) పటిష్టపర్చేందుకు తీసుకున్న చర్యలేమిటి ?

**గౌరవనీయులు ముఖ్యమంత్రిగారి తరపున వ్యవసాయశాఖ మంత్రి**
**(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) టెండరు ప్రక్రియ ద్వారా కాకుండా, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంటులు, ఐటి కన్సల్టెన్సీ, ఐటి ప్రాజెక్టుల అమలు మద్దతు వంటి ఏదైన ఐటి ఆధారిత సర్వీసుల కోసం సిజిజిని సంప్రందించేందుకు సచివాలయ, శాఖాధిపతులు, ప్రభుత్వ ఏజెన్సీలకు అవకాశాన్ని కల్పిస్తూ 24-04-2008 తేదీగల ఐటి అండ్ సి శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.13లో ఉత్తరువులను జారీ చేయడం జరిగింది.

ఈ) దేశంలోని ఇతర సదృశ సంస్థలతో సమానంగా సిజిజిని ప్రధాన ఇ-గవర్నెన్స్ సర్వీసు ప్రొవైడర్, ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సంస్థగా ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర, జాతీయ స్థాయి రెండింటిలో ప్రాముఖ్యత గల అనేక ప్రాజెక్టులను సిజిజి అమలు పరుస్తున్నది. ఈ సంస్థకు ప్రభుత్వం నుండి ఒక సీనియరు అధికారి నేతృత్వం వహిస్తారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, దేశంలోనే ఐటి సొల్యూషన్స్‌కు, ప్రాజెక్ట్స్‌కు ఇదొక మంచి సంస్థ. ఈ రోజున భారతదేశంలో ఒక ప్రపంచ వ్యాప్త సంస్థగా నడుస్తోంది. ఈ రోజు ప్రభుత్వానికి కావలసిన సహాయ సహకారాలన్నింటినీ ఇస్తోంది. ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో, ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, ఆర్థికశాఖామంత్రిగారు వైస్ ఛైర్మన్‌గా 17 మంది సభ్యులతో సీనియర్ ఐ.ఏ.యస్ అధికారులతో నడుపబడేటటువంటి సంస్థ ఇది. ఈ సంస్థ మీద ఏ విధమైనటువంటి అనుమానాలు ఉండాల్సిన పనిలేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు చెప్తున్నాను. ఏ ప్రైవేటు సంస్థలకు కానీ, వ్యక్తులకు కానీ ఇందులో అవకాశం కల్పించే పరిస్థితి కూడా లేదు. ఈ రోజు ప్రభుత్వ శాఖలకు కానీ, భారతదేశంలోని ఇతర రాష్ట్రాలయొక్క సర్వీసెస్‌ను కూడా అందించే స్థాయికి ఈ గుడ్ గవర్నెన్స్ సంస్థ ఎదిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 10.20

శ్రీ కె. ఆర్. అమోస్ (అసెంబ్లీ) ః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానానికి చాలా సంతృప్తికరంగా ఉంది. దీనిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తరపు నుంచి చర్యలు తీసుకుంటున్నందుకు మరియు ప్రభుత్వం నుంచి హామీ ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు చెపుతూ, నో సప్లిమెంటరీస్.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు గుడ్‌గవర్నెన్స్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అమలుచేస్తున్నామని చెప్పారు. గుడ్ గవర్నెన్స్ కార్పొరేషన్ ఏర్పడినప్పటినుండి కూడా మేము ఎన్నో పర్యాయాలు ప్రభుత్వ కార్యాలయాలలో ఉండే సిబ్బంది, వారి యొక్క వివరాలను కంప్యూటరైజ్ చేయమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, ఇంతవరకూ ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా అటువంటి కార్యక్రమం జరగలేదు. కాబట్టి ఇటువంటి అంశాలలో కూడా ప్రాధాన్యత

ఇవ్వనప్పుడు ఇక గుడ్‌గవర్నెన్స్ ఏ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందో మాకు అర్థం కావడం లేదు. కాబట్టి, ప్రభుత్వ కార్యాలయాలలో ఎప్పటిలోగా సిబ్బంది యొక్క వివరాలను కంప్యూటరైజ్ చేసి, ఆ సమాచారాన్ని ఎప్పటిలోగా మాకు అందజేస్తారో తెలియజేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) ః ప్రభుత్వ ఐటి ప్రాజెక్టులలో సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులను ఏ మేరకు ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వాడుతున్నారు? ఏ మేరకు ప్రొప్రైటరీ సాఫ్ట్‌వేర్‌ను వాడుతున్నారు. ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వాడడం వల్ల కన్వీనియెన్సే కాకుండా, ఖర్చు కూడా బాగా ప్రభుత్వానికి తగ్గుతుంది. గతంలో కూడా పై అంశాలను సజెస్టు చేసినప్పుడు చాలా బావుందని, పరిశీలిస్తామని అన్నారు. ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను ఒకవేళ అమలుచేయకపోతే, దానిని అమలుచేయడానికి ప్రభుత్వానికి ఉన్న అడ్డంకి ఏమిటి? దాని గురించి ఆలోచించడానికి అవకాశం ఉందా, లేదా అనే విషయాన్ని మీ ద్వారా తెలుసుకోగోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఈ గుడ్ గవర్నెన్స్‌కు సంబంధించి ఐ.టి. సేవలను వినియోగించుకునే క్రమంలో దీనిమీద ఏర్పాటు చేసిన స్థాయీ సంఘాలలో విస్తృతమైన చర్చ జరిగింది. ఈ గుడ్ గవర్నెన్స్‌కు సంబంధించిన దానిలో ఇటీవల జరిగిన పరిణామాలు, భారతదేశానికి సంబంధించిన సమాచారం, ఇంటర్‌నెట్, ఈమెయిల్స్‌తో సహా, అమెరికా కొంత పరిశీలన చేసి, మన విధానాలను, మన రహస్యాలను, అతి ముఖ్య రహస్య సమాచారాన్ని కూడా వాళ్లు తీసుకుంటున్న నేపథ్యం ఉన్నది. ప్రపంచంలో భవిష్యత్తులో జరిగే యుద్ధాలన్నీ కూడా సైబర్ వార్ ద్వారానే జరుగుతాయనేది కూడా మిలిటరీ ఎక్స్‌పర్ట్స్ అందరూ చెపుతున్నారు. ఐ.టి. ఆధారితమైనటువంటి సేవలను మన రాష్ట్రప్రభుత్వం వినియోగించే సమయంలో మనం కేవలం ఫెసిలిటేటర్ పాత్రను మాత్రమే పోషిస్తూ, ఐ.టి. డిపార్టుమెంటుకు 4,5గురు ఆఫీసర్లను పెట్టి, ఐ.టి. సేవలనన్నింటిని కూడా ప్రైవేటురంగ వ్యక్తులకు, ప్రైవేటు సాఫ్ట్‌వేర్ సంస్థలతో నిర్వహించడమనేటటువంటిది భవిష్యత్తులో దేశానికి గానీ, రాష్ట్రానికి గానీ, ప్రజలకు అందించే సేవలలో నాణ్యత కొరవడడమే కాకుండా, ప్రభుత్వానికి సంబంధించిన రహస్య సమాచారం అంతా బయటకు వెళ్ళడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఈ రోజున డెబిట్ కార్డు దగ్గర నుండి, క్రెడిట్ కార్డు వరకూ మొన్నటివరకూ వచ్చినటువంటి ఆధార్ కార్డు వీటన్నింటి డేటా కూడా నిక్షిప్తమైనటువంటి డిపార్టుమెంటే ఎక్కువగా హాకింగ్‌కు గురవుతోంది. ఐ.టి. రంగం అత్యంత కీలకమైనటువంటి పరిపాలనా శాఖగా పరిగణించి, దానిని పూర్తిగా ఒక డిపార్టుమెంటుగా ఎస్టాబ్లిష్ చేసి, మన దేశం యొక్క, రాష్ట్రం యొక్క రహస్య సమాచారాన్ని జాగ్రత్తగా పరిరక్షించుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. దీనికి సంబంధించి ఒక కంటిన్యుయస్ ఆర్ అండ్ డి డిపార్టుమెంటును మన రాష్ట్రంలో నెలకొల్పి భారతదేశం మొత్తంలో ఐటి ప్రాజెక్టులకు సంబంధించి మనం ఒక హద్దుగా నిలబడడానికి

చర్యలు తీసుకోవలసినవసరం ఎంతైనా ఉన్నది. This is not limited only to good governance అని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఐ.టి. రంగానికి సంబంధించి సిఎఫ్ఎంస్ ప్రాజెక్టు అంతా కూడా ఏదైతే డేటా ఉందో, దానికి సంబంధించి మొత్తం ఫైనాన్స్ డిపార్టుమెంటు ద్వారా ఆర్గనైజ్ చేస్తున్నారు. సభ్యులు డా. కె. నాగేశ్వర్ చెప్పినట్లుగా ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌నే ఉపయోగిస్తున్నాము. ఆ తరువాత మరొక సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖరరావు గారు చెప్పిన అంశాలను పరిశీలిస్తాము. అంతేగాకుండా, ఏ.పి.పి.ఎస్.సి., విఆర్ఓ మొదలైన ప్రభుత్వం తరపున జరిగే పరీక్షలన్నీ కూడా ఈ వ్యవస్థ ద్వారానే అభివృద్ధి చేసి, స్కాలర్‌షిప్పులు, హాల్‌టిక్కెట్లు మొదలైనవన్నీ కూడా ఈ ఆర్గనైజేషనే అండర్‌టేక్ చేస్తోంది. ఈ సంస్థ మంచి టెక్నీషియన్లతోనే పనిచేస్తోంది. ఈ క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా అభ్యర్థులను సెలెక్ట్ చేసి, రిక్రూట్ చేయడం జరుగుతోంది. రెప్యూటెడ్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి క్యాంపస్ సెలక్షన్స్‌తో అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నాము. ఎవరూ ప్రైవేటు వ్యక్తులతో ఏ ప్రాజెక్టులను చేయడం లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

# వైజాగ్‌లో మనీ సర్క్యులేషన్ కంపెనీ

ప్రశ్న నెం.6888 (83)

సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, బాలసుబ్రమణ్యం విటపు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) విశాఖపట్నంలోని "సిమ్స్" అనే ఒక మనీ సర్క్యులేషన్ కంపెనీ ఇటీవల వారి వినియోగదారులను కోట్లాది రూపాయల మేరకు మోసగించిందన్న వాస్తవం ప్రభుత్వానికి తెలుసా ;

ఆ) వేలాది మంది అమాయక డిపాజిటర్ల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన హోంశాఖ మంత్రి (డా. జె. గీతారెడ్డి)

అ) అవునండీ.

ఆ) డిపాజిటర్ల నుండి ఫిర్యాదులు అందిన మీదట "సిమ్స్" పై ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది.

1) వైజాగ్‌లోని 4వ టౌన్ పోలీసుస్టేషన్‌లో, గాజువాక పోలీసు స్టేషన్లో భారత శిక్షా స్మృతి, ఇతర చట్టాల క్రింద క్రిమినల్ కేసులను నమోదు చేయడమయింది. ఈ కేసులు దర్యాప్తులో ఉన్నాయి. ఈ కేసులను ఆంధ్రప్రదేశ్ "సిఐడి" 13-6-2013 తేదీన దర్యాప్తుకు చేపట్టింది. (విశాఖపట్టణంలోని 4వ టౌన్ పోలీసుస్టేషన్‌లో నేరం నెంబర్లు 124/2011, 63/2013 మరియు గాజువాక పోలీసు స్టేషన్‌లో నేరం నెం.66/2013)

2) దాదాపు 48,439 మంది డిపాజిటర్ల నుండి "సిమ్స్" సుమారు రూ.340 కోట్లు వసూలు చేసింది. దాదాపు రూ.112 కోట్ల మేరకు బాకీ ఉంది.

3) ప్రధాన నిందితుడు కనమర్లపూడి సురేంద్రబాబు అలియాస్ కె. సురేంద్రగుప్త మరియు 11 మంది ఇతరులను ("సిమ్స్" డైరెక్టర్లు) అరెస్టు చేయడమయింది. వారు జుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

4) దాదాపు రూ. 14.0 కోట్ల విలువగల నిందితుని చర, స్థిరాస్తులను ఇదివరకే స్వాధీనం చేసుకోవడమయింది.

5) ఇతర ఆస్తులను గుర్తించడానికి "సిఐడి" చర్యలు తీసుకుంటుంది.

6) కోర్టు ఉత్తరువుల ప్రకారం "సిమ్స్" బాధితులకు మొత్తాలను వాపసు చేయడం కోసం నిందితుని ఆస్తులను జప్తుచేసి, వాటిని వేలం వేయడానికి "సిఐడి" తగిన చర్యలు ప్రారంభిస్తుంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, చాలా భారీ మొత్తంలో లక్షల మందిని మోసం చేసినటువంటి సంస్థ ఇది. ఇటువంటి సంస్థలు ఇంకొక 7, 8 విశాఖపట్టణంలో బోర్డులు తిప్పేసి ఉన్నాయి. ఈ సిమ్స్ కేవలం విశాఖ జిల్లానే కాకుండా, 7, 8 జిల్లాలలో తన ఆపరేషన్స్‌ను విస్తరించింది. ఇక్కడ ఒక అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందా అనేది నాకు సందేహంగా ఉంది. ఈ సంస్థ కార్యక్రమాలను ప్రారంభించినప్పుడు ప్రముఖ వ్యక్తులను ఆ కార్యకలాపాలలో ఇన్‌వాల్వ్ చేసి, దానిద్వారా దీనికొక జస్టిఫికేషన్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సిమ్స్ అనే సంస్థ ఆకాంక్ష అనే ఒక పత్రికను కూడా మొదలుపెట్టింది. దాని ప్రారంభోత్సవానికి మా జిల్లా మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావుగారిని పిలిస్తే, ఆయన వెళ్ళారు. ఆయన మంచీ, చెడు తెలిసి వెళ్ళారని నేననుకోను. కానీ, ఆయన పేరు చూపించి, ఇదిగో మంత్రిగారు వచ్చారని చెప్పి, ఆ సంస్థ ప్రచారం చేసుకుంటోంది. నన్ను పిలిచినా నేను వెళ్ళను, ఎందుకంటే, లేనిపోని ప్రశ్నలు అన్నీ వేస్తానని, ఈ తలనెప్పి ఎందుకని వాళ్ళు నన్ను పిలవరు, అందుకని నేను బ్రతికిపోయాను. అలాగే ప్రతిపక్ష నాయకులు శ్రీ అయ్యన్న పాత్రులుగారిని కూడా వాళ్ళు పిలిచారు. అంతేగాకుండా, విజయనగరం జిల్లా డిఎస్‌పిగా చేసిన ఆయన కూతురు కుమారి రమ్య కూడా ఈ కంపెనీలో ఒక డైరెక్టర్. ప్రస్తుతం అరెస్టయిన వారిలో ఆవిడ ఉన్నారో లేదో నాకు తెలియదు కానీ, ఈ కంపెనీ వాళ్ళు మాత్రం మా కంపెనీ వెనుక ఇంత మంది ఉన్నారని, హోం డిపార్టుమెంటు కూడా తమ వెనుక ఉన్నదనే పిక్చర్‌ను ఆవిడకి కూడా వాళ్ళు ఇచ్చారు. సాధారణంగా వాళ్ళు చూపించే రిటర్న్స్ అట్రాక్టివ్‌గా ఉండడం, ఇటువంటి ప్రముఖులను ఇన్‌వాల్వ్ చేయడం వల్ల సమస్య వస్తోంది. అలాగే, ఐఎస్‌ఓ సర్టిఫికేట్ ఉందని చెపుతున్నారు. హోం డిపార్టుమెంటు, ఐఎస్‌ఓ సర్టిఫికేటు ఉన్న వాటిని వెరిఫై చేశారా, లేదా? ఒకవేళ ఆ కంపెనీకి ఐఎస్‌ఓ సర్టిఫికేట్ ఇచ్చి ఉంటే, ఆ సంస్థలపైన ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నారు? ఒక వేళ ఆ సర్టిఫికేట్లు బోగస్ సర్టిఫికేట్లు అయితే, వాటిని పత్రికలలో ప్రచురించడం ద్వారా పబ్లిక్ అవేర్‌నెస్ చేశారా, లేదా అనే విషయాలు తెలియాలి. ఐఎస్‌ఐ అంటే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఆర్గనేజేషన్. మనదేశానికి ఐఎస్‌ఐ ఉన్నట్లే, ఐఎస్‌ఐ అనేది ఇంటర్నేషనల్ స్టాండర్డ్సుకు సంబంధించింది. ఇందులో ఇండస్ట్రీస్‌కు ఒక వరుస, ఫైనాన్స్‌కు సంబంధించి మరొక వరుస ఉంటుంది. ఈ ప్రశ్నలో కేవలం విశాఖ జిల్లాకు సంబంధించిన సమాచారమే ఇచ్చారు. ఈ సంస్థ ఇతర జిల్లాలలకు విస్తరించిన కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఏమైనా ఉన్నదా అనేది రెండవ అంశం.

ఉ.10.30 - 10.40

మూడవది, రాగా, మాజిక్, ఐరావత్, శ్రీ చక్రగోల్డ్ వంటి సంస్థలు గత సంవత్సర కాలంలో బోర్డులు తిప్పిన వాటిల్లో ఉన్నాయి. వేలాది మంది తమ కష్టార్జితాన్ని ఈ సంస్థలలో డిపాజిట్ చేసి నష్టపోతున్నారు

కాబట్టి పబ్లిక్ అవేర్‌నెస్ కలిగించే దానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. మనీ సర్క్యులేషన్ స్కీంలు ఈ మధ్య కాలంలో అనేక రకాలుగా వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల కాలంలో గుజరాత్ రాష్ట్రంలో సూరత్‌లో కోట్లాది రూపాయలను దోచుకొని ప్రజలను ముంచడం వల్ల ఎన్‌మార్ట్ అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. సిబిసిఐడిలో వీటి గురించి పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. మనం ఎక్కడికైనా, ఏ సంస్థకైనా ముఖ్య అతిథిగా వెళ్లేటప్పుడు ఈ సంస్థల యొక్క క్రెడిన్షియల్స్ గురించి ఆలోచించాలి. ప్రభుత్వం కూడా ఇటువంటి విషయాలలో ఎప్పటికప్పుడు ప్రజలలో అవేర్‌నెస్‌ను తీసుకువచ్చి ఇటువంటి మనీ సర్క్యులేషన్ స్కీంలలో చేరకుండా వాటి క్రెడిన్షియల్స్‌ను చూడమని చెప్పే విధంగా ఒక చట్టాన్ని తీసుకురావాలి. ఎందరో వేలాది మంది అమాయకులు తమ ఆస్తులను పోగొట్టుకుంటూ అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి రోటీన్‌గా కాకుండా ఇప్పుడున్న చట్టాలకంటే ఇంకా కఠినతరంగా ఉండే విధంగా చట్టాన్ని తీసుకువచ్చి, శిక్షలు వేస్తేనే ఈ యొక్క భూతము ఆగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ అంశం గురించి గౌరవ సభ్యులు ఎవరు లేవనెత్తినా దీనిలో చాలా జెన్యూనిటీ ఉంది. ఈ ఉత్పాదాన్ని చట్ట పరిధిలోనే అణచివేయడం కొరకు అన్ని రకాల చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని కోరుతున్నాము. సిబిసిఐడీలో దీని కొరకే ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి ఎక్కడెక్కడ ఏ ఏ సంస్థలున్నాయి? ఎన్ని సంస్థలు పనిచేస్తున్నాయి? వీరి యొక్క క్రెడిన్షియల్స్ ఏమిటి? వీటి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? ఎవరిని అడ్డం పెట్టుకొని చేస్తున్నారు? చట్టం ముసుగులో ఏ రకంగా చేస్తున్నారు? వీటన్నింటి మీద ఒక సమగ్రమైన దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి దీనిని తీవ్రంగా పరిశీలించి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారి మీద కఠిన చర్యలు తీసుకోవలసిందిగా ఈ పెద్దల సభ తరపున మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఎంత ఎక్కువ మంది సభ్యులు సపోర్ట్ చేసి ఈ ఇష్యూను సెటిల్ చేయగలిగితే మాకు అంత సంతోషం. అందువల్ల, పార్టీలకు అతీతంగా ఎంత ఎక్కువ మంది మాట్లాడగలిగితే అంత మంచిది. అందుకే, గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారు మాట్లాడుతుంటే నేను సంతోషంగా విన్నాను. మిగతా సభ్యులకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా మిమ్ములను అభ్యర్థిస్తున్నాను.

విశాఖ పట్టణంలో దీని పేరు సిమ్. మార్కాపురంలో దీని పేరు హిమ్. పేర్లు పెట్టుకోవడంలో కూడా కొంత ప్రాసలుండే విధంగా వీరందరి మధ్య చైన్ లింక్ ఉన్నట్లు అనిపిస్తోంది. మార్కాపురంలో దాదాపు 50 వేల కుటుంబాల దగ్గర నుండి దాదారు రూ.50 కోట్లు వసూలు చేశారు. దీనికున్న మరొక డైమన్షన్ ఏమిటంటే.. వీరు క్రైస్తవ ఫాదరీల ద్వారా, క్రైస్తవ మిషనరీల ద్వారా డిపాజిట్లు వసూలు చేశారు. బాధాకరమైన విషయం ఏమిటంటే.. చర్చలలో ఉన్న ఫాదర్లు అందరూ జనం చేత కొట్టించుకునే పరిస్థితిని వీరు తీసుకువచ్చారు. 90 శాతం మంది క్రిస్టియన్లే దీనిలో బాధితులు. విచిత్రం ఏమిటంటే.. శవపేటికలలో డబ్బును పెట్టి శ్మశానాలలో దాచిపెట్టారు. ఆ డబ్బును దొరికిన వాళ్లు దొరికినట్లు ఎత్తుకుపోయారు. వారి పేర్లన్నీ చెప్పితే కడుపు చించుకుంటే కాలు మీద పడుతుంది. నేను ఈ మధ్య కాలంలో ఆ బాధితులతో మీటింగ్ పెట్టినప్పుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, వాళ్లు ఇక్కడున్న పోలీసులు తినలేదని చెప్పమంటారా? ఇక్కడున్న రాజకీయ నాయకులు తినలేదని చెప్పమంటారా? లేకపోతే మిగతా వాళ్లు తినలేదని చెప్పమంటారా? అని అందరి పేర్లు చివరికి స్థానికంగా ఉన్న ఎం.ఎల్.ఏ గారి పేరుతో సహా చెప్పారు. విజయకుమార్ అనే ఒక డిఎస్పీని సిఐడి నుండి పోస్ట్ చేశారు. ఆయన గారు కూడా వీలైనంత మేరకు తిని అక్కడి నుండి వెళ్లిపోయారు. ఇక ఎవరికి చెప్పుకోవాలని అడిగారు. తరువాత ఈ కేసును సిట్‌కు బదిలీ చేసి నెల్లూరులో ఉన్న శ్రీనివాసులు గారికి అప్పచెబితే ఆయన ఇప్పటి వరకు అక్కడి నుండి కదల లేదు. సైమన్ అనే ఒక టీచరు దీనిలో ఇరుక్కొని 15 రోజుల పాటు రిమాండ్‌లో ఉంటే దూరంగా ఉన్న ఆయనను ఆఘమేఘాల మీద మార్కాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు ఫిజిక్స్ టీచర్‌గా అపాయింట్ చేశారు. ఇవ్వన్నీ ఒక ఎత్తు అయితే, ఈ బాధితుల మీదనే 18 కేసులు హైదరాబాద్‌లో పెట్టారు. అంటే.. వాళ్లు మార్కాపురం నుండి హైదరాబాద్‌కు వచ్చి ఈ కేసులపై కోర్టుకు హాజరు కావలసి ఉంటుంది. వాళ్లు పోగొట్టుకున్న డబ్బుల సంగతి దేవుడు ఎరుగు కాని ఈ కేసులకు కూడా హాజరు కావలసిన పరిస్థితిని తీసుకువచ్చారు. దీని మీద బాధితులు హోం మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని , ఇతర మంత్రులను కలిసినప్పుడు మార్చి, 2013 వ సంవత్సరం నాటికి ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. మార్చి అయిపోయింది కాబట్టి, ఇంకా ఎంత కాలం పడుతుందని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. దీనిని ఏ విధంగా పరిష్కారం చేస్తారు? కోర్టులో ఈ రోజు రూ.2.40కోట్ల సొమ్ము రెడీగా ఉంది. పశ్చిమ బెంగాల్‌లో కూడా ఇటువంటి వ్యవహారమే జరిగితే.. అక్కడున్న రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి బాధితులకు నష్టపరిహారం రూపంలో కొంత సొమ్మును ఇవ్వడానికి సిద్ధపడింది. ఇలాంటివి భవిష్యత్తులో కొనసాగితే చైన్ స్కీంల బాధితుల కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తున్నామని చెప్పవలసిన రోజు వస్తుంది. బాధితులలో చాలా నిరుపేదలైన కూలీలు, ఒంటరి మహిళలు ఉన్నారు. ఒకసారి అక్కడకు వెళ్లి చూస్తే తెలుస్తుంది. వీరిని ఆదుకోవడానికి ఒక ప్రాధాన్యత ప్రకారంగా కోర్టులో ఉన్న సొమ్మును , సంస్థ ఆస్తులను అమ్మడం ద్వారా వచ్చిన మిగతా సొమ్మును బాధితులకు ఇప్పించే ఏర్పాట్లు చేయడంతోపాటు, బాధితుల మీద కోర్టులో పెట్టిన కేసులను లేకుండా చేయాలని కోరుతున్నాను. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జాన్ ప్రభాకర్ గారి భార్య సుకన్యను

అరెస్ట్ చేశారు. మహారాజ భోగాలు అనుభవిస్తున్న ఆమె కాస్త ఒక మారుమూల హరిజనవాడకు వెళ్లి అక్కడ టైలర్‌గా పని చేస్తుంది. ఆమె టైలర్‌గా ఎంత దయనీయమైన జీవితాన్ని గడుపుతుందోనని ఆమె పట్ల సానుభూతిని చూపిస్తున్నారు కాని మునిగిపోయిన, నష్టపోయిన 50 వేల మంది పట్ల ప్రభుత్వానికి కాని, బయటవారికి గాని సానుభూతి లేదు. గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారు చెప్పినట్లుగా.. కఠినమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా ప్రజల దగ్గర డబ్బును కొల్లగొట్టిన వారి పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలి. బాధితులకు దన్నుగా ఉన్నామని ప్రభుత్వం ప్రకటించాలి. బాధితులను హైదరాబాద్‌లోని కోర్టుల చుట్టూ త్రిప్పకుండా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. బుద్ధి ఉంటే మరొకసారి ఇటువంటి సంస్థల మీద ఫిర్యాదు చేయకూడదని ప్రజలు అనుకునే విధంగా పరిస్థితిని మాత్రం తీసుకురావద్దని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, సిమ్స్‌కు సంబంధించిన వ్యక్తికి రూ.700కోట్ల రూపాయల విలువ కలిగిన భూములు బినామీ పేర్ల మీద రిజిష్టర్ అయి ఉన్నాయని, ఆ వివరాలన్నింటిని బాధితులందరూ కలిసి అక్కడున్న విశాఖపట్టణం జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం జరిగింది. ఆ భూములు ఎవరి పేరుతో, ఏ విధంగా ఉన్నప్పటికీ, జప్తు చేసి నష్టపోయిన వారికి ఇప్పించే ప్రక్రియను చేపడతారా అని అడుగుతున్నాను.

రెండవది, ఇది చాలా సీరియస్ ఇష్యూ. గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారు చెప్పినట్లుగా ఇటీవల All India Cooperative Bank Association వాళ్లు విశాఖపట్టణంలోనే జరిపిన సభలో చెప్పిన విషయాలు వింటే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులు, సహకార బ్యాంకులు అన్ని కలిపి ఎంత సొమ్మును సర్క్యులేట్ చేస్తున్నాయో వాటన్నికంటే దాదాపు 10 శాతం ఎక్కువగా ఇల్లీగల్‌గా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ పేరుతో, చిట్‌ఫండ్ల పేరుతో రాష్ట్రంలో లావాదేవీలు జరుగుతున్నాయని చెప్పడం జరిగింది. వీటివల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా పోవడమే కాకుండా, ఇల్లీగల్‌గా ప్యారలల్ ఎకానమీ నడిపే దానికి , ఓట్లు కొనుక్కొనే దానికి , దొంగ పనులు చేసే దానికి ఉపయోగపడే ప్రమాదం ఉంది. వీటిని అరికట్టడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా జరుగుతున్న ఇటువంటి సంస్థలను పరిశీలిస్తే.. నాగార్జున ఫైనాన్స్ మొదలు చార్మినార్, ప్రుడెన్షియల్ బ్యాంకుల దగ్గర నుండి ప్రతి గ్రామంలోనూ దేవుళ్ల పేర్లతో, బాబాల పేర్లతో, చర్చిల పేర్లతో వడ్డీలు ఎక్కువ వస్తాయని పేద ప్రజలను ప్రలోభపెట్టి వేల, కోట్ల రూపాయలు దండుకుంటుంటే.. రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా కేసులు పెట్టాలనే దాని గురించి ఆలోచించాలి. బాధితులను సతాయించే కార్యక్రమం కాకుండా, వీటిని అరికట్టడానికి సీరియస్‌గా ఒక కార్యక్రమాన్ని తీసుకురావాలి. ఫైనాన్స్ మినిస్ట్రీ, లా మినిస్ట్రీ, హోం మినిస్ట్రీ కలిసి చర్చించుకొని దీనిమీద తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ః అధ్యక్షా, వార్తా పత్రికలలో ఏదైనా అంశంపై వచ్చినప్పుడు కొన్ని కోర్టులు సుమోటోగా స్వీకరించి కేసులు నమోదు చేస్తుంటాయి. అలాగే, ఇటువంటి మనీ సర్క్యులేషన్‌కు సంబంధించి కాని, గోల్డ్ స్కీంలపై కాని, భూములపై వ్యాపారం చేసే మాఫియాలు కాని వ్యాపార ప్రకటన చేసినప్పుడు పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ప్రత్యేక విభాగం వీళ్లు కరెక్ట్‌గా చేస్తున్నారా? లేదా? అనేది పరిశీలించాలి. ఒక వ్యాపారం చేయాలంటే దానికి సంబంధించి ప్రభుత్వం విధించిన రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం అనుమతులు తీసుకున్నారా? లేదా? అనే వాటి గురించి అబ్జర్వ్ చేయకుండా నాకెందుకులే అని ఊరుకోవడం వల్ల అమాయక ప్రజల తాలూకు అవసరాలను, అవకాశాలను ఆసరాగా తీసుకొని, ప్రలోభపెట్టి వాళ్లను దోచుకుంటుంటే వారిని కాపాడలేకపోయినందుకు పనిష్మెంట్‌గా ఫైన్ పడే పరిస్థితి ప్రభుత్వానికి వస్తుంది కాబట్టి పోలీసు డిపార్ట్‌మెంట్‌లో దీని కోసం ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి ఒక్క మనీ సర్క్యులేషన్ చేస్తున్న వారిపైనే కాకుండా, చైన్ సిస్టం ద్వారా గ్యాంబ్లింగ్ చేస్తున్న వారిని, భూములలో చెట్లు నాటే కార్యక్రమం ద్వారా గ్యాంబ్లింగ్ చేస్తున్న వారిపై కూడా దృష్టి సారించడానికి ప్రత్యేకమైన కమిటీని వేసి ఇటువంటి కార్యకలాపాలను నియంత్రించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః రకాల, రకాల పేర్లతో దోపిడీలు జరుగుతున్నాయి. మార్కాపురంలో జరిగిన సంఘటన చాలా బాధాకరం. అటు విశాఖపట్టణం నుండి రాష్ట్రంలోని అన్ని అన్ని జిల్లాలలోనూ ఇటువంటి దోపిడీలు జరుగుతున్న విషయం అందరికీ తెలుసు. మనీ సర్క్యులేషన్ పథకాల నిర్వహణ వెనుక చాలా మంది పెద్దల హస్తాలున్నాయనేది వాస్తవం. వీటి గురించి సిబిసిఐడీ ద్వారా విచారణ చేయించినా లేక ఇంకా ఏదైనా దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేసినా వాటి చేత స్వతంత్రంగా పనిచేయించాలి. దొరికిన దొంగలు వీళ్లైతే, దొరకని దొంగలు చాలా మంది ఉన్నారు కాబట్టి బాధ్యులైన వారిపై కఠన చర్యలు తీసుకోవాలి. బాధితులు అధిక వడ్డీలు వస్తాయనే ఉద్దేశ్యంతో తమ దగ్గర ఉన్న చిన్న, చిన్న బంగారపు వస్తువులను తాకట్టు పెట్టి డబ్బును తీసుకువచ్చి ఈ సంస్థలలో డిపాజిట్ చేశారు. డబ్బును దోచుకున్న వారి పట్ల నిష్పక్షపాతమైన చర్యలు తీసుకోవాలనీ, ఇటువంటి కార్యకలాపాలను ఏ మాత్రం ఉపేక్షించరాదని ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వానికి కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఇటువంటి సంఘటనలపై పుంఖానుపుంఖాలుగా పత్రికలలో వచ్చిన వార్తలను మనం చూశాము. గౌరవ సభ్యులు మాట్లాడిన దాని గురించి మీరు విన్నారు. ఈ బాధితులలో దాదాపు 75 శాతం మంది మహిళలున్నారు. వీరంతా కూలి పని చేసుకునే వారు, ఇళ్లల్లో చిన్న, చిన్న కుటీర పరిశ్రమలను పెట్టుకొని కుటుంబాలను పోషించుకుంటున్న వారున్నారు. పిల్లల అవసరాలకు కూడా ఏమీ కొనకుండా వారి భవిష్యత్తు కోసం దాచుకున్నారు.

గౌరవనీయ డా. గీతారెడ్డి గారు హౌం శాఖను నిర్వహిస్తున్నారు కాబట్టి రిపోర్టులు తెప్పించుకుంటే జరుగుతున్నదేమిటో మంత్రివర్యులకు తెలుస్తుంది. ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నట్లు నిత్యం పత్రికలలో పతాక శీర్షికల్లో, ఛానల్లో వస్తున్నాయి. ఈ సంస్థల ద్వారా వేలాది కుటుంబాలు నాశనమైపోతున్నాయి. మద్యపానం ద్వారా నాశనమవుతున్న కుటుంబాలకన్నా ఎక్కువగా ఇటువంటి సంస్థల మూలంగా నాశనమవుతున్నాయి కనుక ప్రజలను కష్టపెట్టిన వారిపై, నష్టపరిచిన వారిపై ఎటువంటి పరిస్థితులలో కూడా మొహమాటాలకు పోకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. రాజకీయ నాయకుల అండ ఉన్నా, అధికారుల అండ ఉన్నా కూడా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిని వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించడానికి హౌస్ కమిటీ వేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు (అసెంబ్లీ) ః అధ్యక్షా, Gravity of offence is more here. మతం పేరును వినియోగించుకొని వసూలు చేసినటువంటి సంఘటన ఇది. శవ పేటికలలో డబ్బును పెట్టి దహన క్రియలలాగా దాచిపెట్టిన నిధులు ఇవి. దీనిలో చాలా దాగుడుమూతలున్నాయి. వాటిన్నింటిని కనిపెట్టేదానికి ఏ సిస్టమైతే సూటబుల్‌గా ఉంటుందో అటువంటి సిస్టంను ఏర్పాటుచేసి బాధ్యులైన వారిని బయటకు తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

డా. జె. గీతారెడ్డి (అసెంబ్లీ) ః అధ్యక్షా, అనుకున్నట్లుగానే చాలా మంది గౌరవ సభ్యులు దీని మీద చాలా తీవ్రంగా స్పందించారు. సభ్యులు చెప్పింది వాస్తవమే. చాలా చిన్న కుటుంబాలు, పేద కుటుంబాలు ఇలాంటి సంస్థల ప్రలోభాలకు అకర్షింపబడి ఇరుక్కుపోయి జీవితాలు నాశనం చేసుకుంటున్నాయి. ఇటువంటి సంస్థల వల్ల ఎన్నో ప్రాణాలు కూడా పోవచ్చు . ఈరోజు వేసిన ప్రశ్న సిమ్స్ గురించి అయినా.. సిమ్స్ నుండి అది హిమ్‌కు వెళ్లిపోయింది. ఏదైనా విషయం ఒకటే కాబట్టి అభ్యంతరం చెప్పలేదు. ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరుగుతోందని సమాధానంలో చెప్పడం జరిగింది. ఈ విషయం గురించి మాట్లాడిన వారిలో చాలా మంది సభ్యులున్నారు. ఇటువంటి విషయాలపై చాలా మంది ప్రజా ప్రతినిధులు స్పందించి మంచి ఒరవడిని సృష్టించినందువల్ల వారందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నారు. గౌరవ సభ్యులు శర్మ గారు మాట్లాడుతూ, ఆకాంక్ష మొదలైన వాటి గురించి చెప్పడం మొదలుపెట్టారు. దాని వల్ల సబ్జెక్ట్ కొంచెం అవుట్‌సైడ్ అవుతుంది. సుధాకర్ రెడ్డి గారు కూడా మాట్లాడుతూ కొన్ని మంచి సూచనలు చేశారు. అలాగే, బాలసుబ్రహ్మణ్యం గారు, చంద్రశేఖర్ గారు, శ్రీనివాసులు నాయుడు గారు, శ్రీనివాసులు రెడ్డి గారు, చంగల్ రాయుడు గారు, మిత్రురాలు రాజకుమారి గారు మొదలైన వారు స్పందించారు. సిమ్స్ విషయానికి వస్తే .. విశాఖ పట్టణం నగరంలో మూడు కేసులు నమోదు చేయడం జరిగింది. రూరల్ ప్రాంతంలో ఆరు కేసులు నమోదైనాయి. విజయనగరం జిల్లాలో ఒకటి, రాజమండ్రిలో ఒకటి, మొత్తం 11 కేసులు ఇప్పుడు సిఐడీ ఆధ్వర్యంలో కేసుల నిర్ధారణ జరుగుతోంది. శర్మ గారు చెప్పినట్లుగా ఈ మూడు జిల్లాలలోనే కాకుండా, ఉభయ

గోదావరి జిల్లాలలో, గుంటూరు జిల్లాలో కూడా ఇటువంటి సంస్థలున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి సంస్థలున్నాయి కాబట్టి వీటిపై చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో సిఐడీ వాళ్లు వాళ్ళ ధోరణిలో విచారణ చేస్తున్నారు. సుధాకర రెడ్డి గారు అన్నట్లుగానే.. ఆర్థిక నేరాలను పరిశీలించడానికి సిఐడీలో Inspector General of Police ఆధ్వర్యంలో ఒక ప్రత్యేకమైన విభాగం పని చేస్తోంది. దీని క్రింద రాష్ట్రంలో 11 బ్రాంచీలున్నాయి. వీటిల్లో డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఒకరి చొప్పున ఉంటారు. Separate wing is existing to look after these issues. సభ్యులు అడిగిన ప్రశ్నలో హిమ్ గురించి లేకపోయినా దీనిపై 17 కేసులు నమోదు చేయబడ్డాయని తెలియజేస్తున్నాను. వీటిమీద సిఐడి దర్యాప్తు చేస్తోంది. హిమ్‌కు సంబంధించి జాన్ ప్రభాకర్‌ను, ఇతర డైరక్టర్లను కూడా అరెస్ట్ చేయడం, వాళ్ల ఆస్తులను సీజ్ చేయడం జరిగింది. కోర్టు ఆర్డర్ ప్రకారం వాళ్ల ఆస్తులను వేలం వేసి ఆ సొమ్మును డిపాజిటర్లకు/ బాధితులకు చెల్లించడానికి ప్రయత్నం జరుగుతుంది. జాన్ ప్రభాకర్ భార్యను కూడా అరెస్ట్ చేయడం జరిగిందని సభ్యులే చెబుతున్నారు. ఇక వెస్ట్ బెంగాల్ విషయానికి వస్తే.. అక్కడ ఇటువంటి కేసే ఒకటి జరిగింది. అక్కడ ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తామని ప్రకటన అయితే చేసింది కాని, ఇప్పటివరకు డబ్బును చెల్లించడం జరగలేదు. టోటల్ మ్యాటర్‌ను స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వమని వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం one man Judicial Committeeని అపాయింట్ చేసింది కాని ఆ కమిటీ ఇంతవరకు తమ రిపోర్ట్‌ను ఇవ్వలేదు. This is a serious matter. ఆర్థిక నేరాల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అనేక చట్టాలున్నాయి. మనీ సర్క్యులేషన్‌ను బ్యాన్ చేయడానికి తీసుకువచ్చిన 1987 యాక్ట్, డిపాజిటర్స్ ప్రొటెక్షన్ యాక్ట్, 1999 ఉంది. వీటన్నింటి క్రింద కేసులు నమోదు చేయడం జరుగుతోంది. తప్పు చేసిన వారిని వదిలేది లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇటువంటి సంస్థల గురించి ప్రజలను కూడా అప్రమత్తం చేస్తూ, పోలీస్ శాఖ కూడా అప్పుడప్పుడు ప్రకటనలు జారీచేయడం , ప్రెస్ ద్వారా తెలియజేయడం జరుగుతోంది. ఇది ఒక్క పోలీసుతోనే సమసిపోయే సమస్య కానే కాదు. ప్రజలలో కూడా అలాంటి అలవాట్లు లేకుండా చేయగలగాలి. ప్రజల ఆలోచనా విధానం కూడా మారేటట్లు ఉండాలి. 18 శాతం, 20 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నారని, డబ్బులు తేలికగా వస్తాయనే ఆశతో ముఖ్యంగా చిన్న, చిన్న వాళ్లు మోసపోతున్నారనే విషయాన్ని గమనించి, వారిలో అవేర్‌నెస్‌ను తీసుకురావలసిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా మనపై కూడా బాధ్యత ఉంది. అందరినీ అప్రమత్తం చేస్తూ, అందరిలో అవగాహనను సృష్టించే కార్యక్రమాన్ని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉ.10.50

అదే విధంగా ముఖ్య అతిథులుగా ప్రజా ప్రతినిధులను పిలుస్తూ ఉంటారు. అది సాధారణ ప్రక్రియ. ప్రజలలో అవగాహన తీసుకురావడంలో మనం కూడా భాగస్వాములమని తెలియజేస్తున్నాను. మతం పేరిట ఈ విధంగా జరగడం శోచనీయం. ప్రార్థనా మందిరాన్ని ఈ విధంగా వాడుకోవడం దురదృష్టకరం.

Coffin's లో డబ్బులు పెట్టడమనేది వింటే కూడా చాలా బాధాకరంగా ఉంది. ఇంత దిగజారిపోతారా అనిపిస్తుంది. గౌరవ సభ్యులందరూ ఇచ్చిన సూచనల మేరకు ఇంకా stringentగా చేసి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : బాధితుల మీద 18కేసులు ఉన్నాయి.

డా. జె. గీతారెడ్డి : బాధితుల మీద ఉన్న కేసులను తప్పకుండా ఎగ్జామిన్ చేయిస్తాము. నేను మీ అందరితో ఏకీభవిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ప్రజలలో నమ్మకం పొందడానికి ప్రభుత్వం వైపు నుండి proper credentials ensure చేయకుండా కొన్ని కార్యక్రమాలలో పాల్గొనవద్దని ప్రజాప్రతినిధులకు కూడా కొన్ని గైడ్‌లైన్స్ ఇవ్వాల్సిన అవసరమున్నది. ఐఎస్ఓ వెరిఫికేషన్ చేశారా లేదా అనేది మంత్రిగారు చెప్పలేదు. ఒకవేళ సర్టిఫికేట్ ఇచ్చి ఉంటే వారిమీద తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : గౌరవ మంత్రివర్యులు చెప్పినది నేను కాదనడం లేదు గానీ, this is the other side of the coin కొన్ని ప్రొడక్ట్స్‌ని మార్కెటింగ్ చేసేటప్పుడు ప్రపంచవ్యాప్తంగా రిటైల్ మార్కెట్‌కు సమాంతరంగా అద్భుతంగా పనిచేస్తున్నటువంటి డైరెక్ట్ మార్కెటింగ్ ఉన్నది. పార్లమెంట్‌లో కూడా దీనిమీద చట్టం తీసుకువస్తున్నారు. అదే విధంగా పశ్చిమ బెంగాల్‌లోను, గుజరాత్‌లోను కూడ చట్టం ఉంది. నెట్‌వర్కింగ్ విధానం గురించి నేను కొన్ని పుస్తకాలు చదివాను. ఉదాహరణకు అమెరికాలో డైరెక్ట్ మార్కెటింగ్ విధానం ఉన్నది. చైతన్య, నారాయణ వంటి విద్యాసంస్థలు వంటివి పేపర్లలో ప్రకటనలు ఇవ్వడం ద్వారా, అమీర్ పేటలో చూసినప్పుడు ఒకటి కొంటే రెండు ఉచితం అనేటటువంటి ప్రలోభాలతో రిటైల్ విధానంవల్ల డైరెక్ట్‌గా ప్రజలను దోచుకోవడం కంటే డైరెక్ట్ మార్కెటింగ్ విధానం ద్వారా నో ప్రాఫిట్ నో లాస్ అనేది అవలంబిస్తే బాగుంటుంది. కాబట్టి, అటువంటి విధానాలలో చేరిన వాళ్లమీద కేసులు పెట్టి మేనేజ్‌మెంట్ వారిని వదిలేయడం ఏ మాత్రం సరి కాదు. చేరిన సభ్యులమీద కేసులు పెట్టడానికి ఏ మాత్రం వీలు లేదు. ఒక వేళ ఎవరైనా మోసపోతే అసలు వాళ్లను వదిలేసి చేరిన వాళ్లను దోచుకుంటున్నారు. The other side of the coin అని ఎందుకంటున్నానంటే రిటైల్ మార్కెటింగ్‌కు అభిముఖంగా అభివృద్ధి చెందుతున్నటువంటి డైరెక్ట్ మార్కెటింగ్ విధానం ప్రపంచంలో బాగా వ్యాప్తి చెందుతోంది, భారతదేశంలో కూడా ఉన్నది. కొన్ని రాష్ట్రాల్లో చట్టాలు కూడా ఉన్నాయి. మన రాష్ట్రంలో కూడా Amway సంస్థ మీద కేసులు పెట్టారు. తరువాత ఎత్తివేశారు. తరువాత డైరెక్ట్ మార్కెటింగ్ విధానం మళ్లీ పుంజుకుంది. ప్రొడక్ట్స్ బాగుంటున్నాయి, పనిచేస్తున్నాయి కాబట్టి ఈ కోణం కూడా జోడించమని నేను కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి ః గౌరవ సభ్యులు శ్రీ ఎమ్.వి.ఎస్.శర్మగారు ఐఎస్ఓ గురించి అడిగారు, ప్రస్తుతం మా దగ్గర అందుకు సంబంధించి సమాచారం లేదు. తప్పకుండా ఆ సమాచారం తెప్పించుకుని తగు చర్యలు తీసుకుంటాము. స్విమ్స్ మూడు సార్లు మూడు ప్రాజెక్టులుగా, మూడు యూనిట్లుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ అయింది. శ్రీ జూపూడి ప్రభాకర రావు చెప్పినట్లు డైరెక్ట్ మార్కెటింగ్ విషయంలో ప్రత్యేకంగా డిబేట్ పెట్టుకుంటే బాగుంటుంది. ప్రస్తుతం ఇది ప్రశ్నోత్తరాల సమయం కాబట్టి ఉన్న సమయంలో ఈ వివరాలను చెప్పడం జరిగింది.

శ్రీ వై. శ్రీనివాసులు ః ఇటువంటి అక్రమాలకు పాల్పడినవారు ఎంతవారైనా సరే వారిమీద దర్యాప్తు జరిపించవలసిందిగా ఈ సభ తీర్మానం చేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

ప్రశ్న నెం. 6914 (84)

**నిర్మల్ భారత్ అభియాన్ పథకం**

సర్వశ్రీ జూపూడి ప్రభాకర రావు, డి. రాజేశ్వర రావు, పోతుల రామారావు ఎమ్.ఎల్.సిలు

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలో " నిర్మల్ భారత్ అభియాన్ " పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లను నిర్మించడంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు ః శ్రీ కె. జానారెడ్డి

అ మరియు ఆ) అట్టి సంఘటనలు ఏవీ ప్రభుత్వం దృష్టికి రాలేదు. అట్టి సంఘటనలు ఏవైనా నివేదించినపుడు, వాటిని విచారించి, తగిన చర్య తీసుకోవడమవుతున్నది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, ఇటీవల పేపర్లు చూసినా, టి.వి.లలో చూసినా కేంద్రమంత్రివర్యులు శ్రీ జైరాం రమేష్ గారు ఒక రివల్యూషనరీ స్టేట్‌మెంట్ ఇవ్వడమైనది. అదేమిటంటే " మీరు మీ ఇంట్లో పుట్టిన ఆడబిడ్డకు పెళ్లిచేయదల్చుకుంటే మీ అమ్మాయి వెడుతున్న ఇంటికి మరుగుదొడ్డి ఉందా లేదా అనేది చూసుకుని ఇవ్వండి అని ఒక ప్రకటన ఇచ్చారు." పెళ్లి చేసుకుని అత్తవారింటికి వెళ్లే అమ్మాయి నేను మరుగుదొడ్డి ఉంటేనే వెడతాను అని మరో ప్రకటనలో ఉన్నది. ఇది ఏ క్రమంలో ఆయన స్పందించి ఇచ్చారో తెలియదు గానీ, భారతదేశంలోని వాస్తవ పరిస్థితిని చూస్తే దాదాపు వంద కోట్లు జనాభా భారతదేశంలో ఉంటే యాభై కోట్లమందికి సెల్‌ఫోన్లు ఉన్నాయి. కానీ, 70కోట్ల కుటుంబాలలో కనీసం బాత్‌రూములు కూడా లేవు. అందరూ పెద్దలు, విజ్ఞులు. గ్రామాలలో గానీ, ఒక ఊరు నుండి మరో ఊరు ప్రయాణం చేస్తున్నప్పుడు గానీ గమనిస్తే రోడ్డుపక్కకు టాయిలెట్లకు వచ్చిన మహిళలు కార్లు వస్తుంటే లేచి నిలబడడం వంటి సంఘటనలు చాలా బాధాకరమైన అంశం. అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కడా కూడా ఇటువంటి పరిస్థితులు లేవు. మంత్రిగారు చెప్పినట్లు రాష్ట్ర వ్యాప్తంగా అవకతవకలు జరిగాయో లేదో నాకు తెలియదు కానీ, సి.ఐ.డి. వారు కరీంనగర్ జిల్లాలో దర్యాప్తు చేయిస్తే మద్యం సిండికేట్ల వ్యవహారంలో ఏ విధంగా పోలీసులు, రాజకీయ నాయకులు, దళారులు కుమ్మక్కయ్యారో ఇక్కడ కూడా అదే విధంగా జరిగిందని తెలిసింది. పంచాయతీరాజ్‌లో ఉన్నటువంటి వాటర్ వర్క్స్ వారు, ఎమ్‌పిడివోలు కుమ్మక్కయి 1/4 వంతు వేరే వ్యక్తుల పేర్లు పెట్టి కొన్ని కోట్ల రూపాయలను దుర్వినియోగం చేసినట్లు వార్తాపత్రికలలో వచ్చింది.

11.00a.m.

నేను ఈ క్వశ్చన్ వేయడానికి బేస్ ఆ ప్రకటనే కారణం . దీని మీద సిఐడి వాళ్లు ఎంక్వైరీ చేశారు, అక్కడ ఉన్నటువంటి ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేశారు. మద్యంలో జరిగిన కుంభకోణం లాగానే ఈ బాతురూముల నిర్మాణంలో కూడా జరిగిందని వాళ్లు పోల్చి చెప్పారు. ఇది హేయమైన చర్య . మరుగుదొడ్లు లేని వాళ్లందరూ కూడా పేద వాళ్లే . మిగిలిన వారికి ఎక్కడైనా టాయిలెట్స్ వుంటాయి గానీ పేద వాళ్లకు లేవు. సెంట్రల్ మినిష్టర్ కూడా ఫీల్ అయి ఒక రెవల్యూషనరీ స్టేటుమెంటు ఇచ్చిన నేపథ్యంలో, కరీంనగర్‌లో జరిగిన ప్రత్యేకమైన ఎంక్వైరీ మీద ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? ఇలాంటివి జరగకుండా చేయ మని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ఇది మహిళలకు చాలా ఇబ్బందికరంగా ఉన్న మాట వాస్తవం. దశాబ్దాల కాలంగా ప్రభుత్వాలు మారినా, ఎంత నాగరికత పెరిగినా కూడా మహిళలు అనా రోగ్యం పాలు కావడానికి, కిడ్నీ జబ్బులు రావడానికి చాలా వరకు కారణం ఇదే. మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో మోషన్ ఆపుకోవడం, యూరిన్ ఆపుకోవడం చేస్తున్నారు. పంచాయతీ, మున్సిపల్

స్కూల్స్‌లో టాయిలెట్స్ సౌకర్యం లేకపోవడంతో ఆడపిల్లలు ప్యాస్‌కు వెళ్లరు. ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత ప్యాస్‌కు వెళతారు. మగపిల్లలైతే బయటకు వెళ్లి గ్రౌండులో పోస్తారు. గ్రామీణ ప్రాంతాలలో వుండే పాఠశాలల్లో బోర్లు ఉండవు, నీటి సౌకర్యం ఉండదు. పేద వాళ్లకు సంబంధించి హౌసింగ్ స్కీమును అమలు చేస్తున్నారు. ఇది వరకు ఇళ్లను ఊరి బయట కట్టేవాళ్లు, అయితే ఊరి బయట కాదు ఊరి దగ్గరే కట్టాలని నిర్ణయించారు, సంతోషం . కానీ ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి సౌకర్యం అన్నది అదనంగా బోనస్‌గా ప్రభుత్వం వాళ్లకు ఇవ్వవలసిన అవసరం ఉంది. మరుగుదొడ్లు లేకపోవడం వల్ల పొద్దున వెళ్లే అలవాటు ఉండే వాళ్లు వెళ్లలేరు. రాత్రిపూట మనం ఏదైనా పల్లెటూరి నుంచి కారులో వెళుతుంటే, ఆ కారు లైటు వెలుగు పడినపుడు ఆడవాళ్లు చెంబులు పట్టుకుని లేచి నిలబడుతున్నారు. ఇది దురదృష్టకరమైన పరిస్థితి. దాని మూలంగా పెద్ద పేగుల్లో పుండ్లు పడడం, అల్సర్స్ రావడం, అపెండిసైటిస్ రావడం, పెద్ద ఆపరేషన్లు చేయించుకోవడం, కిడ్నీలు దెబ్బతినడం, ఈవిధంగా రకరకాల వ్యాధులు రావడానికి కారణం అవుతోంది. గ్రామీణ ప్రాంతాలలో నడిచే రోడ్డు మీద, ఊరికి దగ్గర్లోనే కూర్చుంటారు కాబట్టి అది శుభ్రం చేసే వాళ్లు లేక రోడ్ల ప్రక్కన, ఇళ్ల ప్రక్కన భయంకరమైన వాసన వస్తోంది. వర్షాకాలమైతే మరీ ఇబ్బంది. నిత్యమూ కాలకృత్యాలు తీర్చుకునే మనకు ఇబ్బంది లేదు గానీ ఆ పేద జనాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే బాధ కలుగుతోంది. ఏ ఓట్లు వేస్తైతే ప్రభుత్వాలను తీసుకొస్తున్నారో , ఏ ప్రజానీకమైతే ఇబ్బందులు పడుతున్నారో వాళ్ల కోసం, మున్సిపల్ శాఖా మంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి, మరుగుదొడ్డి సౌకర్యం ప్రతి ఇంటికీ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వరరావు (నామినేటెడ్) : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో .. రాష్ట్రం మొత్తంలో .. అన్నారు. రాష్ట్ర మొత్తంలో కాదు కానీ అక్కడక్కడ జరిగినట్లు ఆధారాలున్నాయి, వాటి మీద ఎంక్వైరీ చేయాలి. పేదవాళ్లు బాతురూములు కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు, వాళ్లు ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి వారికి వాస్తవంగా లబ్ధి చేకూర్చవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు సరిపోవడం లేదు, 65శాతం 70శాతం పనికి మాత్రమే సరిపోతున్నాయి కాబట్టి ఆ నిధులను పెంచి ఇస్తే వాళ్లు కట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షా, ఆ ఎమౌంటును పెంచాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ కె. నాగేశ్వర్: అధ్యక్షా, 2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో మరుగుదొడ్లున్న ఇళ్ల కన్నా టివి లున్న ఇళ్లు ఎక్కువ . టివి లున్న ఇళ్ల కన్నా మొబైల్ ఫోన్లున్న ఇళ్లు ఎక్కువ. దీనికున్న structural problems ను ప్రభుత్వం గుర్తించాలి. మొదటి సమస్య – మరుగుదొడ్లు కట్టడానికి ఇస్తున్న ఎమౌంటు, సబ్సిడీ సరిపోదు. రెండోది – సెప్టిక్ ట్యాంకు క్లీన్ చేయడానికి అవకాశం ఉండదు, లేనపుడు ఎలా కట్టుకుంటారు? మూడు – నీళ్లుండవు. నీళ్లు లేకుండా ఇంట్లో మరుగుదొడ్లు కట్టుకోండని మనం ఉపన్యాసాలు చేస్తే కడతారా? నీటి సదుపాయం లేనపుడు ఇళ్లల్లో మరుగుదొడ్లు కట్టరు. ఉన్న కాస్త స్థలం

ఇంటి నిర్మాణానికి సరిపోతుంది. వాళ్లకుండే అతి తక్కువ స్థలంలో ఇళ్లు కట్టుకోకుండా, వాటర్ లేకుండా మరుగుదొడ్లు కట్టడం సాధ్యం కాదు. నాలుగు – ఇటీవల సులభ్ కాంప్లెక్స్ వాళ్లు ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇంట్లో మరుగుదొడ్లు కట్టడమన్నది ఒక అనాచారమనే నమ్మకం కూడా చాలా మంది ప్రజల్లో వుంది. ఇటువంటి structural deficiencies ని తొలగించకుండా మనం ఆ పథకాన్ని అమలు చేయలేం, ఆ పథకంలో అవకతవకలను నివారించలేం . ఈ వైపుగా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ బచ్చల పుల్లయ్య (కడప, అనంతపూర్, కర్నూల్) ః అధ్యక్షా, ప్రభుత్వ విధానం ప్రకారం పబ్లిక్‌గా మరుగుదొడ్లు ఉండకూడదు. ఖచ్చితంగా ఎవరింట్లో వాళ్ల మరుగుదొడ్లు ఉండాలన్నది ప్రభుత్వ విధానంగా వుంది. కడప జిల్లాలో గోపవరం అనే ఒక గ్రామం ఉంది. ఆ గ్రామానికి నేను సర్పంచ్‌గా ఉన్నపుడు – పబ్లిక్‌గా మరుగుదొడ్లు ఉండకూడదనే ప్రభుత్వ పాలసీ వుంది కాబట్టి దానికి అనుగుణంగా మేము అక్కడ వున్న పబ్లిక్ మరుగుదొడ్లను సడెన్‌గా పడగొట్టాం, as a Sarpanch గా ఆ పని చేయించడం జరిగింది. ఇళ్లల్లో మాకు మరుగుదొడ్లు లేవు, మేము ఎక్కడి పోవాలంటూ ప్రజలు మాదగ్గరకు వచ్చారు. అప్పుడు మేము కలెక్టర్ గారిని, ఎండిఓ గారిని అడిగితే – మీరు అప్లై చేయండి, ఎవరెవరికి మరుగుదొడ్లు అవసరం వున్నాయో వారందరికీ ఖచ్చితంగా శాంక్షన్ చేస్తామని వాళ్లు చెప్పడం జరిగింది. కొంత మంది ప్రజల తరపున మేము అప్లికేషన్స్ ఇస్తే, ఆల్‌రెడీ ఆ ఇళ్లకు మరుగుదొడ్లు శాంక్షన్ చేశారు, అక్కడ మరుగుదొడ్లున్నాయి, అక్కడ మళ్లీ ఇవ్వడానికి వీలు లేదని చెప్పారు. అక్కడ శాంక్షనైతే చేశారు కానీ ఇళ్లల్లో మరుగుదొడ్లు లేవు. అంటే ఎవరెవరో మధ్య దళారీలు వచ్చి ఇళ్లు గల వారి పేర్లతో అప్లై చేయడం, అవి శాంక్షన్ కావడం జరిగిందే గానీ యాక్చువల్‌గా అక్కడ మరుగుదొడ్లు లేవనే విషయం వాస్తవం . మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చేదేమంటే, ఇలాంటి అవకతవకలున్నాయి కాబట్టి వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి లక్ష్మీ శివకుమారి అంగూరి (నామినేటెడ్) ః అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో, మంత్రి మండలితో సహా అందరూ కలిసి ఒక చక్కటి నిర్ణయం తీసుకున్నారు. మహిళల ఆత్మాభిమానం దెబ్బతినకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఒక్కరికి మరుగుదొడ్లు శాంక్షన్ చేసిన విషయం వాస్తవం . ఈ మరుగుదొడ్లు కట్టుకునే విధి విధానాలలో మహిళలకు మహిళలే ప్రోత్సహించుకుని, మహిళలే గాకుండా డిపార్టుమెంట్ల ద్వారా కూడా ప్రతి ఊరిలో ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన తీసుకరావడమనే ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందనే విషయాన్ని నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. ఇంతకు ముందు మరుగుదొడ్ల గురించి మహిళలకు తెలిసేది కాదు. మహిళల ఆత్మాభిమానం దెబ్బతినకూడదని, ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, ఇవి కట్టుకోవడానికి మనం ఇచ్చే రూ.10వేలను చక్కగా వినియోగించుకోవడంలో ప్రజలు ముందున్నారు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః క్వశ్చన్ అవర్‌లో అనుబంధ ప్రశ్నలు వేయాలి గానీ ఉపన్యాసాలు చేయడం భావ్యం కాదు.

శ్రీమతి లక్ష్మీ శివకుమారి అంగూరిః ఉపన్యాసాలు చేయడం కాదు అధ్యక్షా, ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తున్నాను. ఒక సెంటు స్థలంలో ఇంటితోబాటు మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంకు కట్టుకోవడం వీలు కాదు, ఆ స్థలం సరిపోదు. చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. సెప్టిక్ ట్యాంకు ఎత్తు, వెడల్పులు పెంచి కట్టుకునేలా సూచనలు చేస్తే బాగుంటుందని ఈ సభాముఖంగా కోరుతున్నాను.

11.10

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలు జరుగుతున్న మాట వాస్తవమేనా అనేది ప్రశ్న. అటువంటి అవకతవకలు ఎందుకు జరుగుతున్నాయంటే, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ సరిపోవడం లేదు. కాబట్టి దానిని పెంచే ఆలోచన మంత్రిగారికి ఉన్నదా, లేదా అనే విషయాన్ని స్పష్టం చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ల: అధ్యక్షా, ఒక యూనిట్‌కు రూ. 9,200 లు మాత్రమే ఇస్తున్నారు. గతంలో మండలానికి మూడు గ్రామాల చొప్పున ఈ పథకం కోసం ఎంపిక చేయడం జరిగింది. కానీ, ఈ పథకం అన్ని గ్రామాలకు వర్తిస్తుందని పత్రికలలో ప్రచురించడం జరిగింది. క్రింది స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకాన్ని ఇంకా సరిగా అమలు చేయడం లేదు. గౌరవసభ్యులు చెప్పినట్లు, నేడు కనీసం రూ. 25 వేలు లేనిదే ఒక మరుగుదొడ్డి, స్నానాలగది కట్టుకోలేని పరిస్థితి గ్రామాలలో ఉంది కాబట్టే చాలామంది ముందుకు రావడం లేదు కనుక ఆ సబ్సిడీ మొత్తాన్ని పెంచే ఆలోచన గురించి తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా, కరీంనగర్‌లో జరిగిన అవకతవకలు పత్రికలలో చూసిన విషయాన్ని గౌరవసభ్యులు తెలియజేశారు. ఆ విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదు. ఆ న్యూస్ ఐటమ్‌ను తెప్పించుకుని కరీంనగర్‌లో అవకతవకలు జరిగి ఉంటే వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను. ముఖ్యంగా, కరీంనగర్‌లో గత సంవత్సరం చాలా ఎక్కువగా సుమారు 60 వేలకు పైగా మరుగుదొడ్లను మంజూరు చేశాము. ఏదైనా అవకతవకలు ఉంటే వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాము. కడపలో జరిగిన అవకతవకలలో కొంత వాస్తవం ఉంది. గతంలో ఈ పథకం ద్వారా ఒక మరుగుదొడ్డికి సుమారు రూ. 3,000 నుంచి రూ. 3,500 లు వరకూ ఇవ్వడం జరిగింది. మరుగుదొడ్డి మంజూరై సగం

పని పూర్తి చేసిన తర్వాత, మిగిలిన పనిని కొంత డబ్బుతో  పూర్తి చేసుకోలేక అవన్నీ శిథిలమయ్యాయి. వాస్తవానికి డబ్బు ఖర్చయింది కాని,  అక్కడ మరుగుదొడ్డి కూడా లేదు.  ప్రభుత్వం ఈ పరిస్థితిని గమనించి ఒక యూనిట్ కాస్ట్ రూ. 3,500 లు నుంచి రూ. 10 వేల వరకూ పెంచి, రూ. 9,100 లు సబ్సిడీ, రూ. 900 లు మాత్రమే  లబ్దిదారుడు వెచ్చించి నిర్మాణం చేసుకునే విధంగా ఆరు నెలల క్రితం కేంద్రప్రభుత్వంతో ఒప్పించి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం  తీసుకున్నది.  గతంలో ఉన్న సబ్సిడీ మొత్తాన్ని రూ. 10 వేలకు పెంచిన విషయాన్ని గౌరవసభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు డా. కె. నాగేశ్వర్‌గారు చెప్పినట్లు, స్థలం మరియు నీరు కూడా చాలా అత్యవసరమైనటువంటి విషయాలు. ఈ అవసరాలన్నింటినీ మేము గమనిస్తున్నాము. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను  లబ్దిదారులు కూడా  కొంత భాగాన్ని పంచుకుని వాటిని ఉపయోగించుకోవడం అవసరం.  ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకున్న తర్వాత ఆ సబ్సిడీని ఇంకా పెంచడానికి ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యుల సూచనలను, అవకతవకల విషయంలో  ఫిర్యాదులను వెంటనే స్వీకరించి ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  గౌరవశాసనసభ్యులు, శాసనపరిషత్ సభ్యుల సూపర్‌విజన్‌లో ప్రతి ఒక్కరూ ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని లబ్దిదారులను ప్రోత్సహించడం, ఇతర దాతల నుంచి సేకరించిన మొత్తాన్ని కలిపి ఈ పథకం అమలు కోసం సహకరించాలని గౌరవ సభ్యులను  తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ల:   అధ్యక్షా, ఆ సబ్సిడీ మొత్తాన్ని రూ. 25 వేలు చేస్తే  ఇంకా బాగుంటుంది.

శ్రీ కె. జానారెడ్డి:  ఆ సబ్సిడీ  మొత్తాన్ని పెంచాలనే గౌరవ సభ్యుల సూచనను ప్రభుత్వం తప్పకుండా  పరిశీలిస్తుంది.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి:  అధ్యక్షా, రూ. 10 వేలు ఒక యూనిట్ కాస్ట్ ఉండడం వల్ల సరైన నిర్మాణాలు జరగడం లేదు. అవకతవకలు జరుగుతున్నాయి. వాటిని సరిదిద్దే విధంగా ఆ యూనిట్ కాస్ట్‌ను పెంచమని తమరి ద్వారా  కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:  అధ్యక్షా, సంవత్సరం క్రితం వరకూ రూ. 3,500 లుగా ఉన్న యూనిట్ కాస్ట్‌ను ఈ సంవత్సరంలోనే రూ. 10 వేలకు పెంచాము. సంవత్సరం పూర్తికాకుండానే  మళ్లీ ఆ యూనిట్ కాస్ట్‌ను పెంచమని గౌరవ సభ్యులు సూచిస్తున్నారు. దానిని దృష్టిలో ఉంచుకుంటాము. కానీ, ఉచితంగా ఇస్తున్న రూ.10 వేల  మొత్తానికి  మరో రూ. 2 వేలు కలిపి  లబ్దిదారులు  నిర్మాణం  చేసుకుంటే సబబుగా

ఉంటుంది. ఆ విషయాన్ని ప్రోత్సహించండి. భవిష్యత్తులో ఇంకా పెంచే విషయాన్ని ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది. సభ్యులంతా ఒక్కొక్క గ్రామాన్ని ఏదో విధంగా దత్తత తీసుకుంటే చాలా బాగుంటుంది.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అధ్యక్షా, బయో మాస్ టెక్నాలజీని కేంద్రప్రభుత్వం బస్సులలో, రైళ్లలో ఏర్పాటు చేస్తోంది. దానివల్ల ఏదైనా ఉపయోగం ఉందేమో పరిశీలించినట్లయితే తక్కువ ఖర్చుతో ఎక్కువ మరుగుదొడ్లను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీమతి పమిడి శమంతకమణి (అసెంబ్లీ): అధ్యక్షా, సబ్సిడీని రూ. 10 వేలకు పెంచామని గౌరవ మంత్రిగారు చెప్పారు. కానీ, సిమెంటు ధర, స్టీలు ధర పెరగలేదా? ఏదో ఉచితంగా ఇచ్చినట్లు మాట్లాడుతున్నారు. సిమెంటు, స్టీలు ధరలను విపరీతంగా పెంచితే, గ్రామస్థులు ఏ విధంగా భరిస్తారు? ఆ సబ్సిడీ మొత్తాన్ని రూ. 20 వేలకు పెంచాలి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ఉచితంగా ఇస్తున్నట్లు మాట్లాడుతున్నారని అన్నారు. నిజంగానే ఈ సబ్సిడీ మొత్తాన్ని ఉచితంగానే ఇస్తున్నామని గౌరవ సభ్యురాలికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, నేడు అన్ని పాఠశాలల్లో బాలికల సంఖ్య బాగా పెరిగింది. మహిళా ఉపాధ్యాయుల సంఖ్య కూడా పెరిగింది. మరుగుదొడ్ల నిర్మాణం చేస్తున్నాము. కానీ, నీటి సరఫరా మాత్రం లేదు. బోర్లు, మోటర్ల ద్వారా నిరంతరాయంగా నీటి సరఫరాను చేసి, అన్ని పాఠశాలల్లో నీరు, పారిశుధ్య వసతులు కల్పించితే బాలికల ఆరోగ్యాన్ని కాపాడగలమని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**11.20 AM.**

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా అన్నీ పాఠశాలల్లో గత సంవత్సరం నుండి తప్పనిసరిగా బోర్‌వెల్ వేసిన తరువాతనే, వాటర్ సప్లై ఉన్నదని నిర్ధారించుకున్న తరువాతనే టాయ్‌లెట్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోంది.

## దేవాదుల ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం.6774 (85) శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) దేవాదుల ఎత్తిపోతల పథకం క్రింద పిల్ల కాలువలన్నింటిని ఎప్పటి లోగా పూర్తి చేయడమవుతుందిః

ఆ) కొమ్మల్ల, రఘునాథ్‌పల్లి, అశ్రాపల్లికి చెందిన భూములకు వర్తింపు అయ్యే అశ్రాపల్లి బ్యాలెన్సింగు
రిజర్వాయరు పనులు, ఇతర పిల్ల కాలువల పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది?

గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పి.సుదర్శన్ రెడ్డి)ః

అ) దేవాదుల ఎత్తిపోతల పథకం క్రింద ఎటువంటి పిల్ల కాలువల పనిని ప్రతిపాదించలేదు. అయితే
పిల్ల కాలువల పనులన్నింటిని ఒకటవ దశ క్రింద 2013 డిసెంబరు , వరకు రెండవ దశ క్రింద
2014 జూలై, వరకు మూడవదశ క్రింద 2014 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని కార్యక్రమాన్ని
రూపొందించడమయింది.

ఆ) అశ్వారావుపల్లి బ్యాలెన్సింగు రిజర్వాయరును 2010 సంవత్సరంలో పూర్తి చేయడమయింది.
2011-12 నుండి నీటిని భద్రపరచడమయింది.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ః అధ్యక్షా, దురదృష్టవశాత్తూ పరిస్థితి ఎలా మారిపోయిందంటే, దేవాదుల ప్రాజెక్టు క్రింద అశ్వారావుపల్లిలో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉంది. రిజర్వాయర్ కట్టకముందు అశ్వారావుపల్లిలో ట్యాంక్ ఉండేది, గతంలో ఆ ట్యాంక్‌లో చేతికి అందేంతలో నీళ్లు ఉండేవి. కానీ రిజర్వాయర్ నిర్మించిన తరువాత మొత్తం నీరు ఎండిపోయింది, ఇది విచిత్రంగా ఉంది. నేను ఆ ప్రాంతంలో పర్యటించిన సందర్భంలో ఆప్రాంత ప్రజలు ఈ విషయం నా దృష్టికి తీసుకు వచ్చారు. నేను మంత్రి గారిని అడుగుతున్నాను. అశ్వారావుపల్లి, కొమ్మల, రఘునాథ్‌పల్లి ప్రాంతంలో నీటిబావులు ఎండిపోయిన విషయం వాస్తవమా కాదా ఎంక్వైరీ చేయండి. గత సంవత్సరం క్రితమే ఈ విషయమై నేను స్వయంగా దరఖాస్తు కూడా ఇవ్వడం జరిగింది. మీ ఆఫీసర్స్‌కు ఎండార్స్ చేశారు. I don't think anybody has gone there. దయచేసి ఆధరఖాస్తు మేరకు మీరు ఎంక్వారీ చేయించండి. అక్కడ బావులు ఎండిపోయిన మాట వాస్తమైతే రైతులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి.

నా స్పెసిఫిక్ రిక్వెస్ట్ ఏమిటంటే అశ్వరావుపల్ల, కొమ్మల్ల గ్రామాల్లో ఉన్నటువంటి బోర్లు, బావులు ఎండిపోయిన మాట వాస్తమైనట్లైతే ఆప్రాంత రైతులను మీరు ఏ రకంగా ఆదుకోగలరు? దయచేసి మీరు సమాధానం చెప్పవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః అధ్యక్షా , దిలీప్‌కుమార్ గారు మాట్లాడినట్లు దేవాదుల పనులు సంవత్సరాల తరబడి నడుస్తూనే ఉన్నాయి. ఒక్క ఎకరానికి కూడా నీరు అందినట్లు దాఖలాలు లేవు. దేవాదుల పనులలో నాణ్యతా ప్రమాణాలు కూడా లేనందు వలన గతంలో ఉన్న దానికన్నా మరమ్మత్తులు చేసిన తరువాత ఆ కొద్దిపాటి నీరు కూడా అందే సౌకర్యం లేకుండా ఉంది. జనగామ నియోజకవర్గంలో కానీ ఘన్‌పూర్ నియోజకవర్గంలో కానీ ఈరోజు కనీసం త్రాగునీరు కూడా లేదు. ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా నీరు సప్లై చేయాల్సిన పరిస్థితి వస్తోంది. అంతటా వర్షాలు పడుతున్నాయి కానీ జనగాం నియోజకవర్గంల వర్షాలు పడడం లేదు. రాజలింగం గారు, మంత్రి పొన్నాల లక్ష్మయ్య గారు కూడా ఇక్కడే ఉన్నారు. దారుణం ఏమిటంటే బోర్లన్ని ఎండిపోయినవి, ఎక్కడా మంచినీళ్లు లేవు. తక్షణమే ఆయొక్క పనులను చేయవల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి ( వరంగల్, ఖమ్మం, నల్గొండ) ః అధ్యక్షా గౌరవ సభ్యులు దిలీప్‌కుమార్ గారు మాట్లాడుతూ రిజర్వాయర్ వచ్చిన తరువాత నీటి బావులు ఎండిపోయినవని అంటున్నారు. భూగర్భజల శాఖాధికారులను పంపించి వారితో ఆయా ప్రాంతాల్లో తప్పకుండా సర్వే చేయించడం జరుగుతుంది.

మొదటి దశగా ఆ ప్రాజెక్టు క్రింద మొత్తం 73వేల ఎకరాల ఆయకట్టు ఉంటే ఇప్పటివరకు 64 వేల ఎకరాలకు నీరు అందించే ఏర్పాట్లు చేశాం. అదేవిధంగా రెండవ దశ క్రింద 1.లక్ష ఎకరాలు ఉండగా 40 వేల ఎకరాలకు గాను కేవలం నాలుగు వేల ఎకరాలకు ఇచ్చాము. డిసెంబర్ 30వ తేదీ వరకు 40 వేలు, మరియు జూన్ 14వ తేదీ నాటికి 64 వేల ఎకరాలకు ఎట్టి పరిస్థితుల్లోను నీరు అందించేందుకుగాను పనులు ప్రారంభిస్తున్నాము. తప్పనిసరిగా పూర్తి చేస్తాము.

## ఎస్.హెచ్.జిలకు " వడ్డీలేని ఋణాలు" పథకం

ప్రశ్న నెంబరు : 6980 (87)

శ్రీమతి బలశాలి ఇందిర, శ్రీమతి, అంగూరి శివకుమారి గారు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ఇందిరక్రాంతి పథం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

అ) రాష్ట్రంలో స్వయం సహాయక బృందాల కోసం ప్రభుత్వం వడ్డీలేని రుణాలు పథకాన్ని అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ ) అయితే, లబ్దిదారుల సంఖ్యతోపాటు అందుకు గల కారణాలేమిటి ?

గౌరవనీయులైన ఇందిరాక్రాంతిపథం, మహిళాభ్యుదయం, శిశుసంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి (శీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి):

అ ) అవునండి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2012, జనవరి 1వ తేదీ నుండి వడ్డీలేని రుణాలు పథకాన్ని అమలు చేస్తున్నది.

ఆ) వడ్డీలేని రుణాల క్రింద ఎస్.హెచ్.జి బ్యాంక్ రుణాలపై అయ్యే మొత్తం వడ్డీని ప్రభుత్వం భరిస్తున్నది. దీని క్రింద, ఎస్హెచ్జిలు అసలు మొత్తాన్ని మాత్రమే చెల్లిస్తాయి. దానిని ఇఎంఐలోని ఎస్హెచ్జి వాటాగా పిలువబడుతుంది మిగిలిన ఇఎంఐ (వడ్డీభాగం ) మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా ఎస్హెచ్జిల రుణ ఖాతాలకు జమచేస్తున్నది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటినుండి ఎస్హెచ్జిలకు వడ్డీలేని రుణాల చెల్లింపును తెలిపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

పట్టిక

కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుండి ఎస్‌హెచ్‌జిలకు వడ్డీలేని రుణాలు చెల్లింపు అంశానికి సంబంధించి శ్రీమతి బాలశాలి ఇందిర, మరో శాసనపరిషత్తు సభ్యులు అడిగిన ప్రశ్న నెం.6980లోని "బి" ఖండానికి సమాధానం.

2012, జనవరి నుండి 2013, మార్చి వరకు విఎల్ఆర్ ప్రగతి

| నెల | ఎస్‌హెచ్‌జిల సంఖ్య | విఎల్ఆర్ మొత్తం | |
|---|---|---|---|
| జనవరి, 2012 | 589110 | 79.19 | చెల్లించదగినది |
| ఫిబ్రవరి, 2012 | 576818 | 80.02 | చెల్లించదగినది |
| మార్చి, 2012 | 597272 | 83.40 | చెల్లించదగినది |
| ఏప్రిల్, 2012 | 594796 | 89.21 | చెల్లించదగినది |
| మే, 2012 | 597130 | 90.03 | చెల్లించదగినది |
| జూన్, 2012 | 592066 | 89.38 | చెల్లించదగినది |
| **మొత్తం** | | **511.23** | |
| జూలై, 2012 | 537727 | 55.73 | చెల్లించినవి |
| ఆగష్టు, 2012 | 542689 | 60.27 | చెల్లించినవి |
| సెప్టెంబరు, 2012 | 549390 | 63.46 | చెల్లించినవి |
| అక్టోబరు, 2012 | 552370 | 67.78 | చెల్లించినవి |
| నవంబరు, 2012 | 557744 | 71.72 | చెల్లించినవి |
| డిసెంబరు, 2012 | 567885 | 76.20 | చెల్లించినవి |
| జనవరి, 2013 | 587112 | 83.62 | చెల్లించినవి |
| ఫిబ్రవరి, 2013 | 588773 | 89.46 | చెల్లించినవి |
| మార్చి, 2013 | 594156 | 88.98 | చెల్లించినవి |
| **మొత్తం** | | **656.83** | |

వి. సునీతా లక్ష్మారెడ్డి,
ఇందిరాక్రాంతిపథం, పింఛన్లు, స్వయంసహాయక బృందాలు,
మహిళాభ్యుదయం, వికలాంగుల సంక్షేమం, బాలనేరస్థుల సంక్షేమ శాఖ మంత్రి.

శ్రీమతి బి.ఇందిర (నామినేటెడ్) : అధ్యక్షా ఈ రోజున మన ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డి గారు రాష్ట్రంలో ప్రతిమహిళా లక్షాధికారి కావాలనే మంచి ఉద్దేశ్యంతో మహిళలయొక్క సాధికారతను బలపరచే విధంగా చేపట్టిన వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని .

(ఈ దశలో తెలుగుదేశం సభ్యుల వైపు నుంచి అంతరాయం )

మహిళలుగా మేము స్వయంగా అనుభవిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు గురించి ముఖ్యమంత్రిగారికి సభాపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకోవడం అనేది మామూలు విషయం.

అయితే ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరం సెల్ఫ్‌హెల్ప్‌గ్రూప్స్‌కు రూ.11 వేల కోట్లు నుండి రూ.16 వేల కోట్లు వరకు రుణాలిచ్చేందుకు కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగింది. అలాగే వారు చేస్తున్నటువంటి కార్యక్రమాల అమలులో అధికారులకు గ్రూప్స్‌కు మధ్య కొంత మేరకు జాప్యం ఏర్పడి ఈ ప్రతిఫలాలు సరైన దామాషాల్లో సరైన విధానంలో వారికి చేరడంలో కొంతమేరకు గ్యాప్స్ ఏర్పడుతున్నాయి కాబట్టి, ఈ గ్రూప్స్‌ల్లో కూడా వడ్డీలేని రుణాలను కూడా తిరిగి సకాలంలో చెల్లించుటకు గాను సరైన అవగాహన లేకపోవడంతో వడ్డీలేని రుణం అని చెబుతూ,బ్యాంకులు వడ్డీ వసూలుచేస్తున్నారు అనే అపోహలు వచ్చి కొంతమేరకు ఒడిదుడుకులు ఏర్పడుతున్నాయి. కనుక వీటన్నింటినీ నివృత్తి చేయుటకు ప్రభుత్వానికి మరియు బెనిఫిషరీకి మధ్య సరైన మెకానిజం లేదా సమన్వయ కర్తను ఏర్పాటు చేసి ఈ పథకాలు విజయవంతం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే ఈ సహాయాన్ని పొందుతున్న మహిళలు తరుపున ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

11.30am

డా.ఎం. గేయానంద్ ః అధ్యక్షా, వడ్డీ లేని ఋణాలు పూర్తిగా లబ్ధిదారులకు అందినట్లుగా గౌరవ మంత్రివర్యులు ఇచ్చినటువంటి జవాబులో ఉంది. కాని అనంతపురం మున్సిపాల్టీలో గత ఒకటిన్నర సంవత్సరంగా బ్యాంకులు, ఆన్‌లైన్‌కు సంబంధించిన వంటి అనేకమైన సమస్యలు వచ్చి లబ్ధిదారులకు ఒకటిన్నర సంవత్సరంగా ఈ పథకం యొక్క ప్రయోజనాలు చేరడం లేదు. దీనికి కారణం, ఎవరైతే ఆన్‌లైన్ కోసం ఏజెన్సీనీ పెట్టారో వారు ఒక నెల రోజులు పని చేసి తరవాత ఇక మేము పని చేయలేమని చెప్పడమే. ఆ విధంగా చెప్పడంతో ఇంకో ఏజెన్సీని మార్చారు. ఈ విధంగా ఒకటిన్నర సంవత్సరంగా వడ్డీలేని రుణాల పథకం అమలు అనంతపురం పట్టణంలో జరగడం లేదు. దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయలు ఫ్రీజ్ అయిందని చెబుతున్నారు. ఒకటిన్నర సంవత్సరం నుండి అమలు జరగకుండా ఉంటే, ప్రభుత్వం నుండి ఎటువంటి చర్యలున్నాయో? తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమని ః అధ్యక్షా, వడ్డీలేని ఋణాలు అంటున్నారు. రాష్ట్రంలో వడ్డీలేని ఋణాల క్రింద ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది? మహిళల అందరినీ లక్షాధికారులను చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎంతమంది మహిళలు లక్షాధికారులు అయ్యారు? ఎంతమంది మహిళలు భిక్షాధికారులు అయ్యారు? స్వయం సహాయక సంఘాలు పొదుపు చేసుకున్న మాట వాస్తవమా, కాదా? పొదుపు చేసుకున్న డబ్బును తిరిగి వారికి ఋణాలు ఇవ్వడం వాస్తవం అవునా? కాదా తెలియజేయండి.

శ్రీమతి లక్ష్మీ శివకుమారి అంగూరి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. ఏంటంటే, తెలుగుదేశం హయాంలో భిక్షాధికారులు, కాంగ్రెస్ హయాంలో లక్షాధికారులయ్యారు. గౌరవ మంత్రివర్యులు చెప్పినట్టుగా వడ్డీలేని ఋణాలు ప్రజలు తీసుకోవడం అనేది నూటికి నూరుపాళ్లు వాస్తవం. కాని సభ్యుల దగ్గర నుండి వసూలు చేసే విధానంలో బ్యాంకు వారు కొంచెం అశ్రద్ధ చేస్తున్నారు. లోను ఇచ్చేటప్పుడు, ఇచ్చేటువంటి తేదీకే గ్రౌండింగ్ అయిపోతుందని ఆ తేదీ వ్రాసుకొని లోను అకౌంటులో వేస్తున్నారు. కాని లోను అకౌంటు సభ్యులకు ఇవ్వడం లేదు. రెండు మాసాల తరవాత సభ్యులకు ఇవ్వడమనేది కొన్ని బ్యాంకులు చేస్తున్నటువంటి పని. దయచేసి బ్యాంకుల వారితో మాట్లాడి ఈ లోటుపాట్లు లేకుండా చేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డి (అసెంబ్లీ) ః అధ్యక్షా, శ్రీమతి బలశాలి ఇందిరా గారు మాట్లాడుతూ, ఇంప్లిమెంటేషన్‌లో కొన్ని గ్యాప్స్ ఉన్నాయని చెప్పడం జరుగుతోంది. ఏదైనా ఒక పథకం మొదలు పెట్టినప్పుడు దానిని ఇంప్లిమెంటేషన్ చేసే క్రమంలో కొన్ని గ్యాప్స్ వస్తాయి, అది కూడా మేము గమనించడం జరిగింది. అవగాహన లోపం వల్ల కొంతమంది మాకు వడ్డీలేని ఋణాలు రావడం లేదని, బ్యాంక్ వారు కోఆపరేట్ చేయడం లేదు మేము ఎక్కువ ఋణాన్ని కట్టాల్సి వస్తుందని చెప్పడం జరుగుతోంది. దీనిని క్లియర్‌గా అర్థం చేయించడానికి మా అధికారులంతా కూడా ఒక ఆర్థిక పరిజ్ఞానాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్లాన్ చేసుకోవడం జరిగింది. అదేవిధంగా వారు తీసుకున్న ఋణాన్ని సకాలంలో చెల్లించే విధంగా, వారు ఎంత ఋణాన్ని తీసుకున్నారు? ఎన్ని వాయిదాల్లో కట్టాలనేటువంటిది వారికి అవగాహన కల్పించడానికి పాస్ బుక్స్ కూడా వారికి ఇవ్వడం జరుగుతోంది. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు వడ్డీలేని ఋణాలను జనవరి, 2012 నుండి అనౌన్స్ చేయడం జరిగింది. జనవరి నుండి జూన్ వరకు చెల్లించవలసి ఉందని వారికి ఇచ్చినటువంటి నోట్‌లో స్పష్టంగా తెలపడం జరిగింది. ఇప్పటి వరకు మార్చి, ఏప్రిల్ వరకు చెల్లించబడింది. జూలై ఒకటవ తేదీ నుండి కేవలం అసలు కడితే చాలని వడ్డీ లబ్దిదారుల తరఫున ప్రభుత్వం కడుతోందని చెప్పి చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రతి మాసం కూడా వడ్డీలేని ఋణాలను వారి అకౌంటులోకి క్రెడిట్ చేయడం జరుగుతోంది. అయితే దీనిపైన కొంత అవగాహన కావాల్సి ఉంది, అవగాహన కోసం తప్పకుండా ప్రయత్నం చేయడం జరుగుతోందని మీద్వారా గౌరవ సభ్యురాలికి చెప్పడం జరుగుతోంది. అదేవిధంగా గౌరవ సభ్యులు డా. ఎం. గేయానంద్ గారు మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఇంతవరకు వడ్డీలేని ఋణాలే రాలేదని చెప్పడం జరిగింది. దాని గురించి కూడా తెలుసుకోవడం జరిగింది. ఖచ్చితంగా వారి లోన్ అకౌంటులో ప్రతి మాసం క్రెడిట్ చేయడం జరుగుతోంది. ఆన్‌లైన్ ఏజెన్సీ విషయంలో మొదట్లో కొంత సమస్య వచ్చినప్పటికీ, వాటన్నింటిని కూడా రెక్టిఫై చేసి ఇచ్చేవిధంగా ప్రయత్నం చేయడం జరుగుతోంది. గౌరవ సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి గారు చెప్పినట్టుగా వడ్డీలేని ఋణాలు అనేవి నిజంగా కూడా రాష్ట్ర మహిళలకు ఒక వరం లాంటిదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే బ్యాంకుల నుండి ఇంతకుముందు 12

నుండి 15 శాతం వరకు ఋణాలు తీసుకున్నటువంటి వారికి, ప్రభుత్వం వడ్డీ భారాన్ని తగ్గించి రీపేమెంట్ కూడా కరెక్ట్‌గా ఉన్నటువంటి వారికి వడ్డీలేని ఋణాలని అనౌన్స్ చేయడం జరిగింది. దీనిద్వారా గ్రూపులన్నీ కూడా సక్రమంగా నడవడంతోపాటు ఎటువంటి ఇబ్బంది లేకుండా వడ్డీలేని ఋణాలను తీసుకొని మంచి ఆదాయాన్ని పొందేవిధంగా, ప్రతి ఒక్క మహిళా కూడా లక్షాధికారి అయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. విమర్శ కాదు కాని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వారు ఏవిధంగా ఋణాలు ఇచ్చారో ఒకసారి అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆరోజు పావలా వడ్డీ గాని, వడ్డీలేని ఋణాలు గాని లేవు. కాని ఈరోజు ప్రభుత్వం పావలా వడ్డీ ఇచ్చింది. అదేవిధంగా ఆ ఋణ భారాన్ని తగ్గించడానికి వడ్డీలేని ఋణాలిచ్చి మహిళలను ఆదుకోవడం జరుగుతోందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. ఐదు లక్షల వరకు ఋణాలు తీసుకున్నటువంటి ప్రతి ఒక్క గ్రూపుకి వర్తింపజేసే విధంగా ప్రభుత్వం ఈరోజు కార్యక్రమాలు చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీ శివకుమారి అంగూరి మాట్లాడుతూ బ్యాంకు వారు లోన్స్ ఇచ్చేదానిలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేకంగా అలాంటి బ్యాంకులు ఏవైనా ఉంటే తెలుసుకొని అటువంటి ఇబ్బందులను కూడా పరిష్కరించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**ఆదిలాబాదు జిల్లాలో ఓపెన్ కాస్ట్ మైనింగ్**

ప్రశ్న నెం.7010 (88)
శ్రీ పి.జె. చంద్రశేఖర రావు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల ప్రభావితమవుతున్న మందమర్రి గ్రామంలోని భూమి విస్తీర్ణం ఎంత;

ఆ) దీని వల్ల స్థానిక ప్రజలు నష్టపోతున్న సాగుభూమి, పండ్లతోటలు, పాఠశాలలు, గృహ సముదాయాలు, కళాశాలల విస్తీర్ణం ఎంత;

ఇ) ఓపెన్‌కాస్ట్ మైనింగు వల్ల నిర్వాసితులు, ప్రభావితులైన వ్యక్తులకు ప్రభుత్వం ద్వారా సమకూర్చబడుతున్న నష్టపరిహారం వివరాలను సభాసమక్షంలో వుంచగలరా?

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య)

అ) ఇప్పటికే కంపెనీ స్వాధీనంలో వున్న 424 ఎకరాల 26 గుంటలకు అదనంగా మందమర్రి గ్రామంలో

ప్రతిపాదిత కళ్యాణఖని (కెకె) ఓసిపి కోసం 61 ఎకరాల 09 గుంటలను ఎస్‌సిసిఎల్ సేకరిస్తున్నది.

ఆ) మందమర్రి గ్రామంలో ప్రతిపాదించి, కంపెని స్వాధీనంలో వున్న 485 ఎకరాల 35 గుంటల భూమి విస్తీర్ణంలో 187 ఎకరాల 27 1/4 గుంటలు పట్టాభూమి, 151 ఎకరాల 14 గుంటల భూమి ప్రభుత్వ అసైన్డ్ భూమి, 86 ఎకరాల 24 1/2 గుంటలు ప్రభుత్వ భూమిగా వుంది.

మిగిలిన 61 ఎకరాల 09 గుంటల విస్తీర్ణం కోసం సబ్‌డివిజన్, అనుభోగం హక్కు సర్వేను ఇంకా నిర్వహించాల్సి వుంది.

పైన పేర్కొన్న భూమి తరహా మినహా, మందమర్రి గ్రామంలో కెకెఓసిపి ద్వారా ఎటువంటి ఎండ్లతోటలు, పాఠశాలలు, గృహసముదాయాలు, కళాశాలలు ప్రభావితం కావడం లేదు.

ఇ) భూసేకరణ అధికారి నిర్థిష్టపర్చినట్లుగా భూమిని కోల్పోయిన వారికి నష్టపరిహారంగా రూ.4,74,34,063/- మొత్తాన్ని చెల్లించడమయింది. మందమర్రి గ్రామంలో ప్రతిపాదిత ఓసి ప్రాజెక్టులో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు (పిడిఎఫ్‌లు) ఏమీలేవు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులకు ధన్యవాదాలు. కాని దురదృష్టవశాత్తు గౌరవ మంత్రివర్యులు ఇచ్చినటువంటి సమాధానం వాస్తవాలకి అక్కడ ఉన్నటువంటి ప్రజల మనోభావాలకి ఏమాత్రం పొంతన లేదని మనవి చేస్తున్నాను. ఈరోజు ఏవైతే భూగర్భంలోంచి బొగ్గను తీసేటువంటి ఇంక్లైన్స్ ఉన్నాయో, అదే కాకుండా మిగిలినటువంటి బొగ్గను బయటకు తీసే దాని గురించి ఓపెన్‌కాస్ట్ ప్రారంభిస్తున్నటువంటి క్రమంలో, అసలు అంతకుముందు అనుమతి పొంది అక్కడ ఉన్నటువంటి భూనిర్వాసితులకు ఏదైతే వాగ్దానం చేశారో, అవన్నీ కూడా అమలు చేయకుండా ఉన్నటువంటి పరిస్థితులు ఉన్నాయి.

ఉ 11.40

ఇప్పుడు పూర్తిగా ఓపెన్‌కాస్ట్ ఉండాలన్న నేపథ్యంలో ఆ భూములు కోల్పోవడమే గాకుండా నీరు, వాతావరణ, ఉపాధి సమస్యలొస్తాయి. ఇంతకుముందు భూములు కోల్పోయిన వారికి సింగరేణి యాజమాన్యం ఉద్యోగాలు కల్పించే పరిస్థితి ఉండేది. కాని ఇప్పుడు ఉద్యోగాలు కల్పించే పరిస్థితిలేదు. అలాగే ఇండియన్ కోల్ ఇండస్ట్రీ వారు నిర్వాసితులైనటువంటి ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా ఉద్యోగమిస్తున్నారు. సింగరేణి కాలరీస్‌లో ఆ ఏర్పాటు రద్దు చేయబడింది.

జార్ఖండ్, ఒరిస్సా లాంటి రాష్ట్రాలలో ఎకరానికి రు.10 లక్షల రూపాయల నష్టపరిహారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తున్నాయి. మన రాష్ట్రంలో అది రెండు, రెండున్నర లక్షలకే పరిమితమైపోయిన పరిస్థితి ఉంది. ఇటీవల జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో అక్కడ పబ్లిక్ హియరింగ్ జరిగిన నేపథ్యంలో నూటికి నూరు శాతం ప్రజలు ఈ ఓపెన్ కాస్ట్ విధానాన్ని వ్యతిరేకించారు. గతంలో అక్కడ నిర్మించుకొన్న ఇళ్ళన్నింటికీ నెర్రెలు పడిపోయాయి. వాళ్ళు వేసిన బోర్లన్నీ ఎండిపోయాయి. బొగ్గు త్రవ్వకం ప్రారంభం కాకముందు అక్కడ ప్రకృతి సహజంగా ప్రవహిస్తున్నటువంటి వాగు కూడా పూర్తిగా ఎండిపోయింది. సింగరేణి కాలరీస్ యాజమాన్యం వారికి ట్యాంకుల ద్వారా సరఫరా చేయాల్సిన నీటిని కూడా ఆపేశారు. ఎట్టి పరిస్థితిలోనూ ప్రాణాలైనా ఇస్తాం కానీ ఇక ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌ను అంగీకరించమని ప్రజలు ఏకరీతిగా కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన దానిలో 1/70 రూల్ కానీ, గిరిజనుల హక్కుల చట్టం కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రతిపాదించినటువంటి భూసేకరణ చట్టంలో వచ్చిన మార్పుల గురించి కానీ తెలియజేయకుండా, గ్రామాలలో పబ్లిక్ హియరింగ్ జరపకుండా, సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన ఇన్ క్లెయిమ్స్‌లో దానిని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బొగ్గు అవసరాలు, విద్యుత్ అభివృద్ధి మొదలైన వాటిపై దృష్టి సారించాలి. నిర్వాసితులైన వారు, భూములు కోల్పోతున్న వారెవరైతే ఉన్నారో, అక్కడ వాతావరణ పరంగా జరుగుతున్న నష్టమేదైతే ఉన్నదో, అక్కడ ప్రజలకు అవసరమైన ఉద్యోగాల ఆవశ్యకత ఏదైతే ఉన్నదో వాటి గురించి ఆలోచించడంలేదు. 9, 10, 15 సంవత్సరాలలోపల ఓపెన్ కాస్ట్ బొగ్గును అంతా తోడేసుకుని, పెద్ద పెద్ద బావులు వదిలిపెట్టేసి, ఇసుకతో నింపేస్తారు. అక్కడున్నటువంటి భూమి రాబోయే కొన్ని వందల సంవత్సరాల వరకు నిష్ప్రయోజనమయ్యే పరిస్థితి ఉంది. గత వందల సంవత్సరాలనుంచి అక్కడ అడవిని, చెట్లను, వాగును నమ్ముకున్నటువంటి గిరిజనులు, వారియొక్క భవిష్యత్తు ఒక ఇరవై సంవత్సరాల తరువాత పూర్తిగా ఎడారిగా మారే పరిస్థితి ఉంది. ఇది చాలా తీవ్రమైన సమస్యగా పరిగణించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మొత్తం గనులకు సంబంధించి గిరిజన ప్రజలను ప్రభుత్వం మోసపుచ్చి, ఉద్యోగాలివ్వకుండా, నీళ్ళివ్వకుండా, వాళ్ళకు ప్రత్యామ్నాయమైన ప్రతిపాదనలు చెప్పకుండా చేస్తున్నది. ఏదైతే ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందో అది అనేకరకాలైన ఉద్రిక్తతలకు దారితీసే పరిస్థితి ఉంది.

వాళ్ళకి నష్టపరిహారం నిర్ణయించడం, ఉపాధి కల్పించడం, నిర్వాసితులైన వారికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏర్పాటు చేయడం, పర్యావరణాన్ని పరిరక్షించడానికి, వాటర్ టేబుల్‌ను పైకి తీసుకురావడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపడుతున్నారో చెప్పాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ ః అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలోని ఓపెన్‌కాస్ట్ మైనింగ్ గురించి చంద్రశేఖర్‌రావుగారు చాలా వివరంగా చెప్పారు. లక్షలాది ఎకరాలు ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ద్వారా ఈ రోజు విధ్వంసమవుతున్నాయి. నిజాం పరిపాలనా కాలంలో ప్రారంభించిన సింగరేణి కాలరీస్‌లో లక్ష ఉద్యోగాల నుంచి ఈ రోజు ఇరవై వేలకు పడిపోయింది. ఎక్కడి నుంచైతే భూమి తీసుకుంటున్నారో అక్కడ నష్టపరిహారం ఇవ్వడంతోబాటు, ఉద్యోగాలు ఎందుకివ్వకూడదు? అదే విధంగా నష్టపరిహారంతోబాటు షేర్ కూడా ఇవ్వండి. ఇది కొత్త విధానం. చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాలలో కూడా ఈ డిమాండ్ వస్తోంది. సూడాన్, లిబియా దేశాలలో ఒక వ్యక్తి దగ్గర భూమి తీసుకుంటే, వచ్చిన లాభాలలో వాటా ఇస్తున్నారు. కనుక గిరిజనులకు వాటాలను అందజేయండి. చట్టం ప్రకారంగా వాటాలివ్వడం జరగడంలేదు. వారి అభిప్రాయాలను ఎవరూ పరిగణనలోకి తీసుకోవడంలేదు. ప్రభుత్వమే ఇలా చేస్తే ఎలా? తెలంగాణా ప్రాంతంలో సత్తుపల్లి, మణుగూరు, ఇల్లెందు ప్రాంతాలలో ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా కృత్రిమమైన కొండలు ఏర్పడి, ప్రకృతిసిద్ధమైన నీటి సదుపాయాలు కనుమరుగై పోయాయి. గిరిజనులు నీరు తాగే పరిస్థితిలేదు. వాళ్ళకి చదువు, సామర్థ్యంలేదు. వాళ్ళకిచ్చేది మట్టి, తట్టా పనే. అది కూడా లేదు. గతంలో ఉన్న పాలసీని ఎందుకు వదిలిపెట్టారు? నష్టపరిహారంతోబాటు వాళ్ళకి ఉద్యోగాలిస్తారా? ఇవ్వరా? అదే విధంగా పాడుచేస్తున్న పర్యావరణానికి ఏమి చేయాలనే దాన్ని గురించి చట్టంలోనే ప్రొవిజన్ ఉంది. సింగరేణి సంస్థ కూడా సక్రమమైన నష్ట పరిహారం అదజేయాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వమే పూనుకోకపోతే ఇక ప్రైవేటు వాళ్ళేమి పూనుకుంటారు? దయచేసి లాభాలలో వాటా, ఉద్యోగావకాశాలు కల్పించకుండా తెలంగాణాలో కొత్త మైనింగ్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి.వెంకటరావు (అసెంబ్లీ ) ః మందమర్రి ప్రాంతంలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్ గురించి ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. వాటిలో ప్రజలు పాల్గొన్నారు. చంద్రశేఖర్‌రావుగారు చెప్పినట్లు కొంతమంది ఓపెన్‌కాస్ట్ అవసరంలేదు పర్యావరణం దెబ్బతింటుందనీ, అలాగే మాకు నష్టపరిహారం సరిగా రావడంలేదని అంటున్నారు. అలాగే సింగరేణి యాజమాన్యం, రెవెన్యూ అథారిటీస్ నష్టపరిహారం క్రింద రెండు లక్షల రూపాయలిస్తామంటున్నారు, కన్సెంట్ అవార్డు ఇచ్చినా కూడా మూడు లక్షల రూపాయలే వస్తాయి కనుక కోల్ ఇండియా మాదిరిగా ఎకరం భూమి తీసుకుంటే మాకు రు.10 లక్షల రూపాయలివ్వాలనే డిమాండ్ చేసిన మాట వాస్తవం. గతంలో సింగరేణి కాలరీస్‌లో భూగర్భ మైనింగ్‌కు

కానీ, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌కు కానీ ఎవరి భూమి తీసుకుంటే వారింట్లో ఒకరికి ఉద్యోగమిచ్చేవారు. ఇటీవల కాలంలో అలా ఇవ్వడంలేదు.

ఏదేమైనా దేశ అవసరాల దృష్ట్యా ఓపెన్‌కాస్ట్ మైనింగ్ రావలసిన అవసరముంది. దేశం మొత్తం మీద సుమారు 610 మిలియన్ టన్నుల బొగ్గు కావలసి ఉండగా, 500 మిలియన్ టన్నులను మాత్రమే మనం ఉత్పత్తి చేశాము. సింగరేణి కాలరీస్ కూడా 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సిన అవసరముండగా, 54 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తి చేసింది. భూములెవరైతే కోల్పోతారో వారికి కోల్ ఇండియా మాదిరిగా ఎకరానికి రు.10 లక్షల నష్ట పరిహారం ఇవ్వాల్సిన అవసరముంది. అదే విధంగా కోల్ ఇండియాలో ఏ రకంగా ఉద్యోగమిస్తున్నారో ఇక్కడ కూడా ఇవ్వాల్సిన అవసరముంది. మంత్రిగారు చెప్పినట్లు మందమర్రిలో 61 ఎకరాలు తీసుకోవడం వాస్తవమైనప్పటికీ, ఓపెన్ కాస్ట్ మైన్ ప్రారంభించాలంటే 2200 ఎకరాల భూమి అవసరమవుతుంది. దీనికి సింగరేణి యాజమాన్యం దగ్గర కేవలం 424 ఎకరాలే ఉంది. కొంత ప్రభుత్వ భూమి ఉన్నా చుట్టు ప్రక్కలున్న రైతుల నుండి ఎక్కువ భూమి తీసుకోవాలి కాబట్టి ఈ ఓపెన్ కాస్ట్ వద్దని ఎవరూ అనడంలేదు. అయితే పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత సింగరేణిమీద ఉంది. ఎకరానికి రు.10 లక్షల నష్టపరిహారం ఇవ్వడంతోబాటు, ఇంటికొకరికి ఉద్యోగమివ్వాల్సిన అవసరముందని కూడా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఉ. 11.50

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (అసెంబ్లీ ) : అధ్యక్షా, పర్యావరణం, నిర్వాసితులు మరియు నష్టపరిహారం విషయాలలో గౌరవ సభ్యుల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకున్నది కనుకనే ఇది భూసేకరణ కన్‌సర్న్ అవార్డు పేరుతో ఈ రాష్ట్రంలో జరుపబడుతున్నదనే విషయాన్ని తమద్వారా తెలియజేస్తున్నాను. ఇది మూడంచెల విధానం. నష్టపరిహారం ఎక్కువ కావాలనేది సాధారణమైన అంశమే, దీనిని కాదనేది లేదు. కానీ, వాళ్ళ ఒప్పందం మేరకు, సాధ్యమైనంత వరకూ మానవతా దృక్పథంతో అత్యంత ఎక్కువ భూమిని సేకరించిన రాష్ట్రంగా మన రాష్ట్రంలో ఈ దేశంలోనే మిగిలిందన్న విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ మూడంచెల విధానంలో లాండ్ అక్విజేషన్ ఆఫీసర్, సెకండ్ అప్పిలేట్ ఈజ్ కలెక్టరేట్, థర్డ్ అప్పిలేట్ ఈజ్ ఎట్‌ది స్టేట్ లెవెల్ కమిటీ ఉన్నాయి. ఇంత పెద్ద ఎత్తున సేకరించిన దానిలో ఈ ఏడు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క విషయంలో కూడా న్యాయస్థానాల వరకూ వెళ్ళిన దాఖలాలు లేవనే నగ్నసత్యాన్ని కూడా గుర్తు చేస్తున్నాను. అంతమాత్రం చేత, ఏదో ఎక్కువ ఇస్తున్నామని కాదు, ఆ పరిస్థితులకు అనుగుణంగా, అక్కడ భూ విక్రయాల ఆధారంగా మానవతా దృక్పథంతో చేస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయడమే కాకుండా, సాధ్యమైనంత ఎక్కువ ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేస్తామనే మాటను ప్రత్యేకంగా చెపుతున్నాను. ఇందులో మోసం అనే మాటకు తావు లేదు. ఇది పారదర్శకంగా జరుగుతున్న విషయం. ఉద్యోగాల విషయంలో 1996వ సంవత్సరం

వరకూ అమలులోనే ఉన్నాయి. అయితే, అప్పటి నుంచి ఇప్పటి వరకూ సర్‌ప్లస్ ఎంప్లాయ్‌మెంట్ ఉన్న నేపథ్యంలోపల ప్రస్తుతం అది నిలుపుదల చేయబడింది. ఈ సర్‌ప్లస్ ఉద్యోగాల విషయం తేలిన తరువాత మళ్ళీ ఈ అంశాలను పరిశీలించడానికి ప్రభుత్వం వెనుకాడదనే విషయాన్ని కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఓపెన్ కాస్ట్ విషయంలో చేస్తున్న ఆందోళనను దయచేసి ప్రభుత్వం కూడా చూస్తోందనే విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నాను. ఓపెన్ కాస్ట్‌కు సంబంధించి దేశ వ్యాప్తంగా కోల్ 91 శాతం అయితే, 9 శాతం అండర్ గ్రౌండ్ మైనింగ్‌లో ఉంది. మన రాష్ట్రంలో ఓపెన్ కాస్ట్ 78 శాతం ఉంటే, 22 శాతం వరకూ అండర్ గ్రౌండ్ మైనింగ్ ఉంది. ప్రస్తుతం బొగ్గు విద్యుదుత్పాదనకు ఇతర అవసరాలకు సరిపడినంతగా ఉత్పత్తి జరగడం లేదనే వాస్తవాన్ని గుర్తించినట్లయితే, గత సంవత్సరం ఇతర దేశాల నుంచి 110 మిలియన్ టన్నుల బొగ్గును దాదాపు రూ.70 వేల కోట్లతో దిగుమతి చేసుకునే అవసరం ఈ దేశానికి ఏర్పడిన నేపథ్యంలోపల ఇప్పటికిప్పుడే పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఓపెన్‌కాస్ట్ వద్దనడం సబబు కాదేమోనని గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. వీటికి సంబంధించి పర్యావరణ పరిరక్షణ కోసం వాటిని కాపాడే విషయంలో కూడా ఎన్విరాన్‌మెంటల్ అసిస్టెన్సు మరియు పబ్లిక్ హియరింగ్ కూడా ఉంటుంది. వాటి తరువాత నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాల మీద ప్రత్యేకమైన చర్యలు తీసుకునేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానం మీకు తెలియంది కాదు. అయినా ఈ అంశాలను మెరుగుపరచవలసిన అవసరం ఉందనే అంశాన్ని నేను కూడా అంగీకరిస్తున్నాను. అదేవిధంగా ప్రాఫిట్ షేరింగ్ విషయంలో ఒక సూచన వచ్చింది. ఇది సిద్ధాంతపరంగా, పాలసీ పరంగా ఆలోచించవలసిన విషయమే కాకుండా, మానవతా దృక్పథంతో చేయవలసిన అవసరం కూడా ఉంది. మన రాష్ట్రంలో జరుగుతున్న అంశాలను పరిశీలించి మరొకసారి పునర్విచారణ చేయడానికి గౌరవ సభ్యుల ప్రశ్నలు తోడ్పడుతున్నాయని తెలియజేస్తున్నాను. అదేవిధంగా, కాంపన్సేషన్ మొదలైన విషయాలలో ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్, పబ్లిక్ హియరింగ్ మొదలైనవి ఈ సమస్యలకు పరిష్కారమవుతాయి. కేంద్రప్రభుత్వం వీటికనుగుణంగా వ్యవహరిస్తున్నదనే విషయాన్ని కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాను. కోల్ ఇండియాకి, సింగరేణికి ఉన్న మనకున్న వ్యత్యాసాలను కూడా గౌరవ సభ్యులు గుర్తు చేశారు. వీటన్నింటిని కూడా పరిగణనలోకి తీసుకుని, ఏమీ ఇబ్బంది లేకుండా ఉండడానికి చేసే కార్యక్రమాలే ఇవి. మందమర్రి ప్రాంతంలో 1981, 1986, 1999, 2011 సంవత్సరాలలో దాదాపు 420 ఎకరాలను సేకరించడం జరిగింది. దానికి ఆ నాటి పరిస్థితులకు అనుగుణంగా చెల్లింపులు చేయడం కూడా జరిగింది. ఇప్పుడు మరొక 62 ఎకరాల భూమిని కూడా ఈ గ్రామంలో తీసుకోవలసినవసరం ఉంది. దానికి తగ్గట్లుగా రాష్ట్రప్రభుత్వం తన విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తుందని, ఎటువంటి ఇబ్బందీ లేకుండా చేయడానికి అన్ని కోణాల నుంచి శాయశక్తులా ప్రభుత్వం సహకరిస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, నిర్వాసితులకు కొలువులు ఇచ్చే విషయంలో 1996 వరకూ ఏదైతే ఉందని మంత్రిగారు చెప్పారో, వాటిని పునరుద్ధరించాలని తమ ద్వారా వేడుకొంటున్నాను.

నిర్వాసితులందరూ మొత్తుకుంటున్నారు. కాబట్టి, ఆ అంశాలపైన స్పెసిఫిక్‌గా సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. మరొక అంశం ఏమిటంటే, ఓపెన్ కాస్ట్ మైన్‌కు, అండర్ గ్రౌండ్ మైనింగ్‌కు చాలా తేడా ఉందని అర్థం చేసుకోవలసినవసరం ఉంది. వాటి విధ్వంసానికి, అక్కడ ఉండే ప్రజలకు రాబోయే నష్టం గురించి, సాంకేతికంగా ఉన్న ఈ సబ్జెక్టుమీద పూర్తిగా స్టడీ చేయవలసినవసరం ఉంది. ఆ ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ వలన బొగ్గు అంతా బయటకు తీశాక, ఇక ఆ భూమి దేనికీ పనికిరాదు. అక్కడ ఉండే జనావాసాలన్నీ ఖాళీ చేసి వెళ్ళిపోవలసి వస్తుంది. 20 సంవత్సరముల తరువాత ఆ ప్రాంతంలో ఏమీ ఉండదు. కాబట్టి, దానికి సమాధానం కూడా గౌరవ మంత్రిగారు చెప్పాలి. వీటివలన ఒక తరం మరియు రాబోయే తరానికి కొలువులు గానీ, భూమి, ఇళ్ళు, ఏమీ మిగలని పరిస్థితులున్నాయి. నష్టం తీవ్రతని ప్రభుత్వం తక్కువ అంచనా వేస్తుందని చెప్పి, మీ దృష్టికి తీసుకువస్తూ, దీర్ఘకాలికమైనటువంటి నష్టం జరుగుతోందో, దానికి ప్రత్యామ్నాయంగా వారికి ఇచ్చేటటువంటి లాభం లేకపోతే కాంపెన్సేషన్ ఏ విధంగా చేయదలచుకున్నారో మంత్రిగారి సమాధానంలో మాకు స్పష్టత కనిపించలేదు. కాబట్టి, వీటికి సంబంధించిన వివరాలను గౌరవ మంత్రిగారు స్పష్టంగా తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, సింగరేణి అనేది పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్. ఒక కాంపన్‌సేషన్ కోసమని ఎంప్లాయ్‌మెంట్ ఇచ్చే ఒక పాలసీని 1996వ సంవత్సరం దాకా ఉంచిన తరువాత ఈ రోజున వాళ్ళు కంపెనీసి సర్‌ప్లస్ ఎంప్లాయ్‌మెంట్ ఉందని, దానిగురించి ఆలోచిస్తున్నామని అన్నారు. ఇది ప్రభుత్వానిది. ప్రభుత్వం రిక్రూట్ చేసిన తరువాత వాళ్ళని డెప్యుటేషన్ మీద మరొక ప్రాంతానికి పంపించవచ్చు. Why you want to discontinue the system? You can continue the same policy. ప్రభుత్వం లక్షలాది ఉద్యోగాలు అందరికీ చూపిస్తుంది. ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు? మరొక అంశం ఏమిటంటే, అండర్ గ్రౌండ్ మైనింగ్ ఉన్నప్పుడు లక్షల ఉద్యోగాలు ఇచ్చి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌కు వచ్చేసరికి 25,000 మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారు. అసలు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? ఎందుకంటే, ఓపెన్ కాస్ట్ విధానంలో మీరు యంత్రాల మీద ఆధారపడుతున్నారు. తమరి ద్వారా మంత్రిగారిని అడిగేదేమిటంటే, మళ్ళీ ఆ పాలసీని కంటిన్యూ చేస్తారా? ఎందుకంటే, ప్రభుత్వం ద్వారా వారికి రిక్రూట్‌మెంట్ ఇచ్చి, వారి సేవలను వేరే దగ్గర ఉపయోగించుకోండి. ఇందులో ఏం కష్టం ఉందో మాకయితే అర్థం కాలేదు. అదే ప్రైవేటు కంపెనీ అయితే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారని, వారికి అవసరం లేదని అనుకోవచ్చు. కాబట్టి, ఈ అంశాలకు సంబంధించిన స్పష్టమైన వివరణ ఇవ్వాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఉద్యోగాల విషయంలో ఆందోళన ప్రభుత్వానికి తెలియంది కాదు. కానీ, 1996వ సంవత్సరం లోపల ఎక్కువగా సర్‌ప్లస్ ఉందనే ఉద్దేశ్యంతో అప్పటివరకూ పెండింగులో ఏవైతే

ఉన్నాయో, వాటికి సంబంధించిన సమాచారం లేదు. కానీ, ఇప్పుడు తీసుకుంటున్నది 62 ఎకరాలు మాత్రమే. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచన సబబైన సూచన. ప్రభుత్వం ఇతర రంగాలలో వాడుకునే విధంగా చేసేందుకు తప్పనిసరిగా మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రిగారితోను, సంబంధింత అధికారులతోను సమీక్షిస్తాము. కానీ, ఇప్పటికిప్పుడయితే ఆ నిర్ణయాన్ని నేను ప్రకటించలేను. కాకపోతే, ఈ అంశాన్ని మేము తప్పనిసరిగా పరిశీలించడానికి ఏ మాత్రం వెనుకాడం. మానవతా దృక్పథంతో పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకాడదు. ఇన్ని లక్షల మందికి ప్రతి సంవత్సరం ఉద్యోగాలు కల్పిస్తున్న నేపథ్యంలో ఏ కొద్దిమందికో అపకారం చేయాలనే దురుద్దేశ్యం ఈ ప్రభుత్వానికి లేదు. అదేవిధంగా, ఓపెన్ కాస్ట్ విషయంలో దేశం అంతా 91 శాతం ఓపెన్ కాస్ట్ ఉంది. అయినా, మన విద్యుత్ అవసరాలకు బొగ్గు సరిపోవడం లేదు. సింగరేణి కాలరీస్‌లో కేవలం 78 శాతం మాత్రమే ఓపెన్ కాస్ట్ ఉంది.

12.00

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): حیدرآباد میں پانی کا مسئلہ، خاص طور سے پینے کے پانی کا مسئلہ بہت سنگین ہے۔ اور پھر ہر سال یہ سننے میں آتا ہے کہ کرشنا مرحلہ سوم کا پانی آئے گا، اور گوداوری پہلے مرحلہ کا پانی آئے گا۔ میں specifically منسٹر صاحب سے آپ کے ذریعہ یہ بات پوچھنا چاہ رہا ہوں کہ پچھلے چار سال سے ہم سن رہے ہیں کہ کرشنا مرحلہ سوم کا پانی آئے گا، میں یہ منسٹر صاحب سے پوچھنا چاہ رہا ہوں کہ exactly آپ نے time frame کتنا رکھا ہے؟ کس مہینہ اور کس سال میں یہ پروجکٹ مکمل ہوگا اور حیدرآباد کو پانی ملے گا۔ دوسری چیز گوداوری پہلے مرحلہ میں آپ نے شہر کے کن حصوں کو پانی سربراہ کرنے کا پروگرام یا پلان بنایا ہے۔ تیسری چیز جو بہت اہم ہے، موسم گرما میں ہر سال power scarcity کا problem ہے اور حیدرآباد میں خاص طور پر بغیر پاور کے پانی کی سربراہی کرنا مشکل ہے، کیونکہ gravity میں پانی نہیں آتا، pumping units جگہ جگہ بہت ہیں جن کو پمپ کرنا پڑتا ہے، اور پھر پانی کی سربراہی ہوتی ہے تو پھر برابر ہر روز جو پاور کٹ ہوتا ہے، اس سے ۔۔۔

جناب محمد سلیم (Sri Mohammed Saleem): صاحب! آج پانی کی قلت کا جو مسئلہ ہے، اس کو حل کرنا بہت ضروری اور urgent ہے۔ اب بہت جلد رمضان کا مہینہ آنے والا ہے۔ رمضان میں مسجدوں میں پانی کی سربراہی کرنا ہے۔ پورے حیدرآباد، سکندرآباد اور رنگاریڈی میں پانی کی بہت پریشانی ہے۔ منسٹر صاحب سے بھی ہماری اپیل ہے کہ وہ اس پر ایکشن لیں۔ پاور سپلائی اور منسپل واٹر کے سلسلہ میں ان علاقوں میں بہت مشکلات ہیں۔ اس مسئلہ میں فوراً آفسرس کی ایک میٹنگ بلا کر اس کو کنٹرول کرنا ضروری ہے۔ روزانہ ہر مسجد کے لئے ایک واٹر ٹینکر سپلائی کرنا ضروری ہے۔ رمضان میں پورا ایک مہینہ مسلمان روزے رکھتے ہیں، اس میں پانی کی مناسب سربراہی بہت ضروری ہے۔ مسجدوں کے پاس بھی صفائی کرنا ضروری ہے۔ ایک مہینہ تک پاور کٹ نہیں ہونا چاہئے۔ پورے آندھراپردیش میں ایک مہینہ کے لئے مسلمان روزے رکھتے ہیں، اس لئے ریاستی سطح پر اس پر عمل آوری کرنا چاہئے، یہ ہمارا مطالبہ ہے۔

صاحب! اس کے لئے ایک comprehensive plan ہونا چاہئے۔ ہم نے سنا تھا کہ rain harvesting pits بنائے جارہے ہیں۔ صاحب! شہر میں کتنے rain harvesting pits بنائے گئے، کتنے working condition میں ہیں، ان کو maintain کرنے کے لئے کتنا amount اورکتنا بجٹ آپ fix کررہے ہیں؟ Ground water stabilization کی وجہ سے شہر میں پانی کا بہت ہی بڑا problem ہے اور Dependency is now between the water supply and the municipal water. تو وہ بھی effect ہوتا ہے electricity کی وجہ سے، اور۔۔

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): حیدرآباد میں پانی کا مسئلہ، خاص طور سے پینے کے پانی کا مسئلہ بہت سنگین ہے۔ اور پھر ہر سال یہ سننے میں آتا ہے کہ کرشنا مرحلہ سوم کا پانی آئے گا، اور گوداوری پہلے مرحلہ کا پانی آئے گا۔ میں specifically منسٹر صاحب سے آپ کے ذریعہ یہ بات پوچھنا چاہ رہا ہوں کہ پچھلے چار سال سے ہم سن رہے ہیں کہ کرشنا مرحلہ سوم کا پانی آئے گا، میں یہ منسٹر صاحب سے پوچھنا چاہ رہا ہوں کہ exactly آپ نے time frame کتنا رکھا ہے؟ کس مہینہ اور کس سال میں یہ پروجکٹ مکمل ہوگا اور حیدرآباد کو پانی ملے گا۔ دوسری چیز گوداوری پہلے مرحلہ میں آپ نے شہر کے کن حصوں کو پانی سربراہ کرنے کا پروگرام یا پلان بنایا ہے۔ تیسری چیز جو بہت اہم ہے، موسم گرما میں ہر سال power scarcity کا problem ہے اور حیدرآباد میں خاص طور پر بغیر پاور کے پانی کی سربراہی کرنا مشکل ہے، کیونکہ gravity میں پانی نہیں آتا، pumping units جگہ جگہ بہت ہیں جن کو پمپ کرنا پڑتا ہے، اور پھر پانی کی سربراہی ہوتی ہے تو پھر برابر ہر روز جو پاور کٹ ہوتا ہے، اس سے۔۔۔

మ 12.10

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, గోదావరి త్రాగునీటి పథకం ప్రాజెక్ట్ ఖరీదు మొత్తం రూ.3375కోట్లు. దీనికి సంబంధించి మొత్తం 186కి.మీ.పొడవు ఉండగా ఇందుకు వాడుతున్న పైప్‌లైన్ 300ఎమ్.ఎమ్. డయా ఉన్నది. మొత్తం 10 టి.ఎమ్.సిల నీటిని ఈ పథకం ద్వారా జంట నగరాలకు తీసుకువచ్చే కార్యక్రమం ఇది. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, మొత్తం ప్యాకేజి-1 పొడవు 53 కి.మీ. ఇందుకు సంబంధించి పైపుల తయారీ 52.30కి.మీలకు పూర్తిచేయడమైనది. ఇంతవరకూ 42కి.మీ. మేరకు పైప్‌లైన్ మేరకు వేయడం జరిగింది. ప్యాకేజి – 2కి సంబంధించి మొత్తం పొడవు 75కి.మీ. ఇందుకు గాను 58.90కి.మీ. సిద్ధం చేయడం చేయడమైనది. వేసిన పైప్‌లైన్ పొడవు 48 కి.మీ. ప్యాకేజి – 3 కింద మొత్తం పొడవు 58కి.మీ.లకు గాను 57.50కి.మీ. పైప్‌లైన్ తయారు చేయడమైనది. ఇంతవరకూ 36 కి.మీ. పైప్‌లైన్ వేయడమైనది. మొత్తం 186కి.మీ.లకు గాను 126 కి.మీ. పైప్‌లైన్ వేయడం జరిగింది. పైపుల మాన్యుఫాక్చరింగ్‌కు సంబంధించి మొత్తం 168.70కి.మీ. సిద్ధంగా ఉన్నదని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు

మనవిచేస్తున్నాను. ఇంతకుముందు గౌరవ సభ్యులు ఫారెస్ట్ క్లియరెన్స్‌లు రాకుండానే పూర్తవుతుందని ఎలా చెబుతారని అన్నారు. గౌరవ సభ్యులకు సభా పూర్వకంగా తెలియచేసేదేమంటే – ఇందుకు సంబంధించి ఇన్‌ప్రిన్సిపల్ క్లియరెన్స్‌లు అన్నీ కూడా కేంద్రప్రభుత్వం ఇవ్వడం జరిగింది. కేంద్రప్రభుత్వం వారు ఇచ్చిన క్లియరెన్స్ కాగితాలు కూడా సభ్యులకు పంపించడం జరుగుతుంది.

శ్రీ ఎమ్.ఎస్.ప్రభాకర రావు : అటవీ ప్రాంతాలలో ఉన్నవారిని ఖాళీ చేయించారు అందుకు వారికి కాంపన్సేషన్ గానీ పునరావాసం గానీ ఏమైనా ఏర్పాటు చేశారా?

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి : ఇందుకు సంబంధించి 50 ఎకరాలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ విషయాన్ని కేంద్రానికి కూడా తెలియపర్చడం వారు ప్రాథమిక అనుమతులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ 50 ఎకరాలు కాంపెన్సేషన్ కింద వారికి మర్మూరు గ్రామంలో స్థలం గుర్తించడం జరిగింది. అఫోరస్టేషన్‌కు సంబంధించి ఎంత సొమ్ము కట్టాలో అడిగాము. అందుకు సంబంధించి అటవీ శాఖ నుండి అనుమతి వచ్చిన వెంటనే డబ్బులు కట్టడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రూ.1980.93కోట్లను సిద్ధంగా పెట్టుకోవడం జరిగింది. ఇప్పటివరకూ రూ.1280.93 కోట్లు రూ.700కోట్లను హడ్కో నుండి డ్రా చేయడమైనది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి సంబంధించిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష చేస్తున్నాము. దీనికి మరో వెయ్యి కోట్లు ఇవ్వడానికి హడ్కో ముందుకు రావడం జరిగింది. హెచ్ఎమ్ డబ్ల్యుఎస్ఎస్ తరపున ఋణాన్ని మంజూరు చేయడం జరుగుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.400కోట్లను బడ్జెట్‌లో కేటాయించి విడుదల చేస్తున్న సంగతి కూడా గౌరవ సభ్యులకు తెలిసినదే. ఈ ప్రాజెక్టు ప్రారంభంలో ప్రతిసంవత్సరం బడ్జెట్‌లో రూ.250కోట్లు కేటాయించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనివల్ల పనులలో జాప్యం జరుగుతున్నందున గౌరవ ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం నుండి రూ.400కోట్లకు పెంచారు. కృష్ణా జలాలకు సంబంధించిన సమాచారం కూడా నా దగ్గర ఉన్నంతవరకూ తెలియచేస్తాను. కృష్ణా జలాలు మూడవ దశకు సంబంధించి చాలామందికి పలు రకాల అనుమానాలున్నాయి. గతంలో కృష్ణా జలాలను తీసుకురాకపోతే జంటనగరాలు త్రాగునీటికి పడే ఇబ్బంది గురించి ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ప్రభుత్వం స్పందించి టెండర్లు పిలవడం, పనులు ప్రారంభించడానికి పైపుల త్రవ్వకానికి సంబంధించి భూమిపూజ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టును జూన్ 2014నాటికి పూర్తిచేయాలని 18 నెలలు కాలవ్యవధి ఇచ్చినప్పటికీ కూడా ఇంకా త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి అన్ని ప్యాకేజీలలో పనులు మొదలయ్యాయని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందుకు హడ్కో వారు రూ.1500కోట్ల లోన్ మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వం రూ.170కోట్లు బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. నిధుల

విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదు. ఖచ్చితంగా గోదావరి, కృష్ణా జలాలు మూడవ దశ ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసి జంట నగరాలలో ఉన్న నీటి ఇబ్బందిని తొలగించే చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. కరెంటు కోతలవల్ల మంచినీటి సరఫరాకు ఇబ్బంది కలుగుతోందని గౌరవ సభ్యులు చెప్పినదాంట్లో వాస్తవముందని మేము అంగీకరిస్తున్నాము. అయినా కూడా వీలైనంతవరకూ జంట నగరాలలో గత సంవత్సరం ఉన్నటువంటి తీవ్ర వర్షాభావ పరిస్థితులను తట్టుకుని ఇప్పటివరకూ నీటిని అందజేయడం జరిగింది. రంజాన్ మాసంలో కూడా నీటికి ఇబ్బంది లేకుండా ప్రార్థనా మందిరాలలో నీటి వసతిని కల్పించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే రెండు సమావేశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గతంలో వలే గౌరవ సభ్యులతో కూడా సమావేశాలు నిర్వహించి వారి సూచనలను తీసుకుని చర్యలను చేపడతామని ప్రజలకు ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. గత 30 సంవత్సరాలలో ఎన్నడూ లేని వర్షాభావ పరిస్థితులను మా వాటర్ బోర్డు వారు ఎంతో సమర్థవంతంగా తట్టుకొని నీటిని వృథా చేయకుండా, సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్న వనరులలోనే పనిచేసినందుకు సహకరించిన అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎమ్ఎల్ఏ క్వార్టర్స్‌లో మంచినీటి సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

ఇంకుడు గుంతల( రెయిన్ హార్వెస్టింగ్ పిట్స్)కు సంబంధించిన పనులు లోపభూయిష్టంగా జరిగిన మాటలు వాస్తవం. దానికి ఇటీవలనే సమావేశం ఏర్పాటు చేసి పకడ్బందీగా భూగర్భ నీటి పరిరక్షణా కార్యక్రమాలను జంటనగరాలలో పెద్దఎత్తున చేపట్టడానికి జిహెచ్ఎమ్‌సి పరిధిలో వేగవంతంగా చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్నాము. ఖచ్చితంగా వాటి ఫలితాలను చూపిస్తామని మనవి చేస్తున్నాము. జంటనగరాల ప్రజలు అనుభవిస్తున్న దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వం చెప్పిన గడువులోపలే ఆయా ప్రాజెక్టులను పూర్తిచేస్తామని దీని మీద గౌరవ సభ్యుల సహాయ సహకారాలను కూడా అవసరమైన మేరకు వినియోగించుకుంటామని తెలియచేస్తున్నాను. గోదావరి జలాలకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్సులను గౌరవ సభ్యులకు అందచేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

12.20

ఎం.రంగారెడ్డి: అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో చుట్టుప్రక్కల పెద్ద పెద్ద ట్యాంకులను మనం ఉపయోగించుకోవడానికి వీలుంది. ఉదాహరణకు, ఇబ్రహీంపట్నం, షామీర్‌పేట ట్యాంకుల స్టోరేజ్ ఫెసిలిటీని ఉపయోగించుకుని స్థానిక ప్రజలకు నీరందించడానికి అవకాశముంది. దీనిని ఈ పథకంలో చేర్చడానికి అవకాశమున్నదా?

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు: అధ్యక్షా, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల పరీవాహక ప్రాంతంలో కొంతమంది అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారు. దానివల్ల భవిష్యత్తులో ఎన్ని వర్షాలు పడినా ఆ నీరు ఉస్మాన్‌సాగర్‌కు లేదా హిమాయత్‌సాగర్‌కు చేరని పరిస్థితి ఏర్పడింది. ఆ పరీవాహక ప్రాంతంలో అక్రమ కట్టడాలను తొలగించడానికి ఏదైనా ప్రయత్నం జరుగుతున్నదా అనే విషయాన్ని తెలియజేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కోసం భూమిని సేకరించవలసి ఉంది. దానికోసం భూమిని సేకరించడం జరిగిందా, లేక ఎప్పుడు చేస్తారు, ఎక్కడ చేస్తారో తెలియజేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్ కార్యక్రమం పూర్తయిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎల్లంపల్లి నుంచి తీసుకువస్తున్న గోదావరి నీరు విషయంలో మార్గమధ్యంలో ఉన్న గ్రామాలకు, మునిసిపాలిటీలకు నీరందించే కార్యక్రమం గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. వాస్తవానికి గోదావరి నది నీటికి సంబంధించి ఎక్కడా అటువంటి కార్యక్రమం లేదు. కానీ, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశం, గోదావరి నదికి అతి చేరువలో ఉన్న మునిసిపాలిటీలకు నీరందించే కార్యక్రమాన్ని ఖచ్చితంగా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుంది. ఇక్కడ ఉన్న నీటి లభ్యతను బట్టి దానిపై ఒక నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవసభ్యులు చెప్పిన విధంగా ఆ ట్యాంకులను వినియోగించుకోవడానికి ఆస్కారం లేదు. ప్యాకేజి – I మరియు ప్యాకేజి – II లకు సంబంధించిన రెండు రింగ్ మెయిన్స్ పనులనూ వేగవంతంగా చేస్తున్నాము. కాబట్టి ప్రస్తుతం ఆ ట్యాంకుల అవసరం లేదు. ఖచ్చితంగా ఆ ట్యాంకులను పరిరక్షించుకుంటూ భవిష్యత్తులో వాటియొక్క అవసరం ఉంటే అవి ఉపయోగపడే విధంగా వాటిని కాపాడడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ట్యాంకుల గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. వాటి పరిరక్షణకు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఒక ప్రక్క, హెచ్.ఎం.డి.ఏ. మరియు జి.హెచ్.ఎం.సి. రెండూ కలసి సంయుక్తంగా మరొక ప్రక్క లేక్ ప్రొటెక్షన్ కమిటీ , ఇతర స్వచ్ఛంధ సంస్థలను కూడా భాగస్వామ్యం చేస్తూ చెరువులు అంతరించిపోకుండా చూడాలి, వాటికి పరిరక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే సుమారు 60 ట్యాంకులకు సంబంధించి ఫెన్సింగ్ పనులను కూడా పూర్తి చేయడం జరిగింది. ఇరిగేషన్ శాఖ సహాయంతో మిగిలిన ట్యాంకులకు కూడా ఫెన్సింగ్ చేసే కార్యక్రమాన్ని

మొదలుపెడుతున్నాము. ఈ ట్యాంకులపై ఖచ్చితంగా ఈ ప్రభుత్వం, ఈ శాఖ దృష్టి కేంద్రీకరిస్తోందని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Now, the House is adjourned for 15 minutes Tea Break.

(Then, the House adjourned at 12-25 p.m.)

01.00 PM.

(AFTER THE TEA BREAK, THE HOUSE REASSEMBLED AT 1.05 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, Special Mention by Sri Kapilavai Dileep Kumar

**3. ప్రత్యేక ప్రస్థావన.**

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ కె.దిలీప్‌కుమార్ : ఇటీవల నేను గోదావరిఖని వెళ్లినప్పుడు అక్కడ ఉన్న unauthorised sector కి సంబంధించినటువంటి వారి విషయం మీద్వారా ప్రభుత్వానికి చెబుతున్నాను. ఈ సెక్టార్‌కు సంబంధించి laws inadequate గా ఉన్నట్లు గమనించాను.

అక్కడున్న హమాలీస్, ఆటోడ్రైవర్స్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ కొరకు అమలులో ఉన్న చట్టాలు వాళ్లకు అమలు పరచం లేదు. '' ఈపిఎఫ్, ఇఎస్ఐ వంటి బెనిఫిట్స్'' పొందే విషయమై చట్టాలు ఎఫెక్టివ్‌గా కనిపించడం లేదు. వారికి చాలా ప్రాబ్లమ్స్ ఉన్నవి. ఈ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. వారి గురించి చట్టాలు ఎఫెక్టివ్‌గా ఉండే విధంగా ఒక సారి ప్రభుత్వం పునరాలోచించాలి. ఈ చట్టాలు ఎఫెక్టివ్‌గా ఉండేలా, వారికి విధిగా అమలయ్యేవిధంగా '' ఈపిఎఫ్, ఇఎస్ఐ వంటి బెనిఫిట్స్'' కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, item No. II of the Agenda.

**4. అత్యంత ప్రజాప్రాముఖ్యం గల విషయాన్ని కాలింగ్ అటెన్షన్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చుట.**

**CALLING ATTENTION TO MATTER OF URGENT PUBLIC IMPORTANCE**

SRI BODAKUNTI VENKATESWARLU: Chairman Sir, I beg to move that:

“The calling attention of the Hon’ble Minister for Endowments regarding "placing the Annual and Audit Reports of T.T.D. on the Table of the House".

MR. CHAIRMAN: Motion moved. Now, statement by the Minister.

శ్రీ సి. రామచంద్రయ్య : తిరుమల తిరుపతి దేవస్థానం అకౌంట్స్ లెజస్లేచర్‌కు తీసుకువచ్చే విషయమై 2010 సంవత్సరంలో కూడా డిస్కషన్ వచ్చింది. అప్పటి ఎండోమెంట్స్ మినిష్టర్ ప్రభుత్వం పరిశీలిస్తుందని ఒక అస్యూరెన్స్ ఇచ్చారు. దానిపై తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ గారి అభిప్రాయం తీసుకోవడం జరిగింది. ఈఓ గారు ఉన్న facts mention చేస్తూ, ప్రభుత్వ నిర్ణయంపై తగువిధమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

Sir, audit is being conducted by State Audit Department. Government has got the power to appoint the auditor and they are appointing. తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ బాడీగా ఎండోమెంట్ యాక్ట్ అనుకూలంగానే ఉంది కానీ It is not local body under the Panchayat Raj Act. ఆ మేరకు హైకోర్టు కూడా జడ్జిమెంట్ ఇచ్చింది.

1.10pm

అంటే ఈ.ఓ. గారు ఒక సర్పంచ్‌గా ట్రీట్ చేయబడతారు అంటే అక్కడ ఉండేటువంటి శానిటేషన్, రెలీజియస్ ఫంక్షన్స్‌కి, మెయింటనెన్స్, అడ్మినిస్ట్రేషన్‌కే ఆయన సర్పంచ్‌గా యాక్ట్ చేయబడుతారు. సర్పంచ్ అనే పదం లేదు. కాని పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం ఇది ఆ డెఫినేషన్ క్రిందకు రావడం లేదు. One school of thought opines that because the funds are being contributed to the exchequer also by the public and TTD is also receiving donations from the public. Hence, when it is being presented to the scrutiny of the Legislature why can't it be presented. కానీ ఈ సందర్భంగా నేను చెప్పేది ఏమంటే, ఈ లోకల్ బాడీ అనే దానికి డెఫినేషన్ లీగల్ ఒపీనియన్ కూడా తీసుకున్నాం. లీగల్ ఒపీనియన్ లోకల్ బాడీ డెఫినేషన్ క్రిందనే వస్తుందనేటువంటది పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారమైతే వారు ఇచ్చారు. But, it was nullified by the High Court judgment. హైకోర్టు, ఇది ఒక ఎండోమెంట్ పర్పస్‌గానే లోకల్ బాడీగా మీరు ట్రీట్ చేయచ్చు గాని, పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం చేయడానికి లేదనేటువంటిది వాళ్లు చెప్పడం జరిగింది. TTD is purely a religious body. అక్కడికి వచ్చినటువంటి భక్తులు ఇచ్చేటువంటి డొనేషన్స్‌తో మెయింటనెన్స్ చేయబడేటువంటి సంస్థ. ఆడిట్ రిపోర్ట్ ప్రభుత్వానికి సమర్పిస్తారు. But, it need not be laid on the table of the House అనేటటువంటిది ఈ డెఫినేషన్స్ ప్రకారం వస్తే ఒక కన్‌క్లూజన్‌కు వచ్చేటువంటి అభిప్రాయం ఉంది. అందువల్ల గౌరవ సభ్యులకు చెప్పేది ఏమంటే..........

MR. CHAIRMAN: Government is always accountable to both the Houses.

SRI C. RAMACHANDRAIAH: Yes Sir. There is one school of thought which opines that when we are the custodians of the public funds here, the same public which is donating there, though majority of funds come from a particular religion, why should not the Government have the control and scrutiny over those funds in the interest of probity and transparency.

MR. CHAIRMAN: Often you are telling to the press and in other meetings also that the Government has always authority over that Institution, including the administration as the Government appoints the Board. So, Government exercises that authority in the administration. That is what you have expressed earlier.

SRI C. RAMACHANDRAIAH: Sir, Government has appointed a Trust. It has reposed confidence among the Trust Members and we have given certain type of autonomy and they have been managing it and it is being audited by the auditors appointed by the Government and there is an annual inspection by a senior IAS officer above the rank of the Executive Officer. So, this also will come to the Government and E.O. will circulate the action taken report to the Government also. One thing is that the Government is the Regulator. We are regulating. We are regulating in such a way that the funds should not be misutilised and the assets should not be misutilised. That is the internal system which we have built and it is functioning. So, I think, basing these two schools of thought, if the Members take an opinion, the Government will consider it.

MR. CHAIRMAN: Any clarification?

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, ఈ అకౌంట్స్ విషయంలో శాసన పరిషత్తులో పేపర్స్ లెయిడ్ ఆన్ ద టేబుల్ అనే కమిటీని నియమించడం జరిగింది. ఆయొక్క కమిటీ విధులు బాధ్యతలలో భాగంగా పబ్లిక్ అండర్ టేకింగ్ కంపెనీలన్నింటితో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతోంది. గతంలో పెండింగ్‌లో ఉన్నటువంటి అకౌంట్స్‌ను క్లియర్ చేయడం జరిగింది. ఈరోజే నాలుగైదు శాఖలకు సంబంధించిన ఆడిట్ రిపోర్ట్స్ సబ్మిట్ చేయడం జరిగింది. దయతో తమరికి విన్నవించుకునేది ఏమిటంటే, ఈ విషయం ఈరోజే కొత్తగా రాలేదు. దేవాదాయ శాఖ మంత్రిగా గాదె వెంకటరెడ్డి గారు ఉన్నప్పుడు కూడా ఈ హౌజ్‌లో అన్నీ శాఖలు కూడా అకౌంట్సు సబ్మిట్ చేశాయి. రెండు హౌజ్‌లు క్లియర్ చేస్తున్నప్పుడు ప్రత్యేకంగా టి.టి.డి.కి ఈ నిర్లక్ష్యం ఏందుకని మాట్లాడినప్పుడు శ్రీ గాదె వెంకట రెడ్డి గారు ఈ నిండు సభలో తప్పని సరిగా టి.టి.డి. కూడా రెండు సభల్లో కూడా అకౌంట్స్ ప్రజెంట్ చేస్తాయని చెప్పడం జరిగింది.

మిష్టర్ ఛైర్మన్ ః శ్రీ గాదె వెంకట రెడ్డి గారు దేవాదాయా శాఖ మంత్రిగారా? అప్పుడు.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ః అవును అధ్యక్షా, దేవాదాయా శాఖా మాత్యులు. ఆ తరవాత నేను, గౌరవ సభ్యులు శ్రీ ఆర్. రెడ్డప్ప రెడ్డి గారు మిగతా కొంతమంది సభ్యులము కలసి ఇన్‌స్పెక్షన్స్‌కి తిరుమలకు వెళ్లాము. అప్పుడు మాట్లాడినప్పటికీ మళ్లీ అదే వైఖరి. ఆ తరవాత తమరి ఛాంబర్‌లో కూడా ఒక సమావేశం ఏర్పాటు చేశారు. తమరి ఛాంబర్‌లో మీరు ఇప్పుడు ఉన్నటువంటి గౌరవ మంత్రి

వర్యులు శ్రీ సి. రామచంద్రయ్య గారు, అప్పుడు ఉన్నటువంటి ఎల్.ఓ.పి. శ్రీ దాడి వీరభద్ర రావు గారు కూడా ఆ యొక్క సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఆరోజు దాదాపు నాలుగు గంటలు చర్చ జరిగిన సందర్భంగా ఎందుకు ఆడిట్ రిపోర్ట్ సబ్‌మిట్ చేయడం లేదని ప్రశ్నించిగా అప్పుడు ఈ.ఓ.గా ఉన్నటువంటి శ్రీ కె.వి. రమణాచారి ఒకటి చెప్పి, మళ్లీ ముఖ్య కార్యదర్శిగా రాగానే పెట్టాలని చెబుతారు. ఇప్పుడు ఉన్నటువంటి ఈ.ఓ. గారు సమస్యలున్నాయని చెబుతున్నారు. ఇంతకుముందు జరిగినటువంటి అన్ని మినిట్స్ డిటేయిల్స్ నా దగ్గర ఉన్నాయి. ( మినిట్స్ డిటేయిల్స్ గౌరవ ఛైర్మన్ గారికి చూపిస్తూ వాటిని ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది.) రెండు సభల్లో ఆడిట్ రిపోర్ట్స్‌ని ప్రజెంట్ చేయాలనే విషయం క్లియర్‌గా ఛైర్మన్ గారు డైరెక్షన్ ఇచ్చినట్టుగా ఈ యొక్క మినిట్స్‌లో ఉంది. గౌరవ దేవాదాయ శాఖా మాత్యులు ఈ యొక్క రిపోర్ట్స్‌ని సి.ఏ.జి.తో కూడా ఆడిట్ చేయాల్సిన అవసరం ఉంది. పబ్లిక్‌ది అయినా, భక్తులది అయినా పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉంది. టి.టి.డి.ని ఎవరు నియమించారు? ప్రభుత్వం నియమించింది. రిపోర్ట్సు ఎవరికి సబ్‌మిట్ చేస్తున్నారు? శాసన సభకు, శాసన మండలికి సబ్‌మిట్ చేస్తున్నారు. దీనిలో మీకు ఉండాల్సిన అభ్యంతరం ఏమిటనేది మాకు అర్థం కావడం లేదు. ఇది 2007 నుండి జరుగుతోంది. కాని దానికి ఇంతవరకు క్లారిటీ లేదు. మేము మాట్లాడినప్పుడు కూడా ధార్మిక సంస్థలు ఏమో చేస్తాయని సమాదానం చాలా వేగ్‌గా వస్తుంది. స్టేట్ ఆడిట్ అక్కడా జరుగుతూ ఉంటే, వారికి హౌజ్‌లో ప్రెజెంట్ చేయడానికి అభ్యంతరం ఏమిటి? కొన్ని సమావేశాల్లో కొన్ని అమెండ్‌మెంట్స్ కావాలని ప్రభుత్వానికి సిపారసు చేయాలని వారు కోరుతున్నారు. అటువంటి అమెండ్‌మెంట్స్‌కి కూడా ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగింది. ఇప్పుడు కమిటీ బాధ్యతలు ఏమిటీ? ఈ రకంగా ఉండడం వల్ల మేము చాలా హర్ట్ అవుతున్నామని కూడా ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను. ఈరోజు ప్రతి చిన్న, చిన్న వాటిలో కూడా చాలా ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలని తెలియజేస్తున్నాము. లిడ్‌క్యాప్ వారి టర్నోవర్ చాలా తక్కువ అయినప్పటికీ కూడా వారు రిపోర్ట్ సబ్మిట్ చేస్తున్నారు. దీనిలో అభ్యంతరం చెప్పవలసిన అవసరం లేదని అనుభవజ్ఞులైన మీరు, గౌరవ మంత్రివర్యులు చెప్పినప్పుడు వాటిని శాసనమండలిలో ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. ఈరోజు కాలింగ్ అటెన్షన్ ఇచ్చి ఈ విషయాన్ని చర్చించాల్సి వచ్చినందుకు బాధపడుతున్నాను.

మ 1.20

మిస్టర్ ఛైర్మన్ ః వెంకటేశ్వర్లు గారూ. . . మీరు ఏమి మాట్లాడతారో దాని గురించి ప్రత్యేకంగా అడగాలి. ఉపన్యాసమిస్తే ఏం లాభం?

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, నేను చెప్పినవాటికి సంబంధించిన నివేదికలన్నింటినీ కూడా మీకు అందజేస్తున్నాను.

(నివేదికను గౌరవ సభాధ్యక్షుల వారికి అందజేశారు)

శ్రీ గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ళ : అధ్యక్షా, ఇంతకుముందు సభ్యులు బోడకుంటి వెంకటేశ్వర్లుగారు చెప్పిన విధంగా ప్రతిరోజూ దేశ వ్యాప్తంగా రెండు కోట్లమందికి పైగా భక్తులు తిరుమలకు వస్తున్నట్లుగా మనం పత్రికలలో చూస్తున్నాము. అయితే అక్కడెన్నో అవకతవకలు జరిగాయనీ, వజ్రాలు, బంగారం భద్రపరచడంలో అవకతవకలు జరిగాయనీ రోజూ మనం వింటున్నాము. ప్రభుత్వమే చేయిస్తున్న ఆడిట్ నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తున్నప్పటికీ, ఈ రెండు సభలకు సమర్పించడానికి కమిటీకి కానీ, కార్యనిర్వహణాధికారికి కానీ ఉన్న ఇబ్బందేమిటో నాకర్థం కావడంలేదు. అలాగే ఆంధ్రప్రదేశ్ నుండి ఛార్‌దామ్ యాత్రకు వెళ్ళిన ఎంతో మంది భక్తులు ఉత్తరాఖండ్ వరదలలో చిక్కుకున్నారనీ, వారికి మూడు, నాలుగు రోజుల నుండి ఆహారం కూడా లేదనీ టి.విలలో, పత్రికలలో వార్త వస్తోంది కాబట్టి వారిని వెంటనే రాష్ట్రానికి తిరిగి తీసుకురావడానికి ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : గంగాధర్ గౌడ్ గారూ . . . మనం మాట్లాడుతున్న అంశానికి దీనికి ఏమి సంబంధం? దానికి స్పెషల్ మెన్షన్ చేయవచ్చు కదా? విషయం పక్కకెళ్ళిపోయి సీరియస్‌నెస్ పోతుంది.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన విషయంలో మన ఆంధ్రరాష్ట్రం నుండే కాకుండా భారతదేశంలోని అనేకమంది భక్తులు ఎక్కువ మొత్తంలో విరాళాలిచ్చి ఆ క్షేత్రాన్ని కాపాడుతున్నారు. అయితే ముఖ్యంగా టిటిడి ఇ.ఓ, డిప్యూటీ ఇ.ఓ, పాలకమండలి సభ్యులను ప్రభుత్వమే నియమిస్తోంది. అలాగే అక్కడ అవసరమైన భద్రతా దళాలను కూడా ప్రభుత్వమే అందజేస్తోంది. అయితే ఆడిట్ నివేదికలను అందజేయమంటే ఇబ్బందేమిటని గతంలో కూడా దేవాదాయ శాఖమంత్రిగారికి చెప్పిన మాట వాస్తవం. అక్కడ జరుగుతున్న విషయాలకు సంబంధించి చాలామంది సభ్యులు ఆందోళన చెందుతున్నారు. దొంగతనంగా టికెట్స్ అమ్ముతున్నారనీ, దోపిడీ జరుగుతోందనీ, లడ్డూలు వేరే రకంగా దారి మళ్లుతున్నాయనీ అనేక రకాల ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం అజమాయిషీ లేకుండా అక్కడ ట్రస్ట్ లాగా కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి దీనిని తీవ్రమైన అంశంగా పరిగణించి, టి.టి.డి. ఆడిట్ నివేదికలను తప్పనిసరిగా సభలో పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ బచల పుల్లయ్య : అధ్యక్షా, పేపర్స్‌లెయిడ్ కమిటీలో నేను కూడా సభ్యుడిని కాబట్టి, ఆ రోజు జరిగిన సమావేశంలో నేను కూడా ఉండడం జరిగింది. అందుకే ఒకసారి ఈ విషయాన్ని మీ దృష్టికి

తీసుకువద్దామనే ఉద్దేశ్యంతో మీ అనుమతి తీసుకోవడం జరిగింది. అక్కడ వచ్చే ఆ డబ్బంతా కూడా శ్రీ వేంకటేశ్వరస్వామి మీద ఉన్నటువంటి భక్తితో భక్తులు అందజేసినది. మేము కమిటీ సమావేశం కొరకు వెళ్ళినపుడు ఆడిట్ నివేదికలు ఎందుకు సమర్పించడంలేదని అడిగితే, అలా ఇవ్వాలని మా రూల్స్‌లో లేదనీ, ఏదైనా ఉంటే ప్రభుత్వానికి, మంత్రిగారికి చెప్పండి వారి నుండి ఉత్తర్వులు వస్తే మేము ఇస్తామని అధికారులు చెప్పడం జరిగింది. భక్తుల నుండి వచ్చే డబ్బుకు పారదర్శకత ఉండాలని అందరూ అనుకోవడం సహజమే. కాబట్టి మిగతా ప్రభుత్వ శాఖలలో ఏ విధంగా పారదర్శకత ఉందో, కచ్చితంగా ఇక్కడున్న డబ్బుకు కూడా ఆ విధంగా ఉండాలనీ, ఆ డబ్బుకు జమా, ఖర్చులు తెలియజేయాల్సిన అవసరమైతే ఉంది. కాబట్టి దీనిపై ఒక చట్టం తీసుకుని వచ్చి, తప్పనిసరిగా దానికి పారదర్శకత కల్పించి ఒక నివేదిక అందజేసే విధంగా చూడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన వివరణ వల్ల మాకు ఎటువంటి స్పష్టత రాలేదు. మరింత గందరగోళం నెలకొంది. ఎందుకంటే ఆ వివరణలోని రెండవ పేజీ చివరి వాక్యంలో "ఆడిట్ నేవిదికను రాష్ట్ర శాసనమండలిలో ప్రవేశపెట్టే విషయాన్ని 22.07.2010న సభా సమక్షంలో పత్రాలను ఉంచే కమిటీలో చర్చించడమయింది. ఆడిట్ నివేదికలను శాసనమండలిలో ప్రవేశపెట్టడానికి ఒక నిబంధనను చేయడానికి 1987, దేవాదాయ చట్ట సవరణ కోసం అవసరమైన చర్యలను తీసుకోవలసిందిగా కమిటీ సూచించింది" అన్నారు.

అలాగే చివరి పేజీ చివరి పేరాలో వారి అభిప్రాయం చెప్పే దగ్గర " న్యాయశాఖ అభిప్రాయం, గౌరవ హైకోర్టు ఉత్తరువులు అలాగే టిటిడి వాదనలు భిన్నంగా ఉన్నాయి. దీని దృష్ట్యా ఆడిట్ నివేదికలను శాసనమండలి సమక్షంలో ఉంచే అంశాన్ని అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి పరిశీలించాలని, అడ్వకేట్ జనరల్ అభిప్రాయాన్ని పొందిన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం ఆడిట్ నివేదికలను శాసనమండలి సమక్షంలో ఉంచేందుకు ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకోవాలని ప్రతిపాదించడమయింది" అన్నారు. ఎవరు ప్రతిపాదించేది? నిర్ణయం తీసుకోవాలని పేపర్స్ లెయిడ్ కమిటీ ప్రతిపాదించింది. మీరు నిర్ణయం తీసుకున్నారా? లేదా? నిర్ణయం తీసుకుంటాము కొంచెం సమయమివ్వండి అని ఏదో ఒకటి ఉండాలి కదా? మంత్రిగారు ఏమి ప్రతిపాదించారో మాకర్థంకాలేదు. స్పష్టంగా చెప్తే బాగుంటుంది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మేము ఇంకా స్పష్టమైన వివరణ వస్తుందనుకున్నాము. గతంలో ఎన్నోసార్లు ఈ విషయాన్ని ఇదే శాసన పరిషత్తులో ప్రస్తావించడం కూడా జరిగింది. అక్కడ బోర్డును ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. ప్రభుత్వానికి వారు ఆడిట్ నివేదికను సమర్పిస్తారు. ఆ నివేదికను గురించి శాసన మండలిలో ప్రస్తావించాలనే విషయం ఆ చట్టంలో లేదని కార్యనిర్వహణాధికారి

ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పుడు దోషి ఎవరంటే ప్రభుత్వమే. శాసనమండలిలో ప్రస్తావించడానికి ప్రభుత్వమెందుకు అనుమతించడంలేదు? కాబట్టి మంత్రిగారు దీనిపై స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ కె.స్వామిగౌడ్ : అధ్యక్షా, మంత్రిగారు చెప్పినదానికర్థం అది స్థానిక సంస్థ అయితే అటు గ్రామ పంచాయతీ కాకపోతే, ఇటు గ్రామ పంచాయతీ అయినట్లుగా ఉంది. అయితే గ్రామ పంచాయతీగా గుర్తిస్తే ఒక బాధ, లేకపోతే మరొకబాధ అని రెండు అర్థాలు వచ్చేటట్లుగా ఉంది. ప్రభుత్వం ఏర్పాటు చేసింది కనుక ప్రభుత్వానికి మాత్రం నివేదికలిస్తున్నారు. కానీ శాసనమండలికి ఇవ్వడానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందేమటి? ఈ శాసనమండలిలో ఉన్న సభ్యులు కానీ, శాసనమండలి కానీ ప్రభుత్వంలో అంతర్భాగమవునా, కాదా? దీనికేమైనా విలువ ఉందా? లేదా?

మ.1.30

మొట్టమొదటగా వీళ్లు చేసిన పని ఏమిటంటే, మాకు ఇచ్చిన రిపోర్టులన్నీ కూడా మీరు ఒకసారి పరిశీలించినట్లయితే, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అని వ్రాసిన పుస్తకాలలో ఇక మిగిలిపోయిన పుస్తకాల మీద స్టాంపు వేసి కౌన్సిల్‌కు పంపించారు. అంటే, కనీసం పుస్తకాలను ముద్రించడానికి ప్రభుత్వానికి ఓపిక లేదు. ఆ పరిస్థితి ఉత్పన్నమైనది కాబట్టి, సహజంగానే సమాధానాలన్నీ కూడా ఇలాగే ఉంటాయి. అందువల్ల మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమిటంటే, ఈ విధంగా ఈ సభకు ఇవ్వాలనుకునేటప్పుడు అందరూ కలిసి ఏకపక్షమై దీనిని రద్దుచేస్తే మంచిదేమో ఆలోచించండి.

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రభుత్వం రిపోర్టులు ఎందుకు తెప్పిస్తారంటే, ప్రభుత్వం వీటిని పర్యవేక్షిస్తుంది. సభ్యుల అభిప్రాయాలు దుర్వినియోగం కాకుండా ఉండే విధంగా చేయడానికే. The Government is monitoring and is regulating too. గవర్నమెంటు మానిటర్ చేస్తోందని, రెగ్యులేట్ చేస్తోందని చెప్పడానికే నేను ప్రభుత్వానికి రిపోర్టులు వస్తున్నాయని చెప్పాను. The Government is not concealing anything. నేను ఏదీ కూడా దాచిపెట్టడం లేదు. ఇది టోటల్‌గా ట్రాన్స్‌పరెంటుగా ఉంది. నేను సభలో కొన్ని చెప్పకూడని అంశాలు ఉన్నాయి. అవి చాలా సెన్సిటివ్ అంశాలు. This is purely a religious body. As such, the Institutions belonging to other religions, their reports are not tabled in the House. With all your wisdom, the House can take a decision and the Government is prepared for that. ఇక్కడ ఏం ఉందంటే, The State Audit Act does not obligate the Tirumala Tirupati Devasthanams Trust to be treated on par with local authorities. We are being regulated by certain Acts, which we have formulated and in addition to this, we are being regulated by Judiciary in interpreting the said Act. Within the framework, we have to work. Despite all these constraints, we are giving the governance to the people. అదే విధంగా, ప్రభుత్వానికి ఏదో దాచిపెట్టాలని, లేకపోతే అక్కడ ఏదో

దుర్వినియోగం అవుతోందనే అంశాలు కరెక్టు కాదని నా అభిప్రాయం. It will not send a good message. టిటిడి అనేది ఒక పెద్ద ఆర్గనేజేషన్. We are receiving laurels from various quarters, including the foreign countries. మనకు విదేశాల నుంచి కూడా ఈ ఇన్‌స్టిట్యూషన్‌ను బ్రహ్మాండంగా రన్ చేస్తున్నారని, దాదాపు 70 నుంచి 80 వేల మంది రోజూ సందర్శిస్తారని, 40, 50 వేల మందికి ఉచితంగా అన్నదానం జరుగుతుందనీ, అక్కడ ఉండే పరిస్థితులను బట్టి ఆర్జిత సేవలు మొదలైన వాటిని రెగ్యులేట్ చేస్తూ, అటానమస్‌గా ఒక బాడీని పెట్టాము. ఎందుకంటే, for everything, they cannot see the Government, they cannot come to the Government. I do admit that. ప్రజల దగ్గర నుండి వసూలుచేసినటువంటి డబ్బు ఏ విధంగా మనం ఇక్కడ సంరక్షకులుగా ఉన్నామో, అదేవిధంగా దానికి కూడా ప్రభుత్వం సంరక్షణగానే ఉంది కాబట్టి, దానికి నివేదికలు సబ్మిట్ చేస్తున్నారు. ఇక్కడ ఉండే లీగల్ అంశాల వలన మనం కొన్ని పనులను చేయలేకపోతున్నాము. Secondly, it is purely a religious body. ఈ రెండు సభలలోను టేబుల్ పైన పెట్టడానికి అకౌంట్లను ప్రభుత్వానికి ఏ మాత్రం అభ్యంతరం లేదు. దానికి చట్టాన్ని సవరించవలసినవసరం ఉంది. చట్టం ప్రకారమే ఇప్పుడు జరుగుతోంది. రెండు సభల టేబుల్ పైన నివేదికలను పెట్టాలంటే, చట్టం సవరించాలి. కొన్ని చట్ట సవరణలు తీసుకువస్తే, తప్పకుండా ప్రభుత్వం దానిని అమలుచేస్తుంది. ఈ అంశాలను మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెడతాము. తమ ద్వారా గౌరవ సభ్యులకు మరొకసారి మనవిచేసేదేమిటంటే, చిన్న చిన్న ప్రెస్ రిపోర్టులు ఏ విధంగా వస్తున్నాయో అందరికీ తెలుసు. ఇటువంటివన్నీ మనం డైజెస్ట్ చేసుకునే నేపథ్యంలో అక్కడ చెడుగా జరుగుతున్నదనే అంశం కూడా కరెక్టు కాదు. ఇంత పెద్ద ఆర్గనైజేషన్ అన్నప్పుడు చిన్న చిన్న లాప్సెస్ కూడా జరుగుతూ ఉంటాయి, దానిని నేను కాదనడం లేదు. లక్షమంది భక్తులు వచ్చే ప్రాంతంలో వారికి కలుగజేసే సదుపాయాలలో కూడా చిన్న చిన్న లోటుపాట్లు ఉంటాయి. ప్రతిరోజూ 40 వేల మందికి మించి అక్కడ అంతకన్నా ఎక్కువ మందికి ఒక రోజు నిల్వ ఉండడానికి అక్కడ సదుపాయాలు కలుగజేయలేము. కొండపైన ecological destruction జరిగిపోతోంది. క్రింద కడదామంటే, భక్తులు క్రింద ఉండడానికి ఇష్టపడడం లేదు. కొండపైనే నిద్ర చేయాలంటారు. ఇటువంటి సమస్యలన్నీ అక్కడ ఉన్నాయి. అందువల్ల, దీనిని ఒక కమర్షియల్ ఆర్గనైజేషన్‌గా పరిగణించడానికి ఏ విధంగానూ చర్చించడానికి కూడా అవకాశం లేదు. ఇందులో చాలా సెంటిమెంట్లు కూడా తోడయ్యాయి కాబట్టి, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని తగిన నిర్ణయం తీసుకోండి. The Act has to be amended and I will bring to the notice of the Hon'ble Chief Minister.

మిస్టర్ ఛైర్మన్ : పూజ, ఆగమ శాస్త్రాలు ఇవన్నీ మతపరమైనవి. దానికి సంబంధించి ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదు. The Government has no interference as far as Agam Shastra is concerned. నిత్యపూజలు, ఆచార వ్యవహారాలకు సంబంధించి ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు. దీనిని ఎవరైనా అంగీకరించవలసిందే. గతంలో దేవాదాయ శాఖ మంత్రులు

తప్పకుండా ఈ అంశాలను సభలో పెడతామని చెప్పారు కానీ ఇప్పటివరకూ జరగలేదు. The reports with the Government, which have already been received are not placed before the House. అంతేగానీ, రెండు హౌస్‌లకు ఇచ్చి, వాటి చేత అప్రూవల్ తీసుకోమని కాదు. The information has to be shared. ఎందుకంటే, ఇది పబ్లిక్ మనీ. గతంలో ఉన్న మంత్రిగారు కూడా మాకు నివేదికలు వస్తున్నాయి, వాటిని మేము టేబుల్ పైన పెడతామని అన్నారు. We have got great respect and sentiments to the religious performance of Temple, the Endowments Department as also the Government. ఈ విషయాన్ని మరొకసారి ఆలోచించండి. You have to be liberal in sharing the views of both the Houses also.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, పై అంశానికి సంబంధించి క్లారిటీ ఇవ్వమని మీరు చెప్పారు. గతంలో కూడా తమరు చెప్పారు. హౌజ్‌లో దేవాదాయ శాఖామంత్రి కూడా చెప్పారు. అయినప్పటికీ కూడా ఆలస్యం జరుగుతోంది. ఇప్పటికీ ప్రస్తుత మంత్రిగారు కూడా సరిగ్గా సమాధానం చెప్పలేదు. సభ్యులయొక్క అభిప్రాయాన్ని తీసుకుని, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళాలి. అంతేగాకుండా కాగ్‌తో కూడా ఆడిట్ చేయించవలసినవసరం ఉంది. ఆ రకంగా ఆడిట్ చేయించి, తక్షణమే ఉభయ సభలలోనూ, నివేదికలను ప్రెజెంట్ చేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తూ, డిమాండ్ చేస్తున్నాను. ఇది ఒక మంచి సాంప్రదాయంగా ఉంటుంది. గౌరవ ఛైర్మన్‌గారు చెప్పిన డైరెక్షన్ ప్రకారం గౌరవ మంత్రిగారు చేయవలసిన అవసరం ఉందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

SRI C. RAMACHANDRAIAH: I can appreciate the sentiments and opinion expressed by the Hon'ble Members. Every pie that is being contributed to the treasury of the TTDs has to be spent for the purpose, for which, it has been donated. అందులో ఏమీ అనుమానం లేదు. ప్రభుత్వానికి వేరే ఆలోచన లేదు. కానీ, కొన్ని constraints వలన మేము ఏమీ చేయలేకపోయాము. ఉభయ సభలు ఒక నిర్ణయానికి వస్తే, వాటి ప్రకారం మేము చేయడానికి సిద్ధంగా ఉన్నాము. కానీ, ఒకటి తమ ద్వారా తెలియజేసేదేమిటంటే, మనం ఏదో ఒక కమర్షియల్ ఆర్గనైజేషన్ క్రింద చేయడానికి కాదు. నేను మొదట్లో మంత్రిగా వచ్చినప్పుడు I have gone to the extent of writing to the Minister for Finance that why, these accounts should not be audited by the Comptroller & Auditor General? It ensures proprietary Audit, it ensures the performance Audit and it ensures Financial Audit too. కాబట్టి, కాగ్ చేత అవన్నీ చేయించడానికి తగిన చర్యలు తీసుకున్నాము. కానీ, అది కాగ్ ఆడిట్ పరిధిలోకి వస్తుందా, రాదా అనే నిర్ణయం ఇంకా జరగలేదు. కాబట్టి, ఈ అంశాలపై మేము ఏమీ వెనక్కి వెళ్ళడం లేదు. నేను ఎందుకు చెపుతున్నానంటే, ఇప్పటికే internal systems, internal controls పెట్టి ఉన్నాం. That itself will serve the purpose. ఈ రెండు టేబుల్సుమీద పెట్టాలనేటప్పుడు కొంత వైడ్ డిస్కషన్ జరిగింది. It has got wider ramifications. I am constrained to admit that. I will leave it to the wisdom of the House.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః సార్, ఇదే సమాధానం 2007వ సంవత్సరం నుంచి వస్తోంది. ఇప్పుడూ అదే సమాధానం వచ్చింది. గతంలో దేవాదాయ శాఖా మంత్రి చెప్పిన ప్పటికీ కూడా ఇంకా మేము ముఖ్యమంత్రిగారికి వ్రాస్తాము, చేస్తాము, ఇటువంటి సమాధానాలే వస్తున్నాయి. ఇందులో ఎటువంటి ఇబ్బందులు లేనప్పుడు టేబుల్ పైన పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? ఈ విషయంలో ట్రాన్స్‌పరెంటుగా ఉండవలసినవసరం ఎంతైనా ఉంది. వీటిని ఇంకా ఎందుకు సాగదీస్తున్నారు. వీటిని టేబుల్ పైన పెట్టమని చెప్పండి.

శ్రీ సింగం బసవ పున్నయ్య ః ఏమిటి పెట్టేది...

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః ఈ అంశాలలో ఎందుకు వ్యగ్యం వస్తుంది. సభలో సంబంధిత శాఖా మంత్రి చెప్పిన విషయం అమలు కాదా? మంత్రిగారంటే ప్రభుత్వం కాదా? నిండు సభలో ఆ విషయాలు చెప్పినా, ఎందుకు అమలు కావడం లేదు? లేకపోతే వాటిని తీసెయ్యండి. అసలు అకౌంట్సులోనుంచే తీసెయ్యండి, వాళ్ళ ఇష్టం వచ్చినట్లు చేసుకోమనండి. మిగతా కార్యక్రమాలన్నీ జరుగుతూనే ఉన్నాయి కదా.

1.40pm

ఈరోజు రెండు లక్షల ఆదాయం వున్న టెంపుల్‌కి కూడా నోటిఫికేషన్ ఇస్తారు. టిటిడి ని రాత్రికి రాత్రి నింపేస్తారు. అదే రకంగా చేసుకోండి. సార్, నేను స్పెసిఫిక్‌గా సబ్జెక్టు ఫాలో అయి మాట్లాడుతు న్నాను. ఈ రకంగా చేస్తాం, చేస్తాం అంటే ఎలా? 2007 నుంచీ చేస్తూనే ఉన్నారు, ఈ కౌన్సిల్ వచ్చిన ప్పటి నుంచీ చేస్తూనే ఉన్నారు. ఇంకెప్పుడు? 2013 వచ్చింది. ఒక టెర్మ్ అయిపోయింది. ఆరు సంవ త్సరాల టెర్మ్ అయిపోయింది, వాళ్లు వెళ్లిపోయారు. ఇప్పుడు ఏడవ సంవత్సరం అవుతోంది. ఈ విషయం మీద ప్రభుత్వం నుంచి స్పష్టంగా హామీ రావాలి.

MR. CHAIRMAN: Endowments Minister categorically made a statement on the floor of this House. Implement that. That's all.

SRI C. RAMACHANDRAIAH: Chairman Sir, it needs amendment of the Act, Hon’ble High Court judgment is also there which goes against the demand of the Members.

మిస్టర్ ఛైర్మన్ః అది వచ్చి రెండేళ్లయింది, ఏమి యాక్షన్ తీసుకున్నారు?

శ్రీ సి. రామచంద్రయ్య: సార్, అది లీగల్ ప్రాసెస్. మీరు eminent advocate. ఈ దేశంలో jurisprudence ఏవిధంగా ఫంక్షన్ చేస్తోందో మీకు తెలుసు . ఎంత ఎఫెక్టివ్‌గా, ఎంత ఫాస్ట్‌గా వుందో మీకు తెలుసు .

## 5. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు.

MR. CHAIRMAN: Now, **Item No. III** of the Agenda.

All the Papers are deemed to have been laid on the table of the House.

**PAPERS LAID**

1. A copy in each of the 52nd and 53rd Annual Report and Accounts of the Andhra Pradesh State Warehousing Corporation for the years 2009-10 and 2010-2011, as required under Section 31(11) of Warehousing Corporation's Act, 1962.

2. A copy in each of the Annual Reports of the Andhra Pradesh Tribal Power Company Limited for the years 2008-09, 2009-10, 2010-11 and 2011-12, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

3. A copy in each of the 7th, 8th, 9th and 10th Audit Reports of the Andhra Pradesh Pollution Control Board for the years 2009-10 and 2010-11, as required under Section 40(7) of Water (Prevention & Control of Pollution) Act, 1974, along with the reasons for delay.

4. A copy in each of the Annual Reports and Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the years 2010-11 and 2011-12, as required under Section 619-A(3) of Companies Act, 1956.

## 6 . ( 2013-14) శాఖా సంబంధిత స్థాయీ సంఘాల నివేదికలను సభా సమక్షంలో ఉంచుట.

Now, **Item No. IV** of the Agenda.

**IV. LAYING OF REPORTS OF THE DEPARTMENTALLY RELATED STANDING COMMITTEES FOR THE YEAR (2013-2014)**

**Item No. IV (1):**

MR. CHAIRMAN: Mr. T. Bhanu Prasad Rao, move the Departmentally Related Standing Committees Report.

SRI T. BHANU PRASAD RAO: Chairman Sir, I beg to lay:

“That the Reports of the Departmentally Related Standing Committee on Infrastructure Development-I on the following demands i.e., VIII – Transport Administration, XI – Roads, Buildings and Ports.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Infrastructure Development-I on the following demands i.e., VIII – Transport Administration, XI – Roads, Buildings and Ports.” be adopted?

(PAUSE)

The Motion is carried and the Departmentally Related Standing Committee Report was adopted.

**Item No. IV (2):**

MR. CHAIRMAN: Mr. M.S. Prabhakar Rao, move the Departmentally Related Standing Committees Report.

SRI M.S. PRABHAKAR RAO: Chairman Sir, I beg to lay:

“That the Reports of the Departmentally Related Standing Committee on Urban Development on the following demands i.e., XVII – Municipal Administration and Urban Development, XVIII – Housing.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Urban Development on the following demands i.e., XVII – Municipal Administration and Urban Development, XVIII – Housing.” be adopted?

(PAUSE)

The Motion is carried and the Departmentally Related Standing Committee Report was adopted.

**Item No. IV (3):**

MR. CHAIRMAN: Mr. P.J. Chandra Sekhara Rao, move the Departmentally Related Standing Committees Report.

SRI P.J. CHANDRA SEKHARA RAO: Chairman Sir, I beg to lay:

“That the Reports of the Departmentally Related Standing Committee on Employment Generation on the following demands i.e., XX – Labour and Employment, XXXIX – Information Technology and Communications, XXXVII – Tourism, Art and Culture.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Employment Generation on the following demands i.e., XX – Labour and Employment, XXXIX – Information Technology and Communications, XXXVII – Tourism, Art and Culture.” be adopted?

(PAUSE)

The Motion is carried and the Departmentally Related Standing Committee Report was adopted.

**Item No. IV (4):**

MR. CHAIRMAN: Mr. Peerukatla Viswa Prasada Rao, move the Departmentally Related Standing Committees Report.

SRI PEERUKATLA VISWA PRASADA RAO: Chairman Sir, I beg to lay:

“That the Reports of the Departmentally Related Standing Committee on Agriculture on the following demands i.e., XXVII – Agriculture, XXVIII – Animal Husbandry and Fisheries, XXX – Co-operation, XXXVIII – Civil Supplies Administration.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Agriculture on the following demands i.e., XXVII – Agriculture, XXVIII – Animal Husbandry and Fisheries, XXX – Co-operation, XXXVIII – Civil Supplies Administration.” be adopted?

(PAUSE)

The Motion is carried and the Departmentally Related Standing Committee Report was adopted.

**Item No. IV (5):**

MR. CHAIRMAN: Mr. B. Venkata Rao, move the Departmentally Related Standing Committees Report.

SRI B. VENKATA RAO: Chairman Sir, I beg to lay:

“That the Reports of the Departmentally Related Standing Committee on Health on the following demands i.e., XVI – Medical and Health, XXV – Women, Child and Disabled welfare.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Reports of the Departmentally Related Standing Committee on Health on the following demands i.e., XVI – Medical and Health, XXV – Women, Child and Disabled welfare.” be adopted?

(PAUSE)

The Motion is carried and the Departmentally Related Standing Committee Report was adopted.

శ్రీ యం.వి.యస్.శర్మ: సార్, ఇది ప్రివిలేజ్ ఇష్యూ. అందరికీ సంబంధించిన సమస్య. సిడిపి ఫండ్స్‌కు సంబంధించి ప్లానింగ్ డిపార్టుమెంటు 19.4.2010 న ఒక సర్క్యులర్ ఇచ్చింది. అందులో ఏముందంటే, ఇన్‌ఛార్జ్ మంత్రిగారు రూ. 50లక్షలు, ఎమ్మెల్సీ గారు రూ.50లక్షల పనులు ఇవ్వవచ్చని, ఎమ్మెల్సీగారు మంజూరీ చేయడానికి పెట్టిన వాటికి ఇన్‌ఛార్జ్ మంత్రిగారి ఆమోదం కావాలి కానీ ఇన్‌ఛార్జ్ మంత్రిగారు ఇచ్చినవి ఎమ్మెల్సీగారికి తెలియకుండా ఇచ్చేయ వచ్చని ఉంది. అవి మాపేరు మీద జరుగు తున్న పనులు. నాకు తెలియకుండా పనులు ఇస్తే, ఎక్కడో నియోజకవర్గంలో తిరుగుతున్నపుడు, మీరి చ్చారు సార్ అని అంటే, ఇచ్చామా అని నేను అనుకోవాలి. ఇన్‌ఛార్జ్ మంత్రిగారు రూ.50లక్షల పనులు ఇవ్వవచ్చు, దానిపట్ల అభ్యంతరం పెట్టడం లేదు కానీ with the concurrence of the M.L.C. అని ఉండేలా ఆ సర్క్యులర్‌ను మార్చాలి. లేకపోతే మా ప్రివిలేజ్‌కి భంగం కలుగుతుంది సార్. లేదు, మీ ప్రమేయం లేదంటే మాకు రూ.50లక్షల నిధులేనని చెప్పండి. మాకు తెలియకుండా మాపేరు నిధులు మంజూరైపోతే అది మా హక్కులకు భంగకరమని మేము అనుకుంటున్నాం . తమరు జోక్యం చేసుకుని సర్క్యులర్‌ను ప్రాపర్‌గా మార్చి ఇచ్చేలా చేయాలని కోరుతున్నాను.

(ఈదశలో సభ్యులు శ్రీ ఉళ్లోళ్ల గంగాధర్ గౌడ్ మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని ఛైర్మన్‌గారిని కోరారు.
)

MR.CHAIRMAN: Automatically it goes to the section. Examine చేస్తారు. Concerned department కి వెళుతుంది. It goes to the Privilege Committee also. We have to pinpoint the Government. గవర్నమెంటు మన దగ్గరకు రావాలి, మనమెక్కడ వాళ్ల దగ్గరికి పోతాం.

7. లఘు చర్చ.

ఎస్‌సి.ఎస్‌టి. ఉపప్రణాళిక అమలు కోసం తీసుకున్న చర్యలుగురించి.

**Now, Item No.V of the Agenda.**

**<u>SHORT DISCUSSION ON SC, ST SUB-PLAN</u>**

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు: ధన్యవాదాలు అధ్యక్షా. యస్సీ యస్టీ సబ్‌ప్లాన్ చట్టం తీసుకొచ్చి నందుకు ఈ చట్టసభలు రెండూ కూడా అభినందనీయమైనవే. యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్ నిధులను విని

యోగించే క్రమంలో, ఆ చట్టానికి సంబంధించిన అనుబంధ రూల్స్‌ను ఫ్రేమ్ చేసి, ఆ రూల్స్‌ను మండలిలో ప్రవేశపెట్టినట్లయితే ఆ రూల్స్‌ను ఇంప్రూవ్ చేయడానికి, స్ట్రెంగ్తెన్ చేయడానికి సభ్యులు ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే అవకాశం వుండేది. కానీ రూల్స్ ఫ్రేము చేయడంలో జరుగుతున్నటువంటి ఆలస్యం గానీ, జాప్యం గానీ, నిర్లక్ష్యం గానీ అది లబ్ధిదారులకు, యస్సీ యస్టీ ప్రజల ప్రయోజనాలకు నష్టం కలుగుతుందనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకరాదలిచాను. ఈ నిధులను ప్రక్కదారి పట్టించినా, దుర్వినియోగమైనా సంబంధిత అధికారుల మీద కానీ, బాధ్యులైన వారి మీద ఏవిధమైన చర్యలకు ఈ చట్టంలో ప్రతిపాదనలు లేనందు వల్ల ప్రభుత్వం యొక్క జవాబుదారీతనం సంపూర్ణంగా లోపించింది. ఈ లోపాన్ని సరిజేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వం వారు గమనించాలని కోరుతున్నాను.

1.50 pm

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను అమలు పరచే దిశలో ప్లాన్ బడ్జెట్‌లో వారి జనాభా ప్రాతిపదికన నిధులను కేటాయింపులు జరిపినప్పుడు ప్రజలందరికీ సంబంధించినటువంటి సాధారణ పనుల కోసం అంటే.. ప్రాజెక్టు నిర్మాణాలకు, జాతీయ రహదార్ల నిర్మాణాలు మొదలైన వాటి కోసం వీరి జనాభా నిష్పత్తి ప్రకారంగా ఈ నిధుల నుండి తీసి ఖర్చు పెట్టడమనేది ప్లానింగ్ కమీషన్ ఇచ్చిన మార్గదర్శకాలకు కాని, ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు సంబంధించిన మౌలిక సూత్రాలకు కాని విరుద్ధంగా ఉంటుందనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ విధంగా జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. తరువాత, మొత్తం నీటిపారుదల వ్యవహారాలకు సంబంధించి భారీ ప్రాజెక్టులకు, చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాల కోసం, వాటి నిర్వహణ కోసం ఈ ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ నిధులను కేటాయించడం జరుగుతోంది. మొత్తం ఎస్సీ, ఎస్టీల ఆధ్వర్యంలో ఉన్న సాగు భూమి దామాషా ప్రకారం ఆ భూములకు సాగు సౌకర్యాలు కల్పించడానికి ఈ నిధుల నుండి ఖర్చు పెడితే ఫరవాలేదు కాని, వాళ్ల చేతుల్లో ఉన్న భూమి యొక్క పర్సంటేజీ తక్కువగా ఉన్నప్పుడు జనాభా నిష్పత్తి ప్రకారంగా ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌లో కేటాయించిన నిధుల నుండి పైసలు తీసి వాళ్ల చేతుల్లో లేని భూముల అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడమనేది సమంజసమైన విషయం కాదని మనవి చేస్తున్నాను. ఒకవేళ అలా ఖర్చు పెట్టాలన్నా కూడా ఎస్సీ, ఎస్టీల చేతుల్లో సాగవుతున్న భూమి టోటల్ కల్టివబుల్ ల్యాండ్‌లో ఎంత శాతం ఉందో ఆ మేరకు మాత్రమే ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ నిధుల నుండి కేటాయించవలసిన అవసరం ఉంటుంది. అలా కాకుండా, జనాభా ప్రాతిపదికన ఈ నిధులను ఖర్చు పెట్టడం వల్ల వారికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇంతకుముందు మనవి చేసినట్లుగా.. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి మొత్తం వివరాల జోలికి పోవలసిన అవసరం ఇప్పుడు లేదు కాని, గతంలో జస్టిస్ పున్నయ్య గారి కమిటీ కొన్ని రూల్సును, మార్గదర్శకాలను, సిఫారసులను చేసింది. తరువాత ఏర్పాటు చేసిన కోనేరు రంగారావు గారి కమిటీ కూడా చేసిన కొన్ని సిఫారసులను రాష్ట్ర

ప్రభుత్వం ఆమోదించింది. ఈ కమిటీ చేసిన సిఫారసులలో రెండు, మూడు విషయాలను మాత్రమే ఆమోదించడం లేదనీ, మరి కొన్నింటిని పరిశీలిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఆ కమిటీలను ప్రభుత్వమే నియమించింది కాబట్టి వారు ఇచ్చినటువంటి నివేదికలను ఆధారంగా చేసుకొని రూల్సును తయారు చేయడంలోనూ, సబ్-ప్లాన్ చట్టాన్ని రూపొందించడంలోనూ అనేక తేడాలు, అనేక కాంప్రమైజ్‌లున్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే, ఎస్సీ, ఎస్టీలలో దాదాపు 50, 60 ఉప కులాలున్నాయి కనుక వీరికి సంబంధించి జనాభా లెక్కలు ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉన్నాయా? మొత్తం మీద 16 శాతం , 6 శాతం అనే గంపగుత్త లెక్కలు కాకుండా ఎస్సీలలో ఉన్న ఉప కులాలు, ఎస్టీలలో ఉన్నటువంటి ఉప జాతుల సంఖ్య ఎంత అనే విషయాన్ని ధృవీకరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విధంగా ధృవీకరించని పరిస్థితులలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులు వారిలో నోరు కలిగిన ఏ ఒకటో, రెండో ఉప కులాల వారికి మాత్రమే అలాట్ అయి వాళ్లు మాత్రమే ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ విధంగా జరగకుండా ఎస్సీలలోనూ, ఎస్టీలలోనూ ఉన్న ఆయా ఉప కులాలకు, ఉప జాతులకు చెందిన జనాభాను నిర్ధారణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే, ప్లానింగ్ కమీషన్ ఇచ్చినటువంటి రిపోర్ట్, వారు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారంగా వారిలో మరింత వెనుకబడి ఉన్న వారి మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీలలో కూడా అసలు లెక్కలలోకి రాని వారు చాలామంది ఉన్నారు కాబట్టి వారిని గుర్తించి ఈ ప్రయోజనాలను వారికి కల్పించే నిమిత్తం అవసరమైన ప్రొవిజన్స్‌ను ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీలను యూనిఫార్మ్‌గా అభివృద్ధి చేసే లక్ష్యమైతే ఉంది కాని, దానికి కావలసిన కాంక్రీట్ ఫార్మ్ కాని, కాంక్రీట్ పాలసీ కాని, కాంక్రీట్ ప్రొసీజర్ కాని మనం రూపొందించిన ఎస్సీ, ఎస్టీ చట్టంలో లేవు. చట్టం చేశామని చెప్పుకొని కీర్తిని గడించే దానికి అవకాశం ఉంది కాని, ఎస్సీ, ఎస్టీలలో ఇంకా నిర్లక్ష్యానికి గురైన వారికి, ఇంకా గుర్తింపుకు నోచుకోని వారికి మేలు జరిగే దిశగా ఈ సబ్-ప్లాన్ చట్టంలో ఉన్న లోపాలను సరిదిద్ద వలసిన అవసరం ఉంది. ఇందిరాగాంధీ గారి కల లేదా మరొకరి కల అని, లేదా ముఖ్యమంత్రి గారి దయ అనే మాటలతో ఈ చట్టాన్ని తక్కువ చేసి చూడాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి రాజకీయవేత్త ఎస్సీ, ఎస్టీల యొక్క ఉన్నతి కోసం కృషి చేసినటువంటి వారే. అయితే, ఈ సబ్-ప్లాన్‌ను రూపొందించడానికి ముందు ప్రభుత్వం తరపున కమిటీలను ఏర్పాటు చేయడమే కాకుండా, ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ గారు జిల్లాలలో పర్యటించి అనేక సంఘాలతో చర్చించడం జరిగింది. దానికంటే ముందు దళిత సంఘాల వారు, మేధావులు , వామ పక్షాల వాళ్లు వీధులలో తీవ్రమైన పోరాటాలు చేసి ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం జరిగినా ఆ ప్రస్తావన ఎక్కడా లేదు. సబ్-ప్లాన్ చట్టంగా ఏర్పడుతున్న క్రమంలో దానికి ఉన్నటువంటి చరిత్రను, దానికి ఉన్నటువంటి బ్యాక్‌గ్రౌండ్‌ను, వాస్తవాలకు మసి పూయాలనే ప్రయత్నం చేయడం మనేది చరిత్రకు న్యాయం చేసినట్లు కాదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. దీని చరిత్ర అందరికి తెలిసిందే కాబట్టి దాచుకోవాల్సిన విషయాలు ఏమీ ఉండనక్కర లేదు. ఈ చట్టాన్ని తీసుకురావడంలో

ప్రభుత్వానికి తప్పనిసరిగా క్రెడిట్ ఇవ్వవలసిందే. ఆందోళనలు చేసిన పిదప ఆమోదించి చట్టం చేయడమనేది కూడా ప్రభుత్వానికి కీర్తిని తెచ్చి పెట్టే అంశమే. ఇతరులు చేసిన ఆందోళనలను ప్రక్కన పెట్టి, మూసి వేసి, తెరలు కట్టేసి దీనిని మా అంతటికి మేమే చేశామని చెప్పుకొనే విషయం వల్ల ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు ఉన్నటువంటి చరిత్రను వక్రీకరించిందనే అపకీర్తి ప్రభుత్వానికి రాకూడదని ఈ విషయాన్ని మనవి చేస్తున్నాను. ఇంత ప్రధానమైన, అత్యంత మూలమైన సమస్యను సభ ముందుకు తీసుకురావడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: (Addressing the Members) there are various subjects to discuss viz. Rise in prices of Essential commodities, Supply of Seeds and Fertilizers to the farmers for Khariff Season. Therefore we will request the Hon'ble Chief Minister to give a reply.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ః అధ్యక్షా, సబ్-ప్లాన్ మీద ఫ్లోర్ లీడర్స్ మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీనివాసులు నాయుడు గారూ.. సబ్జెక్టులు చాలా ఉన్నాయి. వేరే సబ్జెక్టు తీసుకుందాం. ఇంతకు ముందు సబ్-ప్లాన్ గురించి ఈ సభలో రెండు రోజులు చర్చించిన తరువాతనే ప్రభుత్వం మేలుకుంది. ఈ విషయాన్ని అంగీకరిస్తూ, ముఖ్యమంత్రి గారు కూడా పెద్దల సభను గౌరవిస్తున్నామన్నారు. నేను చెప్పేది ఏమిటంటే.. సమయాన్ని వేరే సబ్జెక్టుల గురించి చర్చించడం కోసం కేటాయించుకుందాము. Rise in prices of Essential commodities, Supply of Seeds and Fertilizers to the farmers for Khariff Season, Power Situation, Primary Education, Recruitment by APPSC, Regularization of contract labours etc., వంటివి చాలా ఉన్నాయి. ఇవ్వన్నీ చర్చించడానికి రెండు రోజుల సమయం పడుతుంది. కంటిన్యూ చేయమంటే చేస్తాను. I am only sharing my views. If you want me to continue then I will continue there is no problem. ఇప్పుడు ఏమి చేయమంటారో చెప్పండి? కంటిన్యూ చేయమంటే చేస్తాను. నాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, వర్కింగ్ లంచ్ ఏర్పాటు చేసి సభను కంటిన్యూ చేయండి. ప్రభుత్వం ఎలాగూ సభ జరిగే రోజులను పెంచడం లేదు కాబట్టి కనీసం వర్కింగ్ అవర్స్‌ను అయినా పెంచుకుందాము.

మ 2.00

మిస్టర్ ఛైర్మన్ : సమయాన్ని ఎలా సద్వినియోగం చేయాలనేది ఆలోచించి చేద్దాము. ఈ అంశంపై రేపు మాట్లాడుకుందాము.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ కూడా సభకు రాలేదు.

మిస్టర్ ఛైర్మన్: ఇంకా మనకు చర్చించుకోవలసిన అంశాలు చాలా ఉన్నాయి. రైతులకు సరఫరా చేసే ఎరువులు విత్తనాలు, పెరుగుతున్న ధరల నియంత్రణ అన్నీ ముఖ్యమైన అంశాలే. క్లారిఫికేషన్లు అడిగేటప్పుడు మరికొంత మాట్లాడితే సమయం ఆదా అవుతుంది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : సార్, ప్రస్తుత అంశంపై చర్చించవలసిన అవసరం ఉన్నది. దయచేసి మీరు అనుమతి ఇస్తే ముందు క్లారిఫికేషన్స్ కాకుండా ఇంకొంతమంది సభ్యులు మాట్లాడితే విలువైన చర్చ జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: అసలు ఈ అంశాన్ని మీరే ముందుకు తీసుకువచ్చారు. నాకు వాస్తవం తెలుసు. Actually, Mr. Jupudi Prabhakara Rao has taken initiative and collected the signatures from all the 58 Members. Because of you only this subject has come up.

శ్రీ పితాని సత్యనారాయణ : వారిని మేము కూడా అభినందిస్తున్నాముసార్. నేను చెప్పేది ఒక్క నిముషం వినండి. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళికకు సంబంధించి ఈ రోజు శాసన పరిషత్తులో సమాధానం పూర్తిచేసి రేపు శాసనసభలో మాట్లాడదామని గౌరవ శాసనసభ సభాపతిగారి అనుమతితో నేను ఇక్కడకు రావడం జరిగింది. ఈ అంశాన్ని ఇవాళ ముగిస్తే రేపు శాసనసభలో రిప్లై ఇవ్వవలసి ఉంటుంది కాబట్టి మరో గంట సమయాన్ని తీసుకుని ఈ అంశాన్ని ముగించవలసిందిగా కోరుతున్నాను.

SRI JUPUDI PRABHAKARA RAO: Don’t bring mandatory that Lower House is more important than Upper House. The negotiations are going on. కావాలంటే మీరు పోస్ట్‌పోన్ చేసుకోండి.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా, ఈ పెద్దల సభను గౌరవించాలనే ఉద్దేశ్యంతోనే నేను శాసనసభలో అడిగి ఇక్కడకు వచ్చాను. గౌరవ శాసన పరిషత్తును, మిమ్మల్ని కించపరచాలనే భావం నాకు ఎంత మాత్రం లేదు. ఈ ప్రపోజల్ ఇక్కడ మొదలయింది కనుక నేను ముందుగా ఈ సభలో సమాధానం చెప్పాలని రావడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ ః ఇప్పటికే మ.గం.2.00లు అయింది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (అసెంబ్లీ) ః అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులకు చిన్న విన్నపం. ఇవాళ ఇక్కడ ఉపప్రణాళిక పూర్తి అయితే బాగుంటుంది. ఇవాళ శాసనసభలో బిల్స్ మీద చర్చ జరుగుతోంది. అది పూర్తయిన తరువాత రేపు శాసనపరిషత్తులో బిల్స్‌మీద చర్చించి పాస్ చేసుకోవలిసి ఉంటుంది. తరువాత అప్రాప్రియేషన్ బిల్లు కూడా ఉన్నది. కాబట్టి వీటిని దృష్టిలో ఉంచుకుని తమరు ఏ విధంగా సూచిస్తే ఆ ప్రకారం నడుచుకుంటాము. ప్రభుత్వానికైతే ఎటువంటి ఇబ్బంది లేదు. కానీ, ఉన్నటువంటి సమాచారాన్ని తమ ముందు ఉంచుతున్నాను. ఇంత హెవీ అజెండా ఉంది కాబట్టి సమయాన్ని సర్దుబాటు చేసి ప్రభుత్వానికి కొంత వెసులుబాటు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: What we will do is tomorrow we will close the Question Hour by 11-00 a.m. sharp and we will take up this matter and discuss half an hour.

Now, the House is adjourned to meet again tomorrow i.e. on Wednesday the $19^{th}$ June, 2013, at 10-00 a.m.

(Then the House adjourned at 2-07 p.m.)